జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ ‖ ఆదివారం 22, సెప్టెంబర్ 2024 ‖ ఎడిటర్ : మార్తి సుబ్రహ్మణ్యం

# ‘పువ్వు’ను నవ్వులపాలు చేసిన జగన్

- ‘కమలం’ గొంతులో జగన్ ‘ఆల్ఫా’ లడ్డు
- బీజేపీ నేతలకు జగన్ చురకలు
- బోర్డులో బీజేపీ సభ్యులు ఏం చేస్తున్నారని ప్రశ్నల వర్షం
- జగన్ జమానాలో సభ్యులను సిఫార్సు చేసిన నాటి కేంద్రమంత్రులు
- టీటీడీకి పేర్లు ఇవ్వాలని మంత్రుల చుట్టూ తిరిగిన విజయసాయిరెడ్డి
- బోర్డులో అమిత్‌షా, నిర్మల, పియూష్, ధర్మేంద్రప్రధాన్ సిఫార్సులు
- దానినే ఇప్పుడు బీజేపీపై ప్రయోగించి ఇరికించిన జగన్
- బీజేపీ వాళ్లకు సగమే తెలుసంటూ వ్యంగ్యాస్త్రాలు
- అయినా జగన్‌పై కనిపించని బీజేపీ ఎదురుదాడి
- సత్యకుమార్, శ్రీనివాసవర్మ, పురందేశ్వరి మాట్లాడరేం?
- బాబు మాటలు నమ్మనన్న ఐవైఆర్
- ఐవైఆర్ వ్యాఖ్యలు వ్యక్తిగతమా? పార్టీవా?
- జగన్ వ్యాఖ్యలపై నోరెత్తని బీజేపీ అగ్రనేతలు
- వీహెచ్‌పీ నేత నందిరెడ్డి వ్యాఖ్యలను బీజేపీ సమర్థిస్తుందా?
- లడ్డుపై కోర్‌కమిటీ, రాష్ట్ర అత్యవసర కార్యవర్గ సమావేశమేదీ?
- నేతల మౌనంపై భగ్గుమంటున్న బీజేపీ శ్రేణులు

(మార్తి సుబ్రహ్మణ్యం)

జగన్‌కు రాజకీయాలు తెలియవు.. జగన్ మూరు?డు.. జగన్ పక్కా వ్యాపారస్తుడు. ఇవీ వైసీపీ సహా, చాలామందికి మాజీ సీఎం, వైసీపీ అధినేత జగన్ గురించి నాటుకుపోయిన బలమైన అభిప్రాయాలు. కానీ అలా తనను అనుకునేవారి అమాయకత్వం చూసి







జాలిపడుతూ.. జగన్ చేసిన తాజా వ్యాఖ్యలు బీజేపీ గొంతులో, తిరుమల ‘ఆల్ఫా’ లడ్డులా అడ్డం పడింది. అంటే జగన్ బీజేపీని.. దాని అవకాశ వాదంపై అంత గురిచూసి కొట్టారన్నమాట.

జగన్ జమానాలో కేంద్రం ఆయనతో.. జగన్ కేంద్రంతో అంటకాగారన్నది, మనం మనుషులం అన్నంత నిజం. అదో బహిరంగ రహస్యం కూడా. రాష్ట్రంలోని కొందరు అగ్రనేతలు సైతం, జగన్ భజన చేసి టీడీపీ ‘చంద్ర’నిప్పులు కురిపించారు. సరే దానికి తగిన ప్రతిఫలం, పారితోషికం, ఇసుక రీచ్, క్వారీలు దక్కాయనుకోండి. కానీ జగన్ సర్కారు అవినీతిపై యుద్ధం చేసిన అప్పటి బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, మాస్ లీడర్‌గా పేరున్న కన్నా లక్ష్మీనారాయణను బలిపశువును చేసిందనుకోండి. అది వేరే కథ.

అసలు పీఎంఓ, కేంద్రమంత్రులు అమిత్‌షా, నిర్మలా సీతారామన్, పియూష్ గోయల్, ధర్మేంద్రప్రధాన్.. అంటే మోదీ కోటరీ వద్ద.. వైసీపీ ఎంపీ విజయసాయిరెడ్డి, నాటి ఎంపి బాలశౌరి, మిధున్‌రెడ్డి నిరంతరం దర్శనమిచ్చేవారు. అంతేకాదు.. జగన న్న నుంచి- విజయసాయి వరకూ, టీటీడీలో మెంబర్ల పేర్లు ఇవ్వాలంటూ కేంద్రమంత్రులకు బంపర్ ఆఫర్లు ఇచ్చారన్నది బహిరంగ రహస్యం.


ఆ ప్రకారంగా కేంద్రమంత్రులు సూచించిన సంపత్ రవినారాయణ, అనంత, నారాయణ స్వామి శ్రీనివాసన్, కృష్ణమూర్తి వైద్యనాథన్‌ను.. జగన్ మహదానందంతో టీటీడీ బోర్డు మెంబర్లుగా నియమించింది. నాటి సీఎం కేసీఆర్-కేటీఆర్-కవిత సిఫార్సుతో రామేశ్వర్‌రావు, మరికొందరు తెలంగాణ పారిశ్రామికవేత్తలనూ నియమించింది. వీరిని టీటీడీ బోర్డు పర్చేంజింగ్-ఫైనాన్స్ కమిటీలో సభ్యులుగా చేర్చింది.

అందులో ఇప్పటి సమాచారశాఖ మంత్రి కొలుసు పార్థసారథి, కొవ్వూరు టీడీపీ ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి అప్పట్లో పర్చేజింగ్ కమిటీలో ఉన్నారు. వీరి హయాంలో ఏమేమి నిర్ణయాలు తీసుకున్నారు? నెయ్యి టెండర్ల ఖరారులో వీరి పాత్ర ఎంత? అసలు పరాయి రాష్ట్రాల్లో నిర్మించిన టీటీడీ దేవాలయాలకు, స్థానికులను చైర్మన్లుగా నియమించకుండా ఏపీలో ఉండేవారికి ఎలా ఇచ్చారు? బోర్డు సమావేశాల్లో కూర్చునే అర్హత లేని వారిని ఏవిధంగా బోర్డు మీటింగుల్లో కూర్చోబెట్టారు? అసలు టీటీడీ చట్టం ఏం చెబుతోందనే ఆసక్తికర అంశాలను తర్వాత చర్చిద్దాం.

ఇప్పుడు మళ్లీ జగన్ జమానా దగ్గరకు వస్తే.. నాడు కేంద్రపెద్దలు చెప్పిన వారికి టీటీడీ బోర్డు, టీటీడీ లోకల్ బోర్డు పదవులు ‘పువ్వు’లో పెట్టి అప్పగించిన జగన్.. ఇప్పుడు సరిగ్గా తాను చిక్కుల్లో మిగతా.. 2లో

# శ్రీవారి లడ్డూ తయారీలో వాడే నెయ్యిలో రివర్స్ టెండర్లు ఏంటి?

- ప్రజల మనోభావాలు అంటే లెక్కలేకుండా గత ప్రభుత్వం వ్యవహరించింది
- తప్పులు, పాపాలు చేసి మళ్లీ సిగ్గు లేకుండా బుకాయిస్తున్నారు.
- ప్రతి మతానికి కొన్ని సాంప్రదాయాలు, కట్టుబాట్లు ఉంటాయి.. వాటిని కాపాడాలి
- దేవాలయాల పవిత్రతకు, భక్తుల సెంటిమెంట్‌కు అంత్యంత ప్రాధాన్యం ఇస్తాం
- పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో సీఎం చంద్రబాబు చిట్ చాట్



అమరావతి,మహానాడు:

దేవాలయాల పవిత్ర, భక్తుల సెంటిమెంట్‌ను కాపాడేందుకు అత్యంత ప్రాధాన్యం ఇస్తామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. ప్రతి మతానికి కొన్ని సాంప్రదాయాలు, కట్టుబాట్లు ఉంటాయని....ప్రభుత్వం వాటి కాపాడాల్సిన అవసరం ఉంటుందని సిఎం అన్నారు.

మంగళగిరి కేంద్ర కార్యాలయంలో సందర్శకుల నుంచి వినతులు తీసుకునేందుకు వెళ్లిన ముఖ్యమంత్రి అనంతరం అక్కడ ఉన్న మీడియా ప్రతినిధులతో కొద్ది సేపు ముచ్చటించారు. తిరుమల శ్రీవారి లడ్డూ వ్యవహారంపై తన అభిప్రాయాలు, తీసుకునే చర్యలు వివరించారు.

సీఎం చంద్రబాబు మాట్లాడుతూ “గత ప్రభుత్వ హయాంలో దేవాలయాల్లో అనేక అపచారాలు జరిగాయి. రామతీర్థంలో రాములవారి విగ్రహ తల తొలిగిస్తే దిక్కులేదు. కనీసం చర్యలు తీసుకోలేదు. ఇలా ఒక్కటని కాదు...నాటి ప్రభుత్వం చెయ్యని తప్పులేదు. నాడు ప్రజల సెంటిమెంట్ తో ఆడుకున్నారు....ప్రజల మనోభావాలకు విలువ ఇవ్వలేదు. పోలవరం, అమరావతి నాశనం చేసి....ప్రశ్నించిన వారిపై ఎదురుదాడి చేసి తప్పుడు ప్రచారం చేశారు.

బాబాయి హత్య విషయంలో ఎలా బుకాయించారో. నేడు ప్రకాశం బ్యారేజ్ కు బోట్ల విషయంలోనూ అలాగే మాట్లాడుతున్నారు. వైసీపీ నాయకులు నేరాలు చేసి....ఎదురుదాడి, బుకాయింపు, ఫేక్ ప్రచారం అనే సిద్ధాంతంతో పనిచేస్తున్నారు తప్ప...బాధ్యత అనేది లేదు. అందుకే వీళ్లను కొలంబియా నేరస్తుడు, మాఫియా డాన్ పాబ్లో ఎస్కోబార్ తో పోల్చాను” అని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు.

“తిరుమల శ్రీవారి ప్రసాదం విషయంలో ఎన్.డి.డి.బి రిపోర్ట్ ఇస్తే దానిపై సమాధానం చెప్పకుండా...బుకాయించేవాళ్లను ఏమనాలి? రూ.320 కిలో ఆవు నెయ్యి ఎలా వస్తుంది? శ్రీవారికి నైవేద్యంగా పెట్టే లడ్డూ తయారీలో రివర్స్ మిగతా.. 2లో







# వెల్లివిరిసిన మానవత్వం

- చిన్నారి కోసం యంత్రాంగాన్ని పరుగులు తీయించిన చంద్రబాబు
- టైఫాయిడ్ బాధిత బాలుడి కోసం వైద్యబృందాన్ని ఇంటికే పంపిన ముఖ్యమంత్రి
- అనంతరం కార్పొరేట్ ఆసుపత్రిలో చికిత్సకు వెంటనే ఎల్‌ఓసీ
- మూడేళ్ల బాలుడి ప్రాణాలను కాపాడేందుకు ప్రభుత్వాన్నే కదిలించిన అరుదైన ఘటన
- పరిస్థితిని ఎప్పటికప్పుడు ఆసుపత్రి యాజమాన్యంతో వాకబు చేసిన సీఎంఆర్ఎఫ్ విభాగ అధికారులు

విజయవాడ,మహానాడు:

ప్రజలకు సేవ చేయాలంటే అధికారంతోపాటు మనసు కూడా ఉండాలని నిరూపించారు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు. ఓ మూడేళ్ల చిన్నారి ప్రాణాలు కాపాడటం కోసం ప్రభుత్వాన్నే కదిలించిన అరుదైన ఘట్టం ఆవిష్కృతమైంది.

వైద్య బృందం చిన్నారి ఇంటికే వెళ్లి బాలుడి ప్రాణాలను కాపాడారు. ఇప్పటివరకు కేవలం సినిమాల్లో మాత్రమే కనిపించే ఇలాంటి అరుదైన సంఘటన విజయవాడలో నిజమైంది. విజయవాడలోని పాతరాజేశ్వరిపేటకు చెందిన లోకేష్ అనే వ్యక్తికి దేవాన్ష్ అనే మూడేళ్ల కుమారుడు ఉన్నాడు. ఆ బాలుడు గత కొన్ని రోజులపాటు టైపాయిడ్ బారిన పడ్డాడు. మిగతా.. 2లో




## రేవంత్.. ఇదిగో నీ 8,888 కోట్ల
# అవినీతి బాగోతం

- బామ్మర్ది సూదిని సృజన్ రెడ్డి కంపెనీకి అర్హతలు లేకున్నా వేలకోట్ల రూపాయలు పనులు
- 1137 కోట్ల రూపాయల కాంట్రాక్టు గెలుచుకున్న ఆ కంపెనీ 20 శాతం పని చేస్తుందట
- ముఖ్యమంత్రి బావమరిది మాత్రం 80% వెయ్యి కోట్ల పని చేస్తుందట
- బావమరిది కళ్ళల్లో సంతోషం కోసం రాష్ట్రాన్ని దోచుకుంటున్నారు
- ఇండియన్ హ్యూమ్ పైప్ అనే కంపెనీని బెదిరించి ఆ కంపెనీ పేరుతో టెండర్లను కట్టబెట్టారు
- బావమరిది కంపెనీకి 1100 కోట్ల పనులు ఇచ్చి జీవోలు ఎందుకు వెబ్సైట్లో పెట్టడం లేదు ?
- రేవంత్ రెడ్డి బావమరిది కోసం ఈ టెండర్లను కట్టబెట్టారు
- అమృత్ పథకం జరిగిన అక్రమాల పై బీజేపీ ఎందుకు మాట్లాడటం లేదు?
- అవినీతిపై వెంటనే విచారణకు కేంద్రం ఆదేశించాలి
- తెలంగాణలో రేవంత్ అవినీతి కుటుంబ కథా చిత్రం
- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన 8,888 కోట్ల భారీ కుంభకోణాన్ని బయటపెట్టిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

హైదరాబాద్,మహానాడు:

మొత్తం తెలంగాణలో రేవంత్ అవినీతి కుటుంబ కథా చిత్రం నడుస్తుంది. ఈరోజు 8,888 కోట్ల రూపాయల అమృత్ టెండర్ల కుంభకోణం గురించి సాక్షాలతో బయట పెడుతున్నం. అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే.. ఫిబ్రవరి మొదటి వారంలో 8, 888 కోట్ల రూపాయల భారీ అవినీతికి రేవంత్ రెడ్డి తెర లేపారు. అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే, ఇంత పెద్ద భారీ కుంభకోణానికి రేవంత్ రెడ్డి పాల్పడ్డారు. మిగతా.. 2లో



The Indian Hume Pipe Co. Ltd.

HP/SEC/A39-2024/ 13th March, 2024

1. BSE Limited, Corporate Relationship Department, 1st Floor, New Trading Ring, Round Bldg., Phiroze Jeejeebhoy Towers, Dalal Street, Mumbai – 400001
2. National Stock Exchange of India Ltd., Exchange Plaza, 5th Floor, Plot No. C/1, G-Block, Bandra Kurla Complex, Bandra (East), Mumbai - 400051

BSE Scrip Code: 504741 Symbol – INDIANHUME; Series EQ

Dear Sirs,

Sub: Regulation 30 of SEBI (Listing Obligations and Disclosure Requirements) Regulation, 2015


Pursuant to Regulation 30 read with Para B of Part A of Schedule III of SEBI (Listing Obligations and Disclosure Requirements) Regulations, 2015 read with SEBI Circular No.SEBI/HO/CFD/CFD-PoD-1/P/CIR/2023/123 dated July 13, 2023, this is to inform you that the Joint Venture (JV) formed between the AMR India Limited ("AMRIL"), Shoda Constructions Private Limited ("SCPL") and The Indian Hume Pipe Co. Ltd. ("IHP") has been awarded the work order relating to "Water Supply Projects & Sewerage Projects under AMRUT 2.0" by Government of Telangana. The value of the Work Order awarded is Rs.1137.77 Crores (excluding GST) and the share of works to be executed by IHP is 20% i.e. Rs.227.55 Crores (excluding GST). The letter of Acceptance has been received today.

Requisite details pursuant SEBI Circular No.SEBI/HO/CFD/CFD-PoD-1/P/CIR/2023/123 dated July 13, 2023 are enclosed herewith as Annexure – 'A'.

We request you to take the same on record.

Thanking you,

Yours faithfully,
For The Indian Hume Pipe Company Limited,
Subhash Madhusudan Mandke
S. M. Mandke
Vice President - Company Secretary
FCS-2723



The Indian Hume Pipe Co. Ltd.

Annexure-A

| SRN. | Particulars | Details |
|---|---|---|
| a) | Name of the entity awarding the order(s)/contract(s); | Public Health and Municipal Engineering Department, Government of Telangana |
| b) | Significant terms and conditions order(s)/contract (s) awarded in brief; | Water Supply Projects & Sewerage Projects under AMRUT 2.0 |
| c) | Whether order(s) / contract(s) have been awarded by domestic/ international entity; | Domestic entity. |
| d) | Nature of order(s)/ contract(s); | As per Sr. No.(b) above |
| e) | Whether domestic or international; | Domestic |
| f) | Time period by which order(s)/contract(s) is to be executed; | 24 Months |
| g) | Broad consideration or size of order(s)/contract(s); | The value of the Work Order awarded is Rs.1137.77 Crores (excluding GST) and the share of works to be executed by IHP is 20% i.e. Rs.227.55 Crores (excluding GST). |
| h) | Whether the promoter/ promoter group /group companies have any interest in the entity that awarded the order(s)/ contract(s)? If yes, nature of interest and details thereof; | No |
| i) | Whether the order(s)/ contract(s) would fall within related party tansactions? If yes, whether the same is done at No "arm's length". | No |

Subhash Madhusudan Mandke

# స్వామివారికి నెయ్యి మేం ఇస్తాం..


- ముందుకొచ్చిన విజయ డైరీ
- టీటీడీకి పాల ఉత్పత్తులు అందించడానికి విజయ డైరీ సిద్ధం
- అధికారికంగా ప్రకటించిన తెలంగాణ ప్రభుత్వ పశు సంవర్ధక శాఖ ముఖ్య కార్యదర్శి




హైదరాబాద్, మహానాడు:

తెలంగాణ పశుసంవర్ధక శాఖకు చెందిన విజయ డైరీ సంస్థ తిరుమల తిరుపతి దేవస్థానానికి సమర్పించే నైవేద్యాల కోసం స్వచ్ఛ మైన, నాణ్యమైన ఉత్పత్తులను సరఫరా చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు రాష్ట్ర ప్రభుత్వ పశుసంవర్ధక శాఖ ముఖ్యకార్యదర్శి సబ్యసాచి ఘోష్ తెలిపారు. ఈ మేరకు ఆయన టీటీడీ కార్యనిర్వహణ అధికారి జె.శ్యామలరావుకు శనివారం లేఖ ద్వారా ప్రభుత్వ ప్రతిపాదనను తెలియజేశారు.

దేశ వ్యాప్తంగా పాలు, పాల ఉత్పత్తుల రంగంలో విజయ డైరీ సంస్థ ప్రసిద్ధి చెందినదని, వినియోగదారులకు విలువైన, నాణ్యమైన ఉత్పత్తులను సరఫరా చేసిన చరిత్రను కలిగి ఉందని ఆ లేఖలో పేర్కొన్నారు. విజయ డైరీ ఉత్పత్తులలో నాణ్యతను నిర్ధారించడంతో పాటు, లక్షలాది మంది పాల రైతుల జీవనోపాధికి సంస్థ తోడ్పడు తుందని ఆయన తెలిపారు. మిగతా.. 2లో



# వారానికి ఒకసారే ఇన్సులిన్

షుగర్ వ్యాధిగ్రస్తులకు రోజు ఇన్సులిన్‌తో పనిలేదు

త్వరలో భారత్‌లోనూ అందుబాటులోకి

గుంటూరు, మహానాడు:

స్పెయిన్ దేశంలోని మ్యాడ్రీడ్ నగరంలో యూరోపియిన్ అసోసి యేషన్ ఫర్ స్టడీ ఆఫ్ దయాబెటిస్ వారి వార్షిక సదస్సు జరిగింది ఈ సదస్సులో ఒక 30 దేశాల నుంచి 13000 లకు పైగా డాక్టర్లు మరియు వైద్య నిపుణులు పాల్గొన్నారు ఈ సదస్సులో షుగర్ వ్యాధిలో నూతన చికిత్సా విధానాలు, నూతన పరికరాలు గురించి చర్చించారు.

ఈ సమావేశంలో గుంటూరు కు చెందిన షుగర్ వైద్య నిపుణులు డాక్టరు. ఏ. రామ్ కుమార్ గారు పాల్గొన్నారు. మీరు బాసల్ ఇన్సులిన్ , అంటే రోజుకి ఒక్కసా ఇన్సులిన్ ఇంజక్షన్ తీసుకుంటుంటే త్వరలో మిగతా.. 2లో

# కేటిఆర్‌పై చట్ట రీత్యా చర్యలు తప్పవు

- సృజన్ రేవంత్ రెడ్డి స్వంత బామ్మర్ది కాదు
- బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే ఉపేందర్ రెడ్డి అల్లుడు
- పాలమూరు- రంగారెడ్డిలో 2300 కోట్ల పని ఇచ్చింది కేసీఆర్ ప్రభుత్వం కాదా?
- ఆరోపణలు నిరూపిస్తే మంత్రి పదవి రాజీనామా
- లేదంటే కేటిఆర్ ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలి
- కేటిఆర్‌కు మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సవాల్

హైదరాబాద్,మహానాడు:

కేటిఆర్.. సీఎం రేవంత్‌పై చేసిన ఆరోపణలు అసత్యం. అమృత్ పథకం కింద 8,888 కోట్ల అవినీతి జరిగిందని బురద జల్లుతున్నారు.పిల్లి శాపనార్థాలు మానుకోవాలి. కేటిఆర్‌పై చట్ట రీత్యా చర్యలు తప్పవు. సెప్టెంబర్ 20,2023 .. గత ప్రభుత్వం



టెండర్లు పిలిచింది నిజం కాదా? నవంబర్ 29, 2023.. తెల్లవారితే పోలింగ్. ఎన్ని కల కోడ్ ఉన్నా.. నాటి 3,515 కోట్ల ప్రైజ్ బిడ్‌లను ఓపెన్ చేసింది. మిగతా.. 2లో


03
ప్రత్యర్థులపై వెపన్...పవన్!


04
ఒక హెలికాప్టర్ కూడా దిక్కు లేని దీన రాష్ట్రంగా తెలంగాణను మార్చారు


05
ఇది హిందువుల మనోభావాలను దెబ్బతీయడమే


07
సమస్యల పరిష్కారానికి ముఖ్యమంత్రి హామీ


08
శంకుస్థాపన శిలాఫలకం ధ్వంసం!

జనం గుండె చప్పుడు

# మహానాడు

2

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || ఆదివారం 22, సెప్టెంబర్ 2024 ||

## వెల్లివిరిసిన మానవత్వం

మొదటి పేజీ తరువాయి..

పలు ఆసుపత్రుల్లో చికిత్స తీసుకున్నా నయం కాలేదు. జ్వరం తీవ్రత ఎక్కువకావడంతో 14 శాతం ఉండాల్సిన హిమోగ్లోబిన్ పర్సంటేజ్ 4 శాతానికి పడిపోయింది. దీంతో దేవాన్ష్ ఆరోగ్య పరిస్థితి ఆందోళకరంగా మారింది. కొడుకు దక్కుతాడో, లేదోనన్న పుట్టెడు దు:ఖంతో తల్లిదండ్రులు కన్నీరు మున్నీరయ్యారు. ఏంచేయాలో పాలుపోని స్థితిలో విషయం సీఎం పేషీలో హెల్త్ డిపార్ట్ మెంట్ చూసే అధికారులకు చేరింది.

బాలుడి పరిస్థితిని సీఎంకు తెలియజేయడంతో చలించిన చంద్రబాబు...ఎలాగైనా సరే దేవాన్ష్ ప్రాణాలను కాపాడాలని సీఎంఓలోని అధికారులను ఆదేశించారు. దీంతో ముఖ్యమంత్రి కార్యాలయం అధికారులు ఆగమేఘాలపై వెంటనే మెడికల్ టీంను నేరుగా ఇంటికి పంపి అవసరమైన టెస్టులు చేయించారు. తర్వాత మెరుగైన చికిత్సకోసం యుద్ధప్రాతిపదికన ఎల్ఓసి ఇచ్చి నగరంలోని ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్పించారు.

విజయవాడ ఏలూరు రోడ్డులోని రెయిన్ బో ఆసుపత్రిలో ఆగస్టు 31న చేర్పించి దాదాపు 11 రోజులపాటు దేవాన్ష్‌కు చికిత్స అందించారు. దీంతో ఆరోగ్యం కుదుటపడి క్షేమంగా దేవాన్ష్ బయటపడ్డాడు. చికిత్స అందుతున్న 11 రోజుల పాటు దేవాన్ష్ ఆరోగ్య పరిస్థితిపై సీఎంఆర్ఎఫ్ విభాగ సిబ్బంది ఆసుపత్రి యాజమాన్యంతో సంప్రదించి ఎప్పటికప్పుడు ఆ బాలుడి ఆరోగ్య పరిస్థితిని సీఎంకు తెలియజేసింది.

దేవాన్ష్ మళ్లీ పూర్తి ఆరోగ్యవంతుడై తల్లిదండ్రుల ముఖంలో నవ్వులు చిందిస్తున్నాడు. తమ బిడ్డకు పునర్జన్మ నిచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబుకు, చొరవ తీసుకుని ఫాలో అప్ చేసిన సీఎంఆర్ఎఫ్ విభాగ అధికారులకు బాలుడి తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.

## వారానికి ఒకసారే ఇన్సులిన్

మొదటి పేజీ తరువాయి..

వారానికి ఒక్కసారి (ప్రతి ఆదివారం) ఇన్సులిన్ తీసుకుంటే సరిపోతుంది దీని పేరు AWIQLI... ఇది ప్రస్తుతం కొన్ని దేశాలలో అందుబాటులో ఉంది. ఇది మన దేశానికి కూడా త్వరలో రావచ్చు.

షుగర్ నుండి ఉపశమనం పొందాలంటే సరైన పరువును మెయింటైన్ చేయాల్సినటువంటి అవసరం ఉంది. అధిక బరువు ఉన్నవారు వైద్యుల సలహాలు పాటిస్తూ పదినుంచి 15kgల బరువు తగ్గితే షుగరు వ్యాధి నుండి ఉపశమనం పొందవచ్చని బ్రిటన్‌కు చెంది ప్రొఫెసర్. రాయ్ టేలర్‌గారు చేసిన పరిశోధనలలో తేలింది. ఆహారం నియంత్రణ చేసి లో కాలరి డైట్ ద్వారా ఇది సాదించవచ్చు. స్పెయిన్ దేశంలోని మాడ్రిడ్ నగరం లో జరిగిన అంతర్జాతీయ సమావేశంలో ప్రొఫిసర్ రాయ్ టేలర్ వివరాలు తెలియజేసినట్లు షుగర్ వ్యాధి నిపుణులు డాక్టర్ రామ్ కుమార్ ఒక ప్రకటనలో వెల్లడించారు..

## శ్రీవారి లడ్డూ తయారీలో వాడే నెయ్యిలో రివర్స్ టెండర్లు ఏంటి?

మొదటి పేజీ తరువాయి..

టెండర్లు ఏంటి? పరమ పవిత్ర పుణ్యక్షేత్రం దగ్గర తీసుకునే నిర్ణయాల్లో ఒళు దగ్గర పెట్టుకోవాలి కదా! తప్పు చేసింది కాక.....ఇది డైవర్షన్ పాలిటిక్స్ అని సిగ్గు లేకుండా ఎలా చెపుతారు?

ప్రభుత్వం మారిన వెంటనే తిరుమల ప్రక్షాళన చేయాలని కొత్త ఈవోకు చెప్పాను. ఆయన అనేక చర్యలు తీసుకున్నారు. లడ్డూ నాణ్యత పెంచారు. పలు కంపెనీలను బ్లాక్ లిస్టులో పెట్టారు. లడ్డూ నాణ్యత కోసం నందిని నుంచి మళ్ళీ నెయ్యి కొనుగోలు చేశారు. ఆయన ప్రక్షాళన చేశారు. కానీ ఇవన్నీ రోజూ బయటకు వచ్చి చెప్పలేదు. పని చేసుకుంటూ పోయాడు. ఇప్పుడు ఆ ఏడుకొండల వాడే నాతో లడ్డూ వ్యవహారంపై మాట్లాడించాడేమో! ఆ దేవుడు నా నోటినుంచి నిజాలు చెప్పించాడేమో. మనం నిమిత్తమాత్రులం. దేవుడే అన్నీ చేయిస్తాడు. ఇదే అంతే అనుకుంటున్నా” అని ముఖ్యమంత్రి వివరించారు.

“టీటీడీ విషయంలో తదుపరి ఏం చెయ్యాలి? ఎలా చెయ్యాలి అనేది



చర్చిస్తున్నాం. జీయర్లు, కంచి పీఠాధిపతులు, సనాతన ధర్మ పండితులతో చర్చించి సంప్రోక్షణ ఎలా ఉండాలో నిర్ణయిస్తాం. ఇప్పటికే ఆ దిశగా ఆలోచనలు చేస్తున్నాం. సుబ్బారెడ్డికి వాళ్లు ఎలా సర్టిఫికెట్ ఇస్తారు? తిరుమలలో ఏం సంప్రదాయాలను వీళ్లు పాటించారు.? తిరుమల సెట్ ఇంట్లో వేసుకున్నవాడిని ఏమనాలి? కేరళ గురువాయూర్ టెంపుల్ లో దర్శనానికి చొక్కా విప్పి వెళ్లాలి. అది సాంప్రదాయం. అందరూ పాటించాలి. ప్రతి మతానికి కొన్ని ఆచారాలు, సాంప్రదాయాలు ఉన్నాయి.వాటిని ప్రతి ఒక్కరు గౌరవించాలి.

శ్రీవారి లడ్డు కంటే బాగా చేయాలని చాలా మంది ప్రయత్నం చేశారు. కానీ సాధ్యం కాలేదు. వందల ఏళ్లుగా శ్రీవారి లడ్డూ అక్కడ తయారవుతోంది. ఆయోధ్యలో కూడా తిరుమల లాంటి లడ్డు తయారు చేయాలని చూశారు. ఇక్కడ నుంచి కార్మికులను తీసుకువెళ్లారు. కానీ సాధ్యం కాలేదు. ఈ విషయం నాకు అక్కడి వారే చెప్పారు. అంత మహత్యం ఉన్న ప్రసాదం అది.

గతంలో వైఎస్ ఏడు కొండలు కాదు రెండు కొండలు అన్నాడు.అప్పుడు వ్యతిరేకించాం.పోరాడాం. అమరావతితో రూ.250 కోట్లతో శ్రీవారి టెంపుల్ కడదాం అనుకుంటే దాన్ని కుదించారు. వీళ్లు మళ్లీ ఇప్పుడు పెద్దపెద్ద మాటలు చెబుతున్నారు. రాష్ట్రంలోని అన్ని దేవాలయాల్లో ప్రసాదాల నాణ్యాతా పరీక్షలు, అవసరమైన సంప్రోక్షణ కార్యక్రమాలు చేపడతాం” అని ముఖ్యమంత్రి తెలిపారు. విజయవాడ సహా పలు ప్రాంతాల్లో వరద బాధితులకు వేగంగా సాయం అందేలా చూస్తున్నామని, మానవీయ కోణంలో సాయం అందిస్తున్నామని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు.

## కేటిఆర్‌పై చట్ట రీత్యా చర్యలు తప్పవు

మొదటి పేజీ తరువాయి..

మూడు కంపెనీలకు నాటి ప్రభుత్వం ఇచ్చింది.

పీఎల్ఆర్ , ఏపీ పెద్దిరెడ్డి కంపెనీ. మేఘ- జేవీ గజ కంపెనీలకు ..3.99 శాతం ఎక్సెస్ తో ఇచ్చింది నాటి ప్రభుత్వం. ఆ టెండర్లను పాత ఎస్ఎస్ఆర్ రేట్ల తోనే మా ప్రభుత్వం టెండర్ల పిలిచింది. జేవీ , సోదా కంపెనీ , ఏఎం లకు గతం కంటే 54 కోట్లు తక్కువ టెండర్లు ఇచ్చాం.

సృజన్ .. రేవంత్ రెడ్డి స్వంత బామ్మర్ది కాదు. బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే ఉపేందర్ రెడ్డి అల్లుడు సృజన్. పాలమూరు రంగారెడ్డిలో పాకేజీ 7 .. 2300 కోట్ల పని ఇచ్చింది కేసీఆర్ ప్రభుత్వం కాదా? కాంగ్రెస్ నుండి ఉపేందర్ బీఆర్ఎస్ కు వెళ్లినందుకు సృజన్ కు కాంట్రాక్ట్ యిచ్చింది నిజం.

ఏ కంపెనీని బెదిరించలేదు. ప్రభుత్వం, సీఎంపై గుడ్డ కాల్చి మీద వేస్తున్నారు. మంచిది కాదు. ఆరోపణలు నిరూపిస్తే నేను మంత్రి పదవి రాజీనామా చేస్తా. లేదంటే కేటిఆర్ ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలి. రేపు ఎక్కడికి రావాలో. టైమ్ చెప్పు. మీది నిజమైతే అక్కడే నేను రాజీనామా చేస్తా. కేటిఆర్ చెబుతున్న 8,888 కోట్లు పచ్చి అబద్దం. 3,516 కోట్లు మాత్రమే టెండర్లు ఇస్తే..8,888 కోట్లుగా ప్రచారం చేస్తున్నారు.

కేటిఆర్ పగటి కలలు కంటున్నారు. మీ చంకలో ఉండే ఉపేందర్ రెడ్డి అల్లుడు సృజన్. కేటిఆర్ నోటికి వచ్చినట్లు మాట్లాడవద్దు. చిత్తశుద్ధి ఉంటే.. కేటిఆర్ నా ఛాలెంజ్. నిరూపించిన గంటలో నేను రాజీనామా చేస్తా. కెటిఆర్ మిడిమిడి జ్ఞానంతో సీఎం,మంత్రులు, ప్రభుత్వాన్ని విమర్శించడం మానుకోవాలి.

మిషన్ భగీరథతో 34 వేలకోట్లను కొల్లగొట్టింది బీఆర్ఎస్ ప్రభుత్వం. కేటిఆర్.. సిద్ధంగా ఉండు.. తగిన మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుంది. ప్రతి పక్షంగా ఆధారాలతో మాట్లాడాలి.తప్పుంటే ప్రశ్నించాలి. పదేళ్లు అబద్దాలతో మోసం చేశారు. నేను రాజకీయాలకు రాక ముందే కాంట్రాక్టర్ ను.నేను ఎవరికి భయపడను. నా పనులపై మాట్లాడటాని కి ఎప్పుడైనా సిద్ధం. ప్రభుత్వం ఓపెన్ టెండర్లు పిలిచింది. క్వాలిఫై కంపెనీలకు ప్రభుత్వం టెండర్లు ఇచ్చింది. దీనిలో దాపరికం ఏమీ లేదు.

## స్వామివారికి నెయ్యి మేం ఇస్తాం..

మొదటి పేజీ తరువాయి..

తిరుమల తిరుపతి దేవస్థానానికి అధిక నాణ్యత గల నెయ్యి, ఇతర పాల ఉత్పత్తుల అవసరాలన్నింటినీ తీర్చడానికి, విజయ డైరీ సంస్థ సన్నద్ధతను తెలియజేశారు. విజయ డైరీ ప్రభుత్వ సంస్థ అయినందున సరఫరాల స్వచ్ఛత, నాణ్యత, ధరల విషయంలో పూర్తి పారదర్శకంగా ఉంటుందని ఆయన తెలిపారు.

దేవస్థానానికి, భక్తులకు సేవ చేసే అవకాశం కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వ పశు సంవర్ధక శాఖ ముఖ్యకార్యదర్శి సబ్యసాచి ఘోష్, తిరుమల తిరుపతి దేవస్థానానికి కార్యనిర్వహణ అధికారి జె.శ్యామలరావుకు రాసిన లేఖలో విజ్ఞప్తి చేశారు.

## రేవంత్.. ఇదిగో నీ 8,888 కోట్ల అవినీతి బాగోతం

మొదటి పేజీ తరువాయి..

తాను బాధ్యతలు నిర్వహిస్తున్న పురపాలక శాఖ కేంద్రంగా రేవంత్ రెడ్డి ఈ కుంభకోణాన్ని చేశారు. ఈ భారీ కుంభకోణంతో రేవంత్ రెడ్డి పదవీ కోల్పోయి అవకాశం ఉన్నది.

ముఖ్యమంత్రి బామ్మర్ది సూదిని సృజన్ రెడ్డి కంపెనీకి అర్హతలు లేకున్నా వేలకోట్ల రూపాయలు పనులను కట్టబెట్టారు. ఇండియన్ హ్యూమ్ పైప్ అనే కంపెనీని పిలిపించి బెదిరించి ఆ కంపెనీ పేరుతో టెండర్లను కట్టబెట్టారు. పేరుకే ఇండియన్ హ్యూమ్ పైప్ కంపెనీ అయినా, రేవంత్ రెడ్డి బావమరిది కోసం ఈ టెండర్లను కట్టబెట్టారు.

ఇందులో టెండర్ దక్కించుకున్న ఇండియన్ హ్యూమ్ పైప్ కంపెనీతో, రేవంత్ రెడ్డి బావమరిది కంపెనీతో జాయింట్ వెంచర్ పేరుతో డ్రామాకి తెరలేపారు. 1137 కోట్ల రూపాయల కాంట్రాక్టు గెలుచుకున్న తర్వాత, ఆ కంపెనీ 20 శాతం పని చేస్తుంది అంట. ముఖ్యమంత్రి బావమరిది మాత్రం 80% వెయ్యి కోట్ల పని చేస్తుంది అంట.

ఐ హెచ్ పి అనే కంపెనీ ఈ మేరకు సెబికి సమాచారం ఇచ్చింది. ఈ కంపెనీని శిఖండి సంస్థగా అడ్డుపెట్టుకొని, అనుముల రేవంత్ రెడ్డి, సూదిని సృజన రెడ్డి ప్రజాధనాన్ని కొల్లగొడుతున్నారు. ముఖ్యమంత్రి స్వయంగా అధికారుల పైన ఒత్తిడి తీసుకువచ్చి ఈ కాంట్రాక్టులు కట్టబెట్టారు. ముఖ్యమంత్రి బాధ్యతలు నిర్వహిస్తున్న పురపాలక శాఖ కేంద్రంగా ఈ భారీ అవినీతికి తెర లేపారు.

ఆఫీస్ ఆఫ్ ప్రాఫిట్ చట్టం, అవినీతి నిరోధక చట్టం 7,11,13 నిబంధనల మేరకు రేవంత్ రెడ్డి విచారణ ఎదుర్కోవాల్సి వస్తుంది. రేవంత్ పదవి కోల్పోతారు. తన కుటుంబ సభ్యులకు లబ్ధి చేకూరిస్తే, ఆశ్రితపక్షపాతం చూపిస్తే ఈ చట్టం ప్రకారం శిక్షార్హులు. ఇవే చట్టాల కింద సోనియాగాంధీ తన పదవిని కోల్పోయింది.

2006లో సోనియా గాంధీ నేషనల్ అడ్వైజరీ కౌన్సిల్ చైర్పర్సన్ గా పదవిలో ఉన్నందుకు, ఈ చట్టం ప్రకారం మన పదవిని కోల్పోయింది. కర్ణాటక మాజీ సీఎం యడ్యూరప్ప కూడా, అక్రమ మైనింగ్ అనుమతులు తన కుటుంబ సభ్యులకు ఇచ్చినందుకు ముఖ్యమంత్రి పదవి కోల్పోయారు. మహారాష్ట్ర ముఖ్యమంత్రి 2011లో అశోక్ చవాన్, ఆదర్శ కుంభకోణంలో తన పదవి కోల్పోయారు.

బావమరిది కళ్ళల్లో సంతోషం కోసం రేవంత్ రెడ్డి రాష్ట్రాన్ని దోచుకుంటున్నారు. తన ఇంట్లో లంకె బిందెలు నింపుకోవడం కోసం, అక్రమ టెండర్లకు ముఖ్యమంత్రి తెరలేపారు. రేవంత్ రెడ్డి అమృత్ టెండర్ల లో పిలిచిన 8888 కోట్ల రూపాయల టెండర్ల వివరాలను ప్రభుత్వం బయట పెట్టడం లేదు.

ఇండియన్ హ్యూమన్ పైప్ కంపెనీ స్టాక్ ఎక్స్ఛేంజి లకు సమాచారం ఇవ్వాల్సిన గత్యంతరం లేని నేపథ్యంలో, ముఖ్యమంత్రి బావమరిది సృజన్ రెడ్డి రెడ్డికి దక్కిన వందల కోట్ల రూపాయల టెండర్ బయటకు వచ్చింది. వీటికి సంబంధించిన ఒక్క జీవో కూడా ప్రభుత్వం వెబ్సైట్లో పెట్టడం లేదు. టెండర్ల తాలూకు పూర్తి సమాచారాన్ని ప్రజల ముందు ఉంచాలని డిమాండ్ చేస్తున్నాం.

రేవంత్ రెడ్డి చేస్తున్న అనేక కుంభకోణాలకు సంబంధించిన వివరాలను ప్రజల ముందు వరుసగా ఉంచుతాం. కొడంగల్ ఎత్తిపోతల పథకం, ఫోర్ బ్రదర్స్ సిటీ వంటి కుంభకోణాలను ప్రజల ముందు ఉచితం. బావమరిదికి అమృతం పంచుతూ తెలంగాణ ప్రజలకు విషాన్ని పంచుతున్న రేవంత్ రెడ్డిని ప్రజల ముందు ఎండగడతాం.

సృజన్ రెడ్డి కంపెనీకి ఉన్న లాభం కేవలం రెండు కోట్లే. రెండు కోట్ల కంపెనీ వెయ్యికోట్ల పనులు చేస్తుంది అంట. పబ్లిక్ లిస్టెడ్ కంపెనీ అయిన ఐహెచ్ పి కంపెనీ కేవలం 200 కోట్లు పనిచేస్తుందట. బావమరిది కంపెనీకి 1100 కోట్ల పనులు ఇచ్చి, జీవోలు ఎందుకు వెబ్సైట్లో పెట్టడం లేదు రేవంత్ రెడ్డి చెప్పాలి.

రెండు కోట్ల కంపెనీకి వెయ్యి కోట్లు టెండర్ అప్పజెప్పి, ఈ విషయాన్ని ఎందుకు రేవంత్ రెడ్డి దాస్తున్నారో చెప్పాలి. ఇందులో ముఖ్య మంత్రి ఒత్తిడి మేరకే ఈ టెండర్ల గోల్మాల్ జరిగింది. ఈ రాష్ట్రంలో బయటకు సమాచారం రాని అక్రమాలు ఎన్నో ఉన్నాయి.

అమృత్ పథకం అనేది కేంద్ర ప్రభుత్వం యొక్క పథకం.అందుకే ఈ టెండర్లు జరిగిన అభివృద్ధి అక్రమాల పైన, నిన్న కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రులకు లేఖ రాశాము. ఈ టెండర్లలో జరిగిన అక్రమాలను తేల్చాలని కోరాము.

భారతీయ జనతా పార్టీకి ఇద్దరు కేంద్ర మంత్రులు 8 మంది ఎంపీలు, ఉన్న కేంద్ర ప్రభుత్వ అమృత్ పథకం జరిగిన అక్రమాల పైన ఎందుకు మాట్లాడటం లేదు? బీజేపీ కుమక్కు కాకుంటే పూర్తిస్థాయి ఎంక్వైరీ విచారణకు కేంద్రం ఆదేశించాలి.అమృత్ టెండర్లను వెంటనే రద్దు చేయాలి.

ఈ విషయంలో కాంగ్రెస్ బిజెపి కుమ్మక్కు కాకుంటే, బిజెపికి చిత్తశుద్ధి ఉంటే కేంద్రం పరిధిలోని ఈ పథకం లో జరుగుతున్న అవినీతి పై వెంటనే విచారణకు ఆదేశించాలి. లేకుంటే రేవంత్ రెడ్డికి కేంద్రంలోని బీజేపీ నేతలకు అవినీతితో సంబంధం ఉంది అనుకోవాల్సి వస్తుంది. ఈ విషయంలో స్పందించకుంటే మీ కుమ్మక్కు రాజకీయాలు అర్థమవుతాయి

బిజెపి ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి మాట్లాడిన తర్వాత, కేంద్రం నుంచి వచ్చిన ఆదేశాల మేరకు బీజేపీ మౌనం వహించింది. కేంద్రంలో అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీ, తనకు నచ్చిన విచారణ సంస్థతో ఈ అంశంలో విచారణ చేయించాలి.

రాష్ట్రంలో బీజేపీ కాంగ్రెస్ మధ్యలో ప్రేమ కథ నడుస్తుంది. అందుకే బిజెపి ఎంపీ రఘునందన్ రావు, బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్లు ముఖ్యమంత్రి శుద్ధపూస అంటూ మాట్లాడుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కాపాడే ప్రయత్నం చేస్తున్నారు.

## ‘పువ్వు’ను నవ్వులపాలు చేసిన జగన్

మొదటి పేజీ తరువాయి..

పడిన వేళ, ఆ అస్త్రం ప్రయోగించి, పువ్వును నవ్వులపాలు చేయటం చర్చనీయాంశంగా మారింది. అంటే అప్పుడు తానే బీజేపీకి పదవులు ఎర వేసి, ఇప్పుడు ఆ అస్త్రాన్నే వారిపై సంధించారన్నమాట. మరి జగన్ తెలివిలేనివాడు, వ్యూహం లేని వాడు ఎలా అవుతారు? నిజంగా జగన్ జీనియస్.

ప్రపంచంలోని కోట్లాది హిందువులు... భక్తితో ఆరగించే తిరుమల శ్రీవారి లడ్డులో, జంతుమాంస కళేబరాలున్న నెయ్యి వాడుతున్నారని, అందుకు యుపీ మాజీ సీఎం అఖిలేష్ యాదవ్ సన్నిహిత ఆల్ఫా కంపెనీకి కాంట్రాక్టు ఇచ్చారన్న వివాదం, హిందూ సమాజంలో ప్రకంపనలు సృష్టిస్తోంది. జగన్ ఏలుబడిలోని టీటీడీ బోర్డును ఉద్ధరించిన రెడ్లు.. ఈ కంపెనీకి పెద్దపీట వేశారన్నది దాని సారాంశం.

టీటీడీకి ఆల్ఫా కంపెనీ సరఫరా చేసే నెయ్యిలో గొడ్డు-పంది కళేబరాల ఆవాళ్లున్నాయని, గుజరాత్‌లోని ఓ సంస్థ వెల్లడించింది. దీనిని స్వయంగా సీఎం చంద్రబాబునాయుడు బాధాతప్త హృదయంతో వెల్లడించారు. ఆ తర్వాత టీటీడీ ఈఓ శ్యామలరావు దానిని ధృవీకరించారు. అదే శ్యామలరావు.. అదే ఆల్ఫా కంపెనీకి రివర్స్ టెండరులో 65 శాతం, నందినీ కంపెనీకి 35 శాతం నెయ్యి సరఫరా కాంట్రాక్టు ఇచ్చారన్నది ఒక ఆరోపణ. దీనితో హిందూ లోకం భగ్గుమంది. దేశ, విదేశాల్లో హిందువులు ఒక్కతాటిపైకి వచ్చి, జగన్ దిష్టిబొమ్మలు దహ నం చేస్తూనే ఉన్నారు.

ఈ నేపథ్యంలో తెరపైకి వచ్చిన జగన్.. తన నిర్దోషిత్వం నిరూపించుకునేందుకు, బీజేపీ భుజంపై తుపాకి పెట్టి, చంద్రబాబును పేల్చేందుకు చేసిన ప్రయత్నం జగన్ ధైర్యాన్ని నోరెళ్లబెట్టేలా చేసింది.

“బీజేపీకి సగం తెలుసు. సగం తెలియదు. చంద్రబాబు పూర్తిగా అబద్ధాల మనిషి. టీటీడీ బోర్డులో కూడా ఇదే బీజేపీ సీనియర్ మంత్రుల ప్రతినిధులు, సభ్యులుగా ఉన్నప్పుడు ఈ ప్రక్రియ గురించి వారికి తెలియదా? తెలియకపోతే తెలుసుకోమని చెప్పండి. తప్పు చంద్రబాబు చేసి, దుష్ప్రచారం చేశాడని తేలితే ఆయనమీద అక్షింతలు వేసే ధైర్యం ఈ బీజేపీకి ఉందా అని నేనడుగుతున్నా. ఇదే చంద్రబాబు హయాంలో.. 2015 నుంచి 2018 అక్టోబర్ వరకూ కేఎంఎఫ్ బ్రాండ్ ఎందుకు లేదని ప్రశ్నిస్తే ఏం సమాధానం చెబుతారు”అంటూ సంధించిన ప్రశ్నలకు ఇప్పటివరకూ ఏపీ బీజేపీ నుంచి జవాబు లేకపోవడమే వింత.

మిగిలిన నాయకులకు పక్కనపెడితే... కూటమిలో మంత్రిగా ఉన్న సత్యకుమార్‌యాదవ్, రాష్ట్ర పార్టీ అధ్యక్షురాలు పురందేశ్వరి, కేంద్రమంత్రి శ్రీనివాసవర్మ, బీజేఎల్పీ నేత విష్ణుకుమార్‌రాజు, మీడియా ఇన్చార్జి పాతూరి నాగభూషణం ఇప్పటివరకూ జగన్ సంధించిన ప్రశ్నలకు, సమాధానం చెప్పకపోవడమే ఆశ్చర్యం. పోనీ.. బీజేపీ ఎంపీ సీఎం రమేష్, జాతీయ కమిటీలో ప్రాతినిధ్యం వహిస్తున్న సోము వీర్రాజు లాంటి నేతలు గానీ.. జగన్ చేసిన ఆరోపణలకు సమాధానం ఇవ్వలేదు. అసలు ఈ అంశంలో ఏపీ బీజేపీ ఇన్చార్జి ఇప్పటివరకూ పత్తా లేరు.

పైగా కూటమిలో భాగస్వామిగా ఉన్న బీజేపీ నాయకుడు, మాజీ ఐఏఎస్ ఐవైఆర్ కృష్ణారావు.. సీఎం చంద్రబాబు నాయుడు లడ్డూలపై చేసిన అరోపణలను తాను నమ్మడం లేదని నిర్మొహమాటంగా చెప్పారు. ఒకవేళ బాబు ఆరోపణలు నిజం కాకపోతే, ప్రజలకు ఆయనమ క్షమాపణ చెప్పాలంటూ చేసిన ప్రకటన, కూటమిలో కొత్తచిచ్చు రాజేసింది. ఓవైపు కూటమిలో భాగ స్వామిగా ఉన్న బీజేపీకి చెందిన నాయకుడే, బాబు వ్యాఖ్యలను ఖండించమంటే, అది తేలిగ్గా తీసుకోదగ్గ వ్యవహారం కాదు. మరి ఇది పార్టీ అభిప్రాయమా? ఆయన సొంత అభిప్రాయమా తేలాల్సి ఉంది.

ఇక బీజేపీ అనుబంధ వీహెచ్‌పీకి చెందిన... దక్షిణాంధ్ర రాష్ట్ర అధ్యక్షుడు నందిరెడ్డి సాయిరెడ్డి కూడా, చంద్రబాబు వ్యాఖ్యలు ఖండించటం విశేషం. ‘లడ్డు ప్రసాదంపై బాబు చేసిన ఆరోపణలకు ఆధారం చూపాలి. లడ్డు విషయంలో లేనిపోని అపోహలు సీఎం స్థాయి వ్యక్తి సృష్టించడం తగదు. నిజనిర్ధారణ జరగకుండా సీఎం స్థాయి వ్యక్తి లడ్డులపై మాట్లాడటం సరైంది కాదు. దీనిపై సీబీఐ విచారణకు ఆదేశించాల’ని డిమాండ్ చేశారు. అంటే బీజేపీ కూటమి ధర్మాన్ని పాటిస్తుందా? లేదా? అన్నదే సందేహం.

అంతేతప్ప.. జగన్ వ్యాఖ్యలు అవాస్తవాలని, ఆయన హయాంలోనే నెయ్యిలో కల్తీ జరిగిందని, హలాల్ సర్టిఫెట్ ఉన్న ఆల్ఫా కంపెనీకి నెయ్యి టెండరు ఎలా ఇస్తారని ప్రశ్నించిన ఒక్క బీజేపీ నాయకుడు లేకపోవడమే ఆశ్చర్యం. సోషల్‌మీడియాలో యాక్టివ్‌గా ఉండే బీజేపీ సీనియర్ నేత విష్ణువర్ధన్‌రెడ్డి గానీ, రాష్ట్ర మాజీ అధ్యక్షుడు సోము వీర్రాజు, ఆయన అనుచరుడైన బీజేపీ ప్రధాన కార్యదర్శి సూర్యనారాయణరాజు, దయాకర్‌రెడ్డి గానీ.. ఎవరూ జగన్ వ్యాఖ్యలను ఖండించకపోవడం ఆశ్చర్యం. చివరాఖరకు పార్టీకి దిశానిర్దేశం చేసే రాష్ట్ర సంఘటనా మంత్రి మధుకర్‌రెడ్డి సైతం.. ఈ వ్యవహారంలో ఎలా వ్యవహరించాలన్న అంశంపై సూచనలివ్వకపోవడంపై విస్మయం వ్యక్తమవుతోంది. అంటే జగన్ వ్యాఖ్యలను ఏపీ బీజేపీ నాయకత్వం సమర్థిస్తుందన్నమాట! అంతేగా.. అంతేగా!!

అసలు ఇంత పెద్ద వివాదాస్పద అంశం చర్చకు వచ్చిన నేపథ్యంలో.. కనీసం కోర్ కమిటీని గానీ, రాష్ట్ర కార్యవర్గ అత్యవసర సమావేశం గానీ ఏర్పాటు చేయాలన్న ఆలోచన, రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరికి రాకపోవడంపై, పార్టీ నాయకులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. ‘నిజానికి ఈ అంశాన్ని మేమే టేకప్ చేసి, హిందువులను ఏక ం చేయాలి. అది ఎలా ఉండాలన్న దానిపై కోర్‌కమిటీ మీటింగు, లేకపోతే రాష్ట్ర కార్యవర్గ అత్యవసర సమావేశమో పెట్టి యాక్షన్‌ప్లాన్ ఖరారు చేయాలి. అందులో జగన్ ఆరోపణలకు సమాధానం చెప్పాలి. అవేమీ లేవు. అంటే జగన్ ఆరోపణలు నిజమేనని మా నాయకత్వమే ధృవీకరించిందన్నమాట’ అని ఓ రాష్ట్ర నాయకుడు వ్యాఖ్యానించారు.

నిజానికి జగన్ ప్రశ్నలకు బీజేపీ నుంచి జవాబు లేదు. రాదు కూడా! కారణం అప్పటి టీటీడీ పాలకమండలిలో, ఏడె నిమిదిమంది సభ్యులు కేంద్రమంత్రులు సిఫార్సు చేసిన వారే ఉండటం! ఇక్కడ జగన్ లాజికల్‌గానే మాట్లాడారు. నిజంగా తమ హయాంలో లడ్లలో అలాంటి జంతుక శేబరాలు కలిపి ఉంటే.. కేంద్రమంత్రుల ప్రతినిధులు ఎందుకు ప్రశ్నించలేదు? కనీసం పర్చేజింగ్ కమిటీలో సభ్యులుగా ఉన్న కేంద్రమంత్రుల ప్రతినిధులు, నెయ్యిలో దారుణాలు జరుగుతున్నాయని భావిస్తే, డిసెంట్ నోట్ అయినా రాయాలి కదా? అలా రాయలేదంటే.. నాటి దారుణాలకు కేంద్రమంత్రుల ప్రతినిధుల అంగీకారం ఉన్నట్లే కదా? అన్నది జగన్ పరోక్షంగా సంధించిన ప్రశ్న.

ఇప్పుడు జగన్ బీజేపీపై సంధించిన ప్రశ్నలతో.. ఆల్ఫాకు టెండరు ఖరారు చేసిన వ్యవహారంలో.. బీజేపీ కూడా ఉందన్న విషయం స్పష్టమయింది.

ఆ వాస్తవాన్ని జగన్ నేరుగా చెప్పకుండా, చాలా తెలివిగా-వ్యూహాత్మకంగా బీజేపీని ఇరికించారని, మెడ మీద తల ఉన్న అందరికీ అర్థమవుతుంది.

అంటే.. తమ హయాంలో నెయ్యి కల్తీ అయి, అందులో జంతుకళే బరాల ఆనవాళ్లు ఉండి ఉంటే.. అందుకు వైసీపీతో పాటు, కేంద్రంలోని బీజేపీ మంత్రులు సిఫార్సు చేసిన టీటీడీ బోర్డు సభ్యులు కూడా బాధ్యులేనని.. వైసీపీ అధినేత జగన్ సూటిగా, సుత్తిలేకుండా హిందూ సమాజానికి సంతేకాలిచ్చారు. మరిప్పుడు బీజేపీ ఏం చెబుతుంది? మంత్రి సత్యకుమార్, రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి, కేంద్రమంత్రి శ్రీనివాసవర్మ ఏం చెబుతారు? ఇదీ.. ఇప్పుడు బీజేపీలో హాట్‌టాపిక్.

అన్నట్లు.. జగన్న కేంద్రమంత్రుల సిఫార్సుల మేరకు ఇచ్చిన టీటీడీ మెంబర్లలో కొందరు.. అంతకుముందు టీడీపీ-బీజేపీ సంకీర్ణ సర్కారులోనూ, కొండపై దర్పం వెలగబెట్టడాన్ని విస్మరించ కూడదు. కర్నాటక-తమిళనాడుకు చెందిన వారంతా బీజేపీ కేంద్రమంత్రుల సిఫార్సులతో ‘కొండ’పైకెక్కినా వారే.

### ఆ జేఈఓ రూటే వేరప్పా

- బెంగళూరులో గానా బజానా
- ఆ ఫాంహౌస్‌లో ఒక ఫ్లోరంతా ఆయనకే ప్రత్యేకం
- సారొస్తే ఎవరినీ ఆ ఫ్లోర్‌కు రానీయరు
- కర్నాటక మాజీ సీఎం జల్సాలకూ అదే అడ్డా
- ప్రతి ఆదివారం సింగపూర్, థాయ్‌లాండ్‌లో జల్సాలు
- ఎవరా జల్సా రాజు. ఏమా కథ?

త్వరలో..

## జగన్, వైవీ సుబ్బారెడ్డి, కరుణాకర్ రెడ్డి, ధర్మారెడ్డిలను అరెస్ట్ చేయాలి

- దేవదేవుడి లడ్డు ప్రసాదంలో మాటలకందని పాపం
- రాజకీయ ఆరోపణలు ..ప్రతి ఆరోపణలకు తావు లేకుండా ధర్మ ద్రోహులను శిక్షించాలి
- జాతీయస్థాయిలో ఆధ్యాత్మిక బోర్డు ఏర్పాటు చేయాలనే పవన్ కళ్యాణ్ అభిప్రాయానికి విశ్వహిందూ పరిషత్ సంపూర్ణ మద్దతు
- ఎండోమెంట్ చేతిలో బందీగా ఉన్న దేవాలయాలన్నింటిని ప్రభుత్వ ఆధీనంలో నుంచి తొలగించాలి
- విశ్వహిందూ పరిషత్ ఆవేదన

హైదరాబాద్,మహానాడు:

అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడు.. సమస్త హైందవ లోకం పూజలు అందుకునే దేవదేవుడు శ్రీ ఏడుకొండల వెంకటేశ్వరుడికి ఘోరమైన అపచారం చేశారు అని విశ్వహిందూ పరిషత్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేసింది. అమృతంతో సమానంగా భావించే స్వామివారి లడ్డు ప్రసాదాన్ని అపవిత్రం చేయడం మాటలకందని పాపం అని ఆవేదన వ్యక్తం చేసింది. స్వచ్ఛమైన ఆవు నెయ్యితో తయారు చేయాల్సిన తిరుమల తిరుపతి లడ్డు ప్రసాదాన్ని ఘోరమైన రీతిలో తయారు తయారుచేసి భక్తులకు అందించారని గత పాలకమండలి పై విశ్వహిందూ పరిషత్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది.

నెయ్యికి బదులు పంది మాంసం, చేపలతో తయారుచేసిన నూనె, గొడ్డు మాంసం, కొవ్వు ఇతర చెట్ల బెరుడుతో ప్రసాదాన్ని తయారుచేసి దేవదేవుడికి నైవేద్యంగా అందించారని ఆందోళన చెందింది. సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో విశ్వహిందూ పరిషత్ తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రముఖులు విశ్వహిందూ పత్రిక ఎడిటర్ ప్రొఫెసర్ కసిరెడ్డి వెంకటరెడ్డి, విశ్వహిందూ పరిషత్ జాతీయ అధికార ప్రతినిధి డా. రావినూతల శశిధర్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి తనికెళ్ళ సత్య రవికుమార్, తెలంగాణ ఉపాధ్య క్షులు డా” సునీత రామ్మోహన్ రెడ్డి , డాక్టర్ రామ్ సింగ్ , ప్రచార ప్రసార ప్రముఖ్ పగుడాకుల బాలస్వామి మాట్లాడారు.

“తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి వారి ప్రసాదమైన లడ్డూల తయారీకి చేప, పంది వగైరా జంతువుల కొవ్వు, ఇతర నూనెలతో కల్తీ చేసిన ఆవు నూనె ఉపయోగిచడింది” అని ఆహార పదార్థాల పరిశోధన శాలల నివేదికల ద్వారా నిర్ధారణ అయిన సమాచారం యావత్తు హిందూ సమాజానికి దిగ్భ్రాంతిని కలిగించిందని ఆందోళన చెందారు.

హిందూ దేవాలయాల నిర్వహణ విషయంలో జరుగుతున్న ఇలాంటి అనేక అవకతవకలు, అన్యాయాలు, అవినీతులు, అధార్మిక కార్యకలాపాలు, అన్యాయాలను అరికట్టటానికి దేశ వ్యాప్తంగా దేవాదాయశాఖ పరిధినుండి హిందూ దేవాలయాలనన్నింటిని తప్పించాలని.. వాటిని హిందూ సమాజానికి అప్పగించే విధంగా కేంద్ర ప్రభుత్వం తక్షణమే పటిష్టమైన చట్టాన్ని తీసుకు రావాలని తాము గట్టిగా డిమాండ్ చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ విషయమై ఇలాంటి చట్టం కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ ఆంధ్ర ప్రదేశ్ ఉప ముఖ్య మంత్రి శ్రీ పవన్ కల్యాణ్ గారి అభిప్రాయాన్ని స్వాగతిస్తూ, సంపూర్ణంగా సమర్ధిస్తోందినీ నేతలు చెప్పారు.

మొత్తంగా చూసినట్లయితే కొండపైకి హిందువులు రాకుండా చేసే ఒక కుట్ర కొనసాగుతోందని, భక్తుల మనోభావాలను గాయపరిచిన ఎంతటి పెద్దవారినైనా శిక్షించడంలో ఉపేక్షించవద్దని డిమాండ్ చేశారు. విషయంలో ఇప్పటికే ప్రపంచ వ్యాప్తంగా ఉన్నటువంటి హిందూ సమాజం స్పందించిందని, కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డాతోపాటు, అన్ని రాజకీయ పార్టీల నేతలు స్పందించి జరిగిన దుర్మార్గపు చర్యలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేయడం హర్షనీయమన్నారు. ల్యాబ్ లో వచ్చిన రిపోర్టు ఆధారంగా అక్రమాలకు, ఘోరానికి పాల్పడిన దుర్మార్గులపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని విశ్వహిందూ పరిషత్ సవినయంగా కోరింది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న 200 కోట్ల హిందువులకు ఆరాధ్య దైవం వెంకటేశ్వర స్వామి అని, తిరుమల కొండను అప్రతిష్టపాలు చేసి, అపవిత్రం చేసిన దోషులు ఎంతటి వారైనా వదిలిపెట్టే ప్రసక్తే లేదన్నారు. చట్టపరంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. రాజకీయ వాదోపవాదాలు పక్కనపెట్టి ఆధారాలతో సహా తప్పు చేసిన వారిని కఠినంగా శిక్షించాలని వారు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ ‖ ఆదివారం 22, సెప్టెంబర్ 2024 ‖



## నేటి నుంచి పవన్ కల్యాణ్ ప్రాయశ్చిత్త దీక్ష

**అమరావతి, మహానాడు:** ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ 11 రోజుల పాటు ప్రాయశ్చిత్త దీక్ష చేపట్టనున్నారు. ఆదివారం దీక్షను పుచ్చుకోనున్నారు. దీక్ష తర్వాత తిరుమల వెళతారు. గుంటూరు జిల్లా నంబూరులోని వెంకటేశ్వరస్వామి ఆలయంలో దీక్ష చేయనున్నారు. గత పాలకుల వికృత పోకడలతో లడ్డూ అపవిత్రమైంది. జంతు అవశేషాలతో మాలినమైంది. ఈ పాపాన్ని ఆదిలోనే పసిగట్టలేకపోవడం.. హైందవ జాతికే కళంకం. కలియుగ దైవం బాలాజీకి జరిగిన ఈ ఘోర అపచారంపై ప్రతి ఒక్కరూ ప్రాయశ్చిత్తం చేసుకోవాల్సిందేనని పవన్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.





## 25న వరద బాధితులకు పరిహారం పంపిణీ

- ఎన్యుమరేషన్ ప్రక్రియ, పరిహారం చెల్లింపుపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష

**అమరావతి, మహానాడు:** భారీ వర్షాలు, వరదలతో నష్టపోయిన ప్రజలకు పరిహారం పంపిణీ, ఎన్యుమరేషన్ ప్రక్రియపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆయా శాఖల అధికారులతో శనివారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఇప్పటికే ఎన్యుమరేషన్ ప్రక్రియ పూర్తి అయ్యిందని అధికారులు తెలిపారు. దీంతో ఈనెల 25వ తేదీన బాధితులకు పరిహారం అందించాలని సీఎం నిర్ణయించారు. కాగా, ముఖ్యమంత్రి చంద్రబాబు వరద బాధితులకు అత్యుత్తమ పరిహారాన్ని ప్రకటించారు.

విజయవాడలో వరదకు మునిగిన ఇళ్ళలో గ్రౌండ్ ఫ్లోర్ వారికి రూ. 25 వేలు, మొదటి, ఆపై అంతస్తు వారికి రూ.10 వేల చొప్పున పరిహారం అందించనున్నారు. చనిపోయిన పశువులకు, నష్టపోయిన వ్యాపారులకు కూడా ఆర్థిక సాయం అందించనున్నారు. ప్రభుత్వం ఇప్పటికే ప్రకటించిన పరిహారం అన్ని వర్గాల బాధితులకూ ఒకేసారి చెల్లించనున్నారు.

ఇళ్ళు మునిగిన వారితో పాటు, వాహనాలు దెబ్బతిన్న వారికి, పంటలు దెబ్బతిన్న రైతులకు పరిహారం బుధవారం అకౌంట్లలో నేరుగా ప్రభుత్వం జమ చేయనుంది. నష్టపరిహారం విషయంలో తమ పేరు నమోదు కాలేదు అనే ఫిర్యాదు ఎక్కడా రాకూడదని సీఎం అధికారులకు సూచించారు. 10 వేల వాహనాలకు ఇప్పటి వరకు ఆరు వేల వాహనాలకు బీమా సెటిల్మెంట్ పూర్తి అయినట్టు అధికారులు తెలిపారు. మిగిలిన వాహనాలకు కూడా బీమా పూర్తయ్యేలా చూడాలని అధికారులకు సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశించారు.

## వక్ఫ్‌బోర్డు ఆస్తులకు పేపర్లు లేవా?

- నిజమేనన్న ఒవైసీ

**హైదరాబాద్, మహానాడు**



ఉత్తర్‌ప్రదేశ్‌లో 1.21 లక్షల ఆస్తులు వక్ఫ్ అధీనంలో ఉన్నాయ్.. కానీ 1.12 లక్షల ఆస్తులకు కాగితాలు లేవ్.. మరిప్పుడు వక్ఫ్ రద్దైతే ఈ 1.12 లక్షల ఆస్తులకు దిక్కెవరు.. వాటికి రెక్కలొస్తాయ్..

– ఈ మాట చెప్పింది ఎవరో కాదు. ఎంపి, మజ్లిస్ అధినేత ఒవైసీ.

చూశారా.. ఒవైసీనే ఒప్పుకున్నాడు. కాగితాలు లేకుండానే 1.12 లక్షల ఆస్తులను తన అధీనంలో ఉంచుకుంది యూపీ వక్ఫ్‌బోర్డ్.

ఒక్క యూపీలోనే ఇన్ని ఆస్తులకు లెక్కాపత్రం లేకపోతే.. మరి.. దేశవ్యాప్తంగా మరెన్ని లక్షల ఆస్తులను, కాగితాలు లేకుండా, వక్ఫ్ ఎలా తన అధీనంలో ఉంచుకుని ఉంటుంది ? ఊహిస్తేనే మైండ్ బ్లాంక్ అవుతోంది. గత ప్రధానులు.. తెచ్చిన వక్ఫ్ చట్టం వల్లే కదా ఇదంతా సాధ్యమైంది.. కాదా..?

## ఢిల్లీ సీఎంగా ఆతిశీ ప్రమాణస్వీకారం

**ఢిల్లీ, :** నూతన ముఖ్యమంత్రిగా ఆప్ నేత ఆతిశీ ప్రమాణస్వీకారం చేశారు. లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా ఆమెతో ప్రమాణం చేయించారు. ప్రస్తుతం ఆతిశీ ఆర్థిక, విద్య, పీడబ్ల్యూడీ, రెవెన్యూ సహా పలు శాఖలకు మంత్రిగా వ్యవహరిస్తున్నారు. ఆమెతో పాటు మరో ఐదుగురు మంత్రులుగా ప్రమాణం చేశారు. కేజ్రీవాల్ రాజీనామా చేయడంతో ఆప్ ఎమ్మెల్యేలు ఆతిశీని సీఎంగా ఎన్నుకున్నారు.

## మానవత్వం పరిమళించిన వేళ....

- ట్విట్టర్ ద్వారా సాయం కోసం మంత్రికి విన్నపం
- గాయపడ్డ నాగరాజు వైద్యానికి సీఎంఆర్ఎఫ్ తో అండ
- తక్షణం స్పందించి రూ.7 లక్షల సాయం
- 'ప్రజాదర్బార్'లో లోకేష్ కు కృతజ్ఞతలు తెలిపిన కుటుంబ సభ్యులు

**ఉండవల్లి, మహానాడు:** విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ మరోసారి తన మానవత్వాన్ని చాటుకున్నారు. ప్రకాశం జిల్లా పుల్లలచెరువుకు చెందిన వేముల నాగరాజు ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారు. తలకు బలమైన గాయం కావడంతో కోమాలోకి వెళ్ళిపోయారు. బీసీ



సామాజికవర్గానికి చెందిన నాగరాజు ఆర్థిక పరిస్థితి అంతంతమాత్రమే. ఏం చేయాలో పాలుపోని కుటుంబ సభ్యులు.. వైద్యానికి సాయం అందించి తమ కుమారుడుకి ప్రాణాపాయం నుంచి తప్పించాలని ట్విట్టర్ ద్వారా మంత్రి నారా లోకేష్ కు విన్నవించారు. వెంటనే స్పందించిన నారా లోకేష్.. సీఎంఆర్ఎఫ్ ద్వారా రూ.7 లక్షల సాయం అందించి ఆపదలో ఉన్నవారికి అండగా నిలిచారు.

మంత్రి సాయంతో నాగరాజు ప్రాణాపాయ స్థితి నుంచి బయటపడ్డాడని, కోమా నుంచి కోలుకుంటున్నాడని కుటుంబ సభ్యులు తెలిపారు. శనివారం ఉదయం నిర్వహించిన 'ప్రజాదర్బార్'లో తమ కుటుంబానికి అండగా నిలిచిన మంత్రిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ధైర్యంగా ఉండాలని మంత్రి ఈ సందర్భంగా భరోసా ఇచ్చారు.

# ప్రత్యర్థులపై వెపన్... పవన్!

- కూటమి పాలనలో డిప్యూటీ సీఎంగా 100 రోజుల్లో 'ఫస్ట్' మార్క్
- ప్రపంచ రికార్డు బ్రేక్ చేయడంపై ప్రధాని, సీఎం అభినందనలు
- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పెద్దలందరి తల్లోనాలుకలా ఎదిగిన తీరు
- 'స్వర్ణగ్రామ పంచాయతీ' దేశవ్యాప్తంగా అమలుకు కేంద్రం త్వరలో శ్రీకారం
- జాతీయస్థాయి సనాతన ధర్మరక్షణ బోర్డుపై ప్రకటనపై సర్వత్రా హర్షం




**అమరావతి, మహానాడు:**

ఆంధ్రప్రదేశ్ రాజకీయాలలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వ పాలన సరికొత్త రికార్డులకు వేదికైంది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సుదీర్ఘ రాజకీయ అనుభవం, ఉప ముఖ్యమంత్రిగా కొణిదెల పవన్ కల్యాణ్ వ్యూహాత్మక నైజం కలిసి ఆంధ్రలో ఎన్డీఏ కూటమికి అనతికాలంలోనే మంచి పేరు సొంతం చేసుకుంది. ప్రధాని మోదీతో పాటు కేంద్ర పెద్దలు సేకరించిన ఇంటెలిజెన్స్ నివేదికల్లోనూ ఏపీ ఎన్డీఏ కూటమి పాలన సంక్షేమాభివృద్ధి దిశగా నడుస్తోందని ప్రజాభిప్రాయం ద్వారా వెల్లడైంది. ఒకేరోజు రాష్ట్రంలో 3,326 గ్రామసభల నిర్వహణ ద్వారా ఒకేసారి రూ.4,500ల కోట్ల విలువైన అంచనా అభివృద్ధి పనులకు తీర్మానాలు జరగడం.. గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి వరల్డ్ రికార్డ్స్ యూనియన్ అవార్డు దక్కించుకోవడం విశేషం. మొత్తానికి కేవలం వంద రోజుల్లోనే చంద్రబాబు, పవన్ కల్యాణ్‌ల సమన్వయ నిర్ణయాలు మేధావుల్ని సైతం ఆలోచనలో పడేశాయి. ఖాళీ ఖజానాతో పరిపాలనా పగ్గాలు చేపట్టిన వీరు అతి తక్కువ కాలంలో సంపద సృష్టిపై మొండిధైర్యంతో ముందుకెళ్తున్నారని విమర్శకులు సైతం ముక్కున వేలేసుకుంటున్నారు.

### అజేయుడు.. పవన్ కల్యాణ్

ప్రముఖ సినీనటుడు, జనసేన అధ్యక్షుడు, ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ప్రస్తుత రాజకీయాల్లో ఓ సంచలనం. ఆయన ఏది చేసినా వివాదమే. దానికో లెక్క ఉంటుంది. మొత్తం మీద ఆయన రూటే సెపరేటు. నిన్న మొన్నటి వరకు రాష్ట్ర శాసన సభలో ఒక్క సీటూ లేకుండానే ఆనాటి అధికార పార్టీ వైసీపీకి



టార్గెట్ అయ్యారు. ఇప్పుడు ఉప ముఖ్యమంత్రి అయ్యారు. ప్రధానమంత్రి మోదీ మొదలు ముఖ్యమంత్రి చంద్రబాబు వరకు– అందరికీ తల్లో నాలుకయ్యారు. రాజకీయమంతా తన చుట్టూతా తిప్పుకొనే స్థాయికి ఎదిగారు. టీడీపీని ఎన్డీఏ దరి చేర్పించడం మొదలు ప్రస్తుతం బీజేపీని కేంద్రంలో నిలబెట్టేంత వరకు అంతా తానై రాజకీయం నడిపించారు. విప్లవకారుడి అవతారం నుంచి వీర భక్త సనాతునిగా మారిపోయారు. హిందూ ధర్మ పరిరక్షణలో పవన్ కల్యాణ్ ఇప్పుడు బీజేపీ వాళ్ళను మించిపోయారంటే అతిశయోక్తి కాదు. ఇందుకు ఆయన సెప్టెంబర్ 20న ఇచ్చిన ప్రకటనే రుజువు. జాతీయ స్థాయిలో సనాతన ధర్మ రక్షణ బోర్డు కావాలని ఆయన డిమాండ్ చేస్తున్నారు. దానిపై ఇప్పుడు సర్వత్రా చర్చ సాగుతోంది.

### సాదాసీదా కానిస్టేబుల్ కొడుకుగా...

ఒక సాదాసీదా కానిస్టేబుల్ కుమారుడుగా, కింది నుంచి ఉన్నత స్థాయికి ఎదిగిన మెగాస్టార్ తమ్ముడిగా సినీ రంగ ప్రవేశం చేసిన పవన్ కల్యాణ్ ఆవేశపరుడనే వ్యాఖ్యలూ లేకపోలేదు. 2007లో కామన్ మ్యాన్ ప్రొటెక్షన్ ఫోర్స్ అనే స్వచ్ఛంద సంస్థను ఏర్పాటు చేసినపుడు ఆయనో విప్లవకారుడు. అర్జెంటైనా మార్క్సిస్టు విప్లవకారుడు చేగువేరా తనకు ఆదర్శం అని ప్రకటించుకున్నారు. ఆ తర్వాత మన్యం విప్లవకారుడు అల్లూరి సీతారామరాజు మార్గమే తన మార్గమన్నారు.

తన సోదరుడు చిరంజీవి పెట్టిన ప్రజారాజ్యం పార్టీని కాంగ్రెస్‌లో విలీనం చేసిన తర్వాత 2014 మార్చిలో పవన్ కల్యాణ్ జనసేన పార్టీ (జేఎస్పీ)ని స్థాపించారు. ఓట్లు, సీట్లు తనకు ముఖ్యం కాదని ప్రజా సంక్షేమమే తన ధ్యేయమని ప్రకటించుకున్నారు. ఉత్తరాంధ్రలోని ఉద్దానంలో ప్రబలిన కిడ్నీ వ్యాధుల సమస్య సహా అనేక అంశాలపై విస్తృతంగా అధ్యయన చేయించారు. ప్రభుత్వాలను కదిలించారు. 2014 ఎన్నికలలో పోటీ చేయకూడదని నిర్ణయించుకుని ఆంధ్రప్రదేశ్‌లో టీడీపీ–బీజేపీ కూటమి విజయానికి ప్రచారం చేశారు. చంద్రబాబు ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అమరావతి రాజధాని రైతుల సమస్యలపై గళం విప్పారు. ఆ పార్టీతో తెగతెంపులు చేసుకుని 2019లో కమ్యూనిస్టు పార్టీలతో కలిసి పోటీ చేశారు. ఒకసీటు గెలిచినా ఆ ఎమ్మెల్యే ఆనాటి అధికార పార్టీ వైసీపీలో కలిసిపోవడంతో ఆయనతో పాటు ఆయన పార్టీకి చట్టసభలో ప్రాతినిధ్యం లేకుండా పోయింది.

### తుదికంటా పోరాటమే ధ్యేయంగా దూసుకెళ్తూ...

తుదికంటా పోరాటమే తన ధ్యేయమని ప్రకటించుకున్న పవన్ కల్యాణ్ ప్రజా సమస్యలపై పోరుకు పిలుపిచ్చి ముందుకు సాగారు. సినిమాలలో విలన్లపై విజయం సాధించడానికి ఎటువంటి పోరాటాలు చేస్తాడో అలాగే పవన్ కల్యాణ్ రాజకీయ వేదికలపైనా అదే ఆవేశం, ఆక్రోశంతో చెలరేగిపోయేవారు. ఈ 55 ఏళ్ళ నటుడు రాజకీయవేత్తగా మారారు. పవన్ కల్యాణ్ "పవర్ స్టార్" అని నిరూపించుకున్నారు. 2024 ఎన్నికల్లో తన జన సేన పార్టీ పోటీ చేసిన అన్ని సీట్లను 100 శాతం స్ట్రైకింగ్ రేటుతో చరిత్ర సృష్టించారు. పోటీ చేసిన మొత్తం 21 అసెంబ్లీ, రెండు లోక్‌సభ స్థానాలను గెలుచుకున్నారు. ఆంధ్రప్రదేశ్ రాజకీయ చరిత్రలో ఓ సంచలనం అయ్యారు.

### పవన్ ప్రస్థానం నల్లేరుపై నడకేమీ కాదు...

సినిమా వేరు నిజజీవితం వేరు. రాజకీయాల్లో ఆయన నడకేమీ నల్లేరుపై బండిలాంటిది కాదు. 2014 మార్చి 14న రాష్ట్రం విడిపోయినపుడు ఆయన రాజకీయ ప్రయాణం మొదలైంది. ఆయన ఎక్కడికి వెళ్ళినా వేలాది మంది యువతీయువకులు కేరింతలు కొట్టేవారు. యువత ఉర్రూతలూగే ప్రసంగాలు చేసేవారు. తానొక వ్యక్తిగాదు శక్తినని పదేపదే చెప్పడంతో ఆయన వెనకేదో శక్తి ఉందన్న విశ్వాసం రాష్ట్రప్రజల్లో కలిగేలా చేశారు. అందువల్లనే ఏమో వైసీపీ నాయకత్వం ఆయన్ను టార్గెట్ చేసింది. "రాబోయే రోజుల్లో పవన్‌కల్యాణ్ ఓ బలమైన శక్తిగా ఎదుగుతాడని ముందుగా జగన్ నాయకత్వంలోని వైసీపీ గుర్తించింది. అందుకే ఆయన్ను వ్యక్తిగతంగా టార్గెట్ చేసింది. దాన్నే ఆయుధంగా మలుచుకున్న పవన్ కల్యాణ్ అన్ని సామాజిక వర్గాలను ఏకతాటిపైకి తీసుకొచ్చి 2024 ఎన్నికల్లో అజేయ శక్తిగా మారాడు" అని పవన్ కల్యాణ్ సన్నిహితుడొకరు చెప్పారు.

### జనసేన సిద్ధాంతమేమిటంటే...

జనసేన పార్టీని పెట్టినపుడు పవన్ కల్యాణ్ తన ప్రధాన లక్ష్యాలేమిటో స్పష్టం చేశారు. ప్రభుత్వ పనితీరును, వ్యవస్థలలో అవినీతిని ప్రశ్నించడం, ప్రజల ప్రాథమిక హక్కులను పరిరక్షించడం జనసేన సిద్ధాంతాలుగా ప్రచారం చేశారు. భిన్న కులాలతో కలివిడిగా ఉండడం, మత వివక్ష లేని రాజకీయాలు, భాషా వైవిధ్యాన్ని గౌరవించడం, తెలుగుప్రజల సంప్రదాయాలు, సంస్కృతిని కాపాడడం, ప్రాంతీయ ఆకాంక్షలకు అనుగుణంగా జాతీయ వాదం, అవినీతిపై అలుపెరగని పోరాటం, పర్యావరణాన్ని పరిరక్షించడం తన ధ్యేయాలుగా చెప్పుకొచ్చారు.

### మానవతావాదమే సిద్ధాంతం ...

మనిషిలో మార్పు సహజం. 2014 నాటి పవన్ కల్యాణ్‌కి 2019 నాటి పవన్ కల్యాణ్‌కి చాలా తేడా ఉంది. విప్లవ సిద్ధాంతాల నుంచి ఆయన క్రమేణా మారుతూ వచ్చినట్టు ఆయన ప్రసంగాలు చెబుతాయి. తాను మధ్యేవాద మార్గాన్ని విశ్వసిస్తానని, అతివాద, మితవాద సిద్ధాంతాల మధ్య సమతుల్యత ఉండేలా చూస్తానని పవన్ కల్యాణ్ చెప్పేవారు. దానికనుగుణంగా పవన్ కల్యాణ్ తానో సిద్ధాంతాన్ని సృష్టించుకున్నారు. "చాలామందికి పవన్–ఇజం ఏమిటో అర్థం కాలేదంటుంటారు. వారికి నా సమాధానం ఒక్కటే. నా –ఇజం మానవతావాదం అని చెబుతాను." అంటారు పవన్ కల్యాణ్. సనాతన ధర్మాన్ని అనుసరిస్తానని అయితే ఇతర మతాలను కూడా గౌరవిస్తానని ఆమధ్య పవన్ కల్యాణ్ చెప్పారు.

### నిజం పలకడమే పవన్ నైజం

జనసేనను పెట్టినపుడు తనది 15 ఏళ్ళ ప్రణాళిక అని పవన్ కల్యాణ్ చెప్పారు. "రాజకీయాల్లో తానేమి చేయాలనుకుంటున్నానో స్పష్టత ఉంది. డబ్బు బలం లేకుండా ఎన్నికల్లో గెలిచి ప్రజలకు చూపించాలని కోరుకుంటున్నా. అందువల్ల గెలుపోటములను పట్టించుకోను" అని ఆనాడే పవన్ కల్యాణ్ కుండబద్దలు కొట్టారు. 2019 తరువాత పవన్ కల్యాణ్‌లో చాలా మార్పు వచ్చింది. "వైఎస్ ఆర్‌సీపీ హయాంలో జగన్ రాష్ట్రానికి ఎలాంటి మేలు చేయడం లేదని పవన్ కల్యాణ్ గ్రహించారు. వైఎస్సార్‌సీపీ వ్యతిరేక ఓట్లు చీలిపోకుండా నిరోధించేందుకే ఆయన మళ్ళీ ఎన్డీఏలో చేరారు.

### 'జగన్ విముక్త ఆంధ్ర' నినాదంతో...

"జగన్ నుంచి రాష్ట్రాన్ని రక్షించండి" అనే నినాదంతో ఓటర్లను ఏకీకృతం చేయడానికి పవన్ కల్యాణ్ ప్రయత్నాలు ప్రారంభించారు. 2020 ప్రారంభం నుంచి టీడీపీతో ఓ పక్క మంతనాలు సాగిస్తూనే ఆంధ్రాలో బీజేపీతో కూడిన కూటమిని ఏర్పాటు చేసే ప్రయత్నాలు మొదలుపెట్టి.. ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ స్కామ్ లో చంద్రబాబు అరెస్టుతో దాన్ని సక్సెస్ చేశారు. కమ్మ, కాపు వర్గాలతో పాటు ఇతర బీసీ వర్గాలను ఏకం చేసి– "జగన్ ను ఓడించకపోతే నా పేరు పవన్ కల్యాణే కాదనే" మాటను నిజం చేశారు.

### తనను తాను తగ్గించుకున్న వాడు...

కొందరు ఎంత ఎత్తు ఎదిగినా తగ్గే ఉంటారు. అది భారతీయ సమాజంలోనే ఉంది. పవన్ కల్యాణ్ కూడా ఆ మాదిరే తన పార్టీకి వచ్చిన సీట్లను తగ్గించుకుని వాటిని బీజేపీకి ఇచ్చి తాను పదేపదే చెప్పే "తనను తాను తగ్గించుకున్న వాడు హెచ్చింపబడును" అనే బైబిల్ సూక్తిని పాటించారు.

### సనాతన ధర్మాన్ని కోరుతున్నారు..

అధికారంలోకి వచ్చాక పవన్ కల్యాణ్ పూజలు, పునస్కారాలు ఎక్కువ అయ్యాయనే దానికి నిదర్శనమే ఇప్పుడు ఆయన ధరిస్తున్న వేషధారణ.. పాటిస్తోన్న విధానాలని చెప్పాలి. ఈ నేపథ్యంలో తిరుమల లడ్డూ వివాదం తెరపైకి వచ్చింది. తిరుమల శ్రీవారి ప్రసా



దంలో జంతువుల కొవ్వు ఉందన్న బయటకు వెల్లడికావడం పవన్ కల్యాణ్ తీవ్రంగా కలత చెందారు. కల్తీ నెయ్యికి సంబంధించి జగన్ ప్రభుత్వం నియమించిన టీటీడీ ట్రస్ట్ బోర్డు సమాధానం చెప్పాలని ఉప ముఖ్యమంత్రి హోదాలో పవన్ కల్యాణ్ డిమాండ్ చేశారు.

### సనాతన ధర్మరక్షణ బోర్డు కోసం డిమాండ్

ఇంకో అడుగు ముందుకు వేసి "మొత్తం భారతదేశంలోని దేవాలయాలకు సంబంధించిన అన్ని సమస్యలను పరిశీలించడానికి జాతీయ స్థాయిలో 'సనాతన ధర్మ రక్షణ బోర్డు'ని ఏర్పాటు చేయాల్సిన సమయం ఆసన్నమైంది. జాతీయ స్థాయిలో విధాన నిర్ణేతలు, మత పెద్దలు, న్యాయవ్యవస్థ, పౌరులు, మీడియా ఈ వ్యవహారాన్ని చర్చించాలి. 'సనాతన ధర్మాన్ని' కాపాడడానికి మనందరం కలిసి రావాలని నేను భావిస్తున్నాను' అని పవన్ కల్యాణ్ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. దీంతో ఆయన మరోసారి తెరపైకి వచ్చారు. దీనిపై దేశవ్యాప్తంగా పవన్ వ్యాఖ్యలకు మద్దతు పలుకుతూ హర్షం వెల్లువెత్తుతోంది.



జనం గుండె చప్పుడు
# మహానాడు
4
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || ఆదివారం 22, సెప్టెంబర్ 2024 ||

## 3 రోజులపాటు శ్రీవారి ఆలయంలో మహా శాంతి యాగం



**తిరుమల,మహానాడు:**
శ్రీవారి లడ్డూ కల్తీ దుమారం కొనసాగుతోన్న వేళ.. తిరుమల పవిత్రతను కాపాడే అంశంపై అత్యవసరంగా సమావేశమైన తితిదే కీలక నిర్ణయం తీసుకుంది.
తిరుపతి లోని తితిదే పరిపాలన భవనంలో ఆగమ సలహాదారులు, ఉన్నతాధికారులతో ఈవో శ్యామల రావు భేటీ అయ్యారు. లడ్డూ అపవిత్రత నేపథ్యంలో సంప్రోక్షణపై ప్రధాన అర్చకుడు, ఆగమ పండితులతో ఈవో చర్చించారు. సోమవారం నుంచి మూడు రోజుల పాటు శ్రీవారి ఆలయంలో మహా శాంతి యాగం నిర్వహించాలని నిర్ణయించినట్లు సమాచారం.అదనపు ఈవో వెంకయ్య చౌదరి, ఇతర అధికారులు సమావేశంలో పాల్గొన్నారు.

## సింగరేణి కార్మికులకు తీపి కబురు బదులు చేదు కబురు

- తీపి కబురు అంటూ చేదు కబురు చెప్పారంటూ ముఖ్యమంత్రి రేవంత్ పై ధ్వజం
- కార్మికులకు ఇచ్చే లాభాల్లో కోత విధించడం పట్ల ఆగ్రహం
- మొత్తం 4701 కోట్లలో 33% ను కార్మికులకు బోనస్ గా ప్రకటించాలని బిఆర్ఎస్ పార్టీ పక్షాన డిమాండ్
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాటలు కోటలు దాటితే చేతలు గడప దాటవనే విషయం సింగరేణి కార్మికుల విషయంలో మరోసారి రుజువైంది
- సింగరేణి కార్మికుల బోనస్‌ను బోగస్ చేసిన కాంగ్రెస్ ప్రభుత్వ తీరు పట్ల మాజీ మంత్రి హరీష్ రావు ఫైర్

**హైదరాబాద్,మహానాడు:**
దసరా సందర్భంగా సింగరేణి కార్మికులకు తీపి కబురు బదులు చేదు కబురు చెప్పారు.సంస్థ గడించిన లాభాల ఆధారంగా కార్మికులకు ఇచ్చే బోనస్‌ను కూడా బోగస్ చేశారు. లాభాల వాటలో 50% కోత విధిస్తూ, కార్మికులకు చేసిన అన్యాయాన్ని బిఆర్ఎస్ పార్టీ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నాం.
ఎంతో శ్రమించి సంస్థకు డబుల్ ప్రాఫిట్ చూపించినందుకు డబుల్ వాటా వస్తుందన్న కార్మికుల ఆశలను అడియాశలు చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం. 2022-23 గత ఆర్థిక సంవత్సరంలో వచ్చిన లాభాలు రూ.2222 కోట్లు అయితే దీనిలో 32 శాతం అనగా దాదాపు రూ.710 కోట్ల రూపాయలు కార్మికులకు అందించాం.
కానీ ఈ ఏడాది 2023-24కు వచ్చిన లాభాలు రూ.4701 కోట్ల రూపాయలు కాగా ప్రభుత్వం చెప్పిన విధంగా 33 శాతం లాభాలు పంచితే, మొత్తంగా దాదాపు రూ.1550 కోట్ల రూపాయలు కార్మికులకు రావాల్సి ఉంది.కానీ కార్మికులకు ప్రకటించింది కేవలం రూ.796 కోట్లు. అంటే ఇది 16.9 శాతం. కార్మికులకు హక్కుగా రావాల్సిన మిగతా వాటా 754 కోట్లు



ఏమైనట్టు?
లాభాలేమో రూ.4,701 కోట్లు చూపించి, కేవలం రూ.2,412 కోట్లలో 33 శాతం బోనస్‌ను ప్రకటించడం ఏమిటి? మిగతా రూ.2,289 కోట్లకు బోనస్‌ను ఎగ్గొట్టడం ఏమిటి?
ఆల్‌టైం రికార్డు ఉత్పత్తిని సాధించినా గతం కంటే ఒక్కో కార్మికుడికి అదనంగా ఇచ్చేది రూ.20 వేలేనా? కార్మికులు చేసిన కష్టానికి, ఫలితం ఇవ్వకపోవడం దారుణం.
తెలంగాణ ఏర్పడిన నాటి నుంచి సింగరేణి సంస్థ లాభాల్లో దూసుకుపోయింది. నష్టాల్లో ఉన్న సింగరేణి సంస్థను లాభాల బటాలో పట్టించారు కార్మికుల కష్టానికి గుర్తింపుగా ఆర్జించిన నికర లాభాల నుంచి కార్మికులకు ప్రతి ఏడాది వాటాను పెంచుతూ వచ్చారు.
సమైక్య రాష్ట్రంలో 2008-09 నుంచి 2010-11 వరకు సింగరేణి లాభాల్లో కార్మికులకు ఇచ్చిన వాటా కేవలం 16 శాతమే. స్వరాష్ట్ర సాధన కోసం ఉద్యమం వెంట నడిచిన సింగరేణి కార్మికుల కష్టాలను దృష్టిలో పెట్టుకుని సీఎం కేసీఆర్ ఎంతో ఉదారతతో వ్యవహరించారు.
రాష్ట్రం ఏర్పడిన తొలి సంవత్సరం (2014-15)లోనే సింగరేణి లాభాల నుంచి కార్మికులకు 21 శాతం వాటాను ప్రకటించారు. 2022-23లో కార్మికులకు సంస్థ లాభాల్లో ఏకంగా 32 శాతం వాటాను ప్రకటించి కార్మికుల కష్టానికి గుర్తింపు, గౌరవం ఇచ్చారు.
కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం అందరికీ వెలుగు అందించే కార్మికుల జీవితాల్లో చీకటి నింపే ప్రయత్నం చేస్తుంది. సమైక్య రాష్ట్రంలో కార్మికులకు జరిగిన అన్యాయం కంటే, తీవ్ర అన్యాయం కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్నది.
ఘనంగా చెప్పుకున్న కాంట్రాక్ట్ కార్మికులకు వాటా విషయంలోనూ ఇదే పరిస్థితి. ఉద్యోగుల సంఖ్యను కుదించి 5వేల బోనస్ కొందరికే పరిమితం చేయడం మరో మోసం.
బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రతి ఏటా కార్మికులకు చెల్లించినట్లు గానే లాభాల్లో వాటా చెల్లించాలని, మొత్తం 4701 కోట్లలో 33% బోనస్‌గా ప్రకటించాలని బిఆర్ఎస్ పక్షాన ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. తెలంగాణ ఉద్యమంలో, తెలంగాణ రాష్ట్ర ప్రగతిలో ఎంతో కీలకంగా ఉన్న సింగరేణి కార్మికులకు అన్యాయం జరిగితే బి ఆర్ ఎస్ పార్టీ చూస్తూ ఊరుకోదు. కార్మికుల పక్షాన పోరాటం చేస్తుంది.

## జగన్‌కు కఠిన శిక్ష పడాల్సిందే

- బీసీ శాఖ మంత్రి సవిత

**పెనుకొండ,మహానాడు:**
జగన్మోహన్ రెడ్డి అవినీతికి అంతే లేకుండా పోతోందని, చివరికి హిందువుల మనోభావులు దెబ్బతిసేలా తిరుమల వెంకన్న ప్రసాదం లడ్డూలో కూడా జంతు కొవ్వు వాడాడని, ఆయనకు కఠిన శిక్ష పడాలని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత డిమాండ్ చేశారు. జగన్ రెడ్డికి భూ కబ్జాలు, అక్రమ ఇసుక, మైనింగ్ తో ఇష్టారాజ్యంగా దోచుకున్నాడని మంత్రి సవిత మండిపడ్డారు. ఇవీ చాలవన్నట్లు హిందువుల మనోభావాలు దెబ్బతీసేలా తిరుమల తిరుపతి వెంకన్న లడ్డూ ప్రసాదం తయారీలో కూడా కక్కర్తిపడ్డారన్నారు. వెంకన్న లడ్డూలో జంతవుల కొవ్వు పదార్థాలు కలిపి, హిందువుల మనస్సులను గాయపరచాడన్నారు. జగన్ రెడ్డికి ప్రజలు గట్టి బుద్ధి చెబుతారని, కొవ్వుకొట్టుకుపోతాడని, ఆయనకు కఠినంగా శిక్షించాలని మంత్రి సవితి తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకుల, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

## సంక్షోభంలోనూ సంక్షేమాన్ని అందిస్తున్న ప్రభుత్వం

- మెగా డి ఎస్ పి ద్వారా ఉద్యోగ అవకాశాలు
- ప్రజల మధ్య ప్రభుత్వం 100 రోజుల పండుగ
- వందరోజుల పాలనలో ప్రజలు సుఖసంతోషాలతో జీవిస్తున్నారు
- రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

**కడప, మహానాడు:**
సంబేపల్లి ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీల మేరకు ఆర్థిక సంక్షోభంలోనూ ప్రజలందరికీ సంక్షేమాన్ని అందిస్తున్నామని రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు.
శనివారం సంబేపల్లి మండలంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణంలో ఏర్పాటు చేసిన ఇది మంచి ప్రభుత్వం - ప్రజా వేదిక కార్యక్రమంలో రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.
ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ.... ప్రభుత్వం ఆర్థికంగా ఎన్నో సవాళ్లు, ఇబ్బందులు ఎదుర్కొంటూ ప్రజలందరికీ ప్రభుత్వ పథకాల లబ్ధిని చేకూర్చడమే ప్రధాన లక్ష్యంగా పనిచేస్తుందన్నారు. ఇది ప్రజల ప్రభుత్వమని ప్రజలందరికీ న్యాయం చేస్తూ ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేసుకునేందుకు నేడు వందరోజుల పండుగను ప్రజల మధ్య జరుపుకుంటున్నామన్నారు.
గత ప్రభుత్వంలో ఎన్నో కష్టాలు ఎదుర్కొన్న ప్రజలు కూటమి



ప్రభుత్వం వచ్చిన తర్వాత సుఖసంతోషాలతో జీవనం గడుపుతున్నారన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలు కాకుండా సాధ్యం కానివి కూడా అమలు చేస్తూ ముందుకు వెళ్లడం జరుగుతుందన్నారు. ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లలో భాగంగా పేద ప్రజలందరికీ గౌరవప్రదమైన జీవితాన్ని అందించాలనే ఉద్దేశ్యంతో చెప్పిన మాట ప్రకారం పెన్షన్ మొత్తాన్ని పెంచి వృద్ధులు, వితంతువులు,దివ్యాంగులకు మేలు కలుగజేస్తుందన్నారు.
ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకొని వివిధ కేటగిరీలకు చెందిన పెన్షన్లు వారి ఇంటి వద్దనే ప్రతినెల ఒకటో తేదీన 100% పంపిణీ చేయడం జరుగుతోందన్నారు.
ఉదయం 5-30 గంటలకంతా పెన్షన్ పంపిణీ దారులు క్షేత్రస్థాయిలో ఉండి 6 గంటలకు పెన్షన్ మొత్తాన్ని లబ్ధిదారులకు ఇవ్వడంతో అవ్వ తాతల ముఖంలో చిరునవ్వు కనిపిస్తోందన్నారు. గతంలో వాలంటీర్లకు నెలకు 5000 జీతం ఇచ్చి వారిని ఎన్నికల ప్రచారానికి ఉపయోగించుకుని వారికి అన్యాయం చేయడం జరిగిందన్నారు.

## జిత్వానీ కేసులో ధనంజయరెడ్డి, రాజేంద్రనాథ్‌రెడ్డికీ నోటీసులు?

- ధనంజయరెడ్డి చాంబరులోనే ఐపిఎస్‌ల చర్చలు
- సజ్జల, పీఎస్సార్, రాణా, గున్నీ అక్కడే
- ముంబయికి వెళుతున్న సమాచారాన్ని డీజీపీకి ఇచ్చిన గున్నీ?
- వెళ్లమని అనుమతించిన డీజీపీ రాజేంద్రనాథ్‌రెడ్డి
- కలసి సమన్వయం చేసుకోవాలని సూచించిన ధనంజయరెడ్డి, సజ్జల?
- విచారణ అధికారికి పూసగుచ్చినట్లు వివరించిన గున్నీ?
- ఇక ధనంజయరెడ్డి, రాజేంద్రనాథ్‌రెడ్డికి నోటీసులే తరువాయి

**(మార్తి సుబ్రహ్మణ్యం)**
పోలీసుశాఖలో సంచలనం సృష్టిస్తోన్న ముంబయి నటి జిత్వానీ కేసు కొత్త మలుపుతిరిగింది. ముంబయి నుంచి ఆమె కుటుంబాన్ని అరెస్టు చేసి, కోర్టు






అనుమతితో విజయవాడకు తీసుకువచ్చిన వ్యవహారంలో, ఇప్పటికే ముగ్గురు ఐపిఎస్ అధికారులు సస్పెండ్ కాగా.. నాటి సీఎంఓలో అన్నీ తానై వ్యవహరించిన సీఎం అదనపు కార్యదర్శి ధనంజయరెడ్డి, అప్పటి డీజీపీ రాజేంద్రనాథ్‌రెడ్డి పాత్ర కొత్తగా తెరపైకి రావడం పోలీసువర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.
విశ్వసనీయ సమాచారం ప్రకారం.. నాటి నిఘా దళపతి పీఎస్సార్ ఆంజనేయులు, విజయవాడ సీపీ కాంతిరాణా, డిసిపి విశాల్‌గున్నీ కలసి తాడేపల్లిలోకి జగన్ క్యాంపు కార్యాలయానికి వెళ్లారు. అక్కడే జిత్వానీ అరెస్టు అంశంపై చర్చ జరిగినట్లు తెలిసింది. ప్రభుత్వ పరంగా కావలసిన సహకారం అందిస్తామని ధనంజయ, సజ్జల వారికి భరోసా ఇచ్చారంటున్నారు.
ఇక ఆ విషయాన్ని బయటకు వచ్చిన గున్నీ, డీజీపీ రాజేంద్రనాథ్‌రెడ్డికి ఫోన్‌లో వివరించారట. దానికి ఆయన కూడా వెళ్లిరమ్మని ఆదేశించినట్లు, గున్నీ విచారాణాధికారికి చెప్పినట్లు పోలీసు వర్గాల సమాచారం. దీనితో ఈ కేసులో రిటైరైన ఐఏఎస్ అధికారి ధనంజయరెడ్డి, మాజీ డీజీపీ రాజేంద్రనాథ్‌రెడ్డికి నోటీసు ఇవ్వాలని భావిస్తున్నట్లు సమాచారం.

## ఒక హెలికాప్టర్ కూడా దిక్కు లేని
# దీన రాష్ట్రంగా తెలంగాణను మార్చారు





- ఖమ్మంలో వరదల్లో చిక్కుకున్న 9 మందిని కాపాడే నాయకుడే కరువయ్యాడు
- ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఎకరాకు 25వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు
- మరి ఇప్పుడు అధికారంలో మీరే ఉన్నరు
- ఎందుకు నష్టపరిహారాన్ని పది వేలకు కుదించారు?
- ఇది కోతల ప్రభుత్వమే తప్ప చేతల ప్రభుత్వం కాదని తేలిపోయింది
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మాజీ మంత్రి హరీష్ రావు లేఖ

**హైదరాబాద్,మహానాడు:**
వరద బాధితులకు సాయం అందించడంలో ప్రభుత్వ నిర్లక్ష్యం, సాయాన్ని పెంచడంతో పాటు, బాధితులందరికీ తక్షణమే ఆ సాయం అందేలా చూడాలని కోరుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మాజీ మంత్రి హరీష్ రావు లేఖ రాశారు. లేఖ పూర్తిపాఠం ఇదీ..
గౌరవ ముఖ్యమంత్రి గారికి,
ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వరదలు రాష్ట్రాన్ని అతలాకుతలం చేసాయి. ఖమ్మం, భద్రాచలం, మహబూబాబాద్, సూర్యాపేట్, వరంగల్ తో పాటు పలు జిల్లాల్లో వరద ఉధృతి బీభత్సాన్ని సృష్టించింది. కాలనీలు పూర్తిగా వరద నీటితో నిండిపోగా, జనజీవనం స్తంభించిపోయింది. ఎంతో మంది నిరాశ్రయులయ్యారు.
సర్వస్వం కోల్పోయి కట్టుబట్టలతో మిగిలారు. అధికారిక లెక్కల ప్రకారమే, 33 మంది ప్రాణాలు కోల్పోయారు. 5,438 వేల కోట్ల ఆస్తి నష్టం, 4.25 లక్షల ఎకరాల్లో పంట నష్టం సంభవించింది. ఇంకా లెక్కకు రాని మరణాలు ఆస్తి నష్టం, పంట నష్టం చాలా ఉంటుంది. ఇది అత్యంత బాధాకరం. ఇది అందరి మనస్సులను కలిచివేసిన విషాదం.
వరదలు వచ్చిన ప్రాంతాల్లో ఇప్పటికీ ఇంకా బురద నిండిన ఇళ్లు, ఇసుక మేటలు వేసిన పొలాలు, కొట్టుకుపోయిన రోడ్లు కనిపిస్తున్నాయి. ప్రాణాలు కోల్పోయిన విషాదాలు, బాధితుల విలాపాలే కనిపిస్తున్నాయి. ఎవరిని పలుకరించినా హృదయాన్ని కదిలించే కన్నీటి గాథలే వినిపిస్తున్నాయి. కడగండ్ల పాలైన తమకు ప్రభుత్వం వైపు నుంచి కనీస ఓదార్పు కూడా కరువైందని, ఆపద తమను సమయంలో ఆదుకోలేదనే ఆగ్రహం వరద బాధితుల్లో పెల్లుబుకుతున్నది.

### విపత్తు నిర్వహణలో వైఫల్యం

ఇటువంటి విపత్కర పరిస్థితిలో అధికారంలో ఉన్న మీరు మరింత బాధ్యతగా వ్యవహరించాలి. పాలకులు అండగా ఉన్నారనే ధీమాను ప్రజలకు కల్పించాలి. కానీ, ఈ విషయంలో మీ ప్రభుత్వం పూర్తిగా విఫలమైపోయిందని చెప్పడానికి చింతిస్తున్నాను.
వాతావరణ శాఖ ముందే హెచ్చరించినప్పటికీ విపత్తును ఎదుర్కొనే సన్నాహక చర్యలు తీసుకోవడంలో, ప్రజలను అప్రమత్తం చేయడంలో వైఫల్యం, ముంపు ప్రదేశాలను గుర్తించి ప్రజలను ముందుగానే సురక్షిత ప్రాంతాలకు తరలించడంలో వైఫల్యం, వరదల్లో చిక్కుకున్న వారిని రక్షించడంలో వైఫల్యం, బాధితులను గుర్తించడంలో పైఫల్యం, ఓదార్చడంలో వైఫల్యం, సాయం అందించడంలో వైఫల్యం. మొత్తంగా విపత్తు నిర్వహణ, నష్టనివారణ చర్యలు తీసుకోవడంలో పూర్తిగా వైఫల్యం చెందారు.
ఇన్ని రోజుల తర్వాత కూడా వరద మిగిల్చిన బురదను తొలగించే ప్రక్రియ ఇంకా కొనసాగుతున్నదంటే మీ వైఫల్యాన్ని అంచనా వేయొచ్చు. అధికార పార్టీ నుంచి 9 మంది ఎమ్మెల్యేలు ఉన్న ఖమ్మంలో వరదల్లో చిక్కుకున్న 9 మందిని కాపాడే నాయకుడే కరువయ్యాడు. చివరికి ఒక హెలికాప్టర్ కూడా దిక్కు లేని దీన రాష్ట్రంగా తెలంగాణను మార్చారు.
వరదలో చిక్కుకున్న వారిని కాపాడటంలో ఒక జేసీబీ డ్రైవర్ చేయగలిగిన పనిని, యావత్ ప్రభుత్వ యంత్రాంగం చేయలేకపోయిందంటే ఇంతకు మించిన చేతకాని తనం ఉంటుందా? వరద తాకిడికి గురైన ప్రాంతాలను, కాలనీలను సంపూర్ణంగా పర్యటించడానికి మీకు ఓపిక లేక పోయింది. విషాద పర్యటనలో సైతం చిరునవ్వులు చిందిస్తూ చేతులూపుతూ ప్రచార పర్యటన చేసిన విధానం చూసి ప్రజలు విస్తుపోయారని మీకు తెలియచేయడానికి చింతిస్తున్నాను.
వరద బాధితులకు సహాయం చేయడంలో మీ ప్రభుత్వం అన్ని దశల్లో విఫలమైంది. ప్రజల విశ్వాసాన్ని కోల్పోయింది. ఇది కోతల ప్రభుత్వమే తప్ప చేతల ప్రభుత్వం కాదని ఈ సందర్భంగా తేలిపోయింది. అందుకే బాధితుల్లో ఎవరిని పలకరించినా మీ ప్రభుత్వంపై ఆక్రోశం, ఆగ్రహమే కనిపిస్తున్నాయి.

### తూతూ మంత్రంగా ప్రభుత్వ సాయం

విపత్తు వేళ మీ నిర్లక్ష్యానికి తోడుగా, నష్టపరిహారం విషయంలో మీ అసమంజస వైఖరి ప్రజలను మరింత ఆగ్రహానికి, ఆవేదనకు గురి చేస్తున్నది. ముఖ్యమంత్రి తక్షణ సాయం కింద ముందు పదివేల రూపాయల నష్టపరిహారం ఇస్తామన్నారు. ఆ తర్వాత నష్ట స్థాయిని బట్టి తగిన సాయం చేస్తామని చెప్పారు. మంత్రి పొంగులేటి బాధిత కుటుంబాలకు ఇచ్చే సాయాన్నిమరో రూ.6,500 కలిపి మొత్తం 16,500లకు పరిమితం చేశారు.
ఇంట్లో ఉన్న విలువైన వస్తువులు కొట్టుకుపోయి, చెడిపోయి కట్టుబట్టలతో మిగిలిన వారికి 16,500 సహాయం ఏ మూలకు వస్తాయి. ఇండ్లు కూలిన పేద వారికి 18వేల సహాయం చేస్తే ఎలా సరిపోతాయి? ఒక్క ఖమ్మం జిల్లాలోనే 15,096 మంది వరద బాధితులకు 16,500 సహాయం అందించేటందుకు గుర్తిస్తే, రూ. 18వేల సహాయం అందించేటందుకు కేవలం 146 మంది మాత్రమే గుర్తించడంలో మీ ఆంతర్యం ఏమిటి?
రుణమాఫీలో లబ్ధిదారులను కుదించినట్లుగానే, వరద బాధితుల సంఖ్యను కూడా కుదించేందుకు మీరు ప్రయత్నాలు చేయడం సిగ్గుచేటు. ఇంతకన్నా దౌర్భాగ్యం ఇంకోటి ఉండదు. చిన్న చిన్న వ్యాపారస్తులు నిల్వ చేసుకున్న సరుకులు కూడా వరద పాలై పోయి పీకల్లోతు నష్టాల్లో కూరుకుపోయి, జీవితమే అగమ్యగోచరమైన స్థితిని ఎదుర్కొంటున్నారు. వారికి మీరిచ్చే కొద్ది పాటి సాయంతో ఉపశమనం కలగదు.

### పంట మునిగిన వారికి అందని సాయం

పంట మునిగిన వారికి ఒక్క రూపాయి విడుదల చేయలేదు. పంట నష్టం జరిగిన రైతన్నకు ఎకరాకు మీరిచ్చే పదివేల సాయం ఏ మూలకు సరిపోతుంది. రేవంత్ రెడ్డి గారూ.. మీరు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మీ నోటితోనే పంట నష్టానికి ఆర్థిక సాయంగా ఎకరాకు 25వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.
మరి ఇప్పుడు అధికారంలో మీరే ఉన్నరు. ఎందుకు నష్టపరిహారాన్ని పది వేలకు కుదించారు. వరద బాధితులకు చేసే సహాయం దగ్గర కూడా మీరు మాట మార్చడమేనా? ఇది మీ మోసపూరిత వైఖరి కాదా? నామమాత్రంగా సహాయం చేసి చేతులు దులుపుకుందామనుకుంటున్న మీ బాధ్యతారాహిత్యాన్ని చూసి వరద బాధితులు లబోదిబోమంటున్నారు.

### అందని ద్రాక్షగా ప్రభుత్వ సాయం

వరద ప్రభావం తగ్గి 20 రోజులు గడిచినా ప్రభుత్వం ఇస్తానన్న పరిహారం అందక బాధితులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. కొన్ని కుటుంబాలకు సాయం అందని ద్రాక్షగానే మిగిలిపోయింది. సర్వే సమయంలో ఇళ్ల వద్ద బాధితులు లేకపోవడం, బ్యాంకు ఖాతా పుస్తకాలు సమర్పించకపోవడం, ఇళ్లు మునిగిన ఫోటోలు లేకపోవడం, ఇతర సాంకేతిక అంశాలు కారణాలుగా చూపుతూ పరిహారం జమచేయక పోవడం దుర్మార్గమైన చర్య.
తమకు పరిహారం అందించాలని అధికారుల చట్టూ ప్రదక్షిణలు చేస్తున్నా పట్టించుకోకపోవడం దారుణం. అద్దె ఇండ్లలో నివాసం ఉండి, వరద వల్ల నష్టపోయిన వారి వివరాలు నమోదు చేయకపోవడంతో వారు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. వరద వల్ల నష్టపోయిన ప్రతి ఒక్కరికి సాయం అందేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ప్రభుత్వం మీద ఉంది.

### బాధ్యతగా వ్యవహరించండి, సాయం తక్షణం అందించాలి

ఈ విపత్తు వేళనైనా బాధ్యతగా వ్యవహరించండి. మిమ్మల్ని నమ్మి ఓటేసి అధికారంలోకి తెచ్చిన ప్రజల పట్ల జవాబుదారీతనంతో వ్యవహరించండి. బాధితులకు నిజమైన ఉపశమనం కలిగే విధంగా చర్యలు తీసుకోండి. వారు కొత్త జీవితాన్ని ప్రారంభించడానికి వీలుగా సరిపోయే సహాయాన్ని చేయండి. మీడియా మేనేజ్మెంట్ విడనాడి డిజాస్టర్ మేనేజ్మెంట్ మీద దృష్టి కేంద్రీకరించండి.
మృతుల కుటుంబాలకు 25 లక్షలకు తగ్గకుండా సహాయం చేయాలని, ఇండ్లు కూలిపోయి ఇంట్లో సామాన్లు నష్టపోయిన వారికి 2 లక్షల సహాయం అందించాలని, పూర్తిగా ఇళ్లు కొట్టుకుపోయిన వారికి రూ. 10లక్షల సహాయం, పంట నష్టం కింద ఎకరాకు మీరు గతంలో డిమాండ్ చేసినట్లుగానే 25వేల రూపాయల సహాయం అందించాలని, పశువులు నష్టపోయిన వారికి లక్షకు తగ్గకుండా సహాయం చేయాలని, చిన్న వ్యాపారస్తులకు 5లక్షల నష్టపరిహారంతో పాటు వడ్డీ లేకుండా రుణాలు అందించాలని బిఆర్ఎస్ పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నాం.

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || ఆదివారం 22, సెప్టెంబర్ 2024 ||

## ఇది హిందువుల మనోభావాలను దెబ్బతీయడమే

- జంతువుల కొవ్వులను, చేపనూనెలను వినియోగించడం క్షమించరాని నేరం
- లడ్డూ ప్రసాదంలో కల్తీ జరిగిందన్న సమాచారంపై కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి దిగ్భ్రాంతి



హైదరాబాద్,మహానాడు:

కలియుగ ప్రత్యక్ష దైవం, ప్రపంచవ్యాప్తంగా ఉన్న భక్తుల కొంగు బంగారం తిరుమల తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి లడ్డూ ప్రసాదంలో కల్తీ జరిగిందన్న సమాచారం తీవ్ర దిగ్భ్రాంతి కలిగించింది. ఏటా కోట్ల మంది దర్శించుకునే తిరుపతి వెంకన్న లడ్డూ ప్రసాదాన్ని అపవిత్రం చేయడం అనేది ప్రజల విశ్వాసానికి తూట్లు పొడవడమే.

హిందువుల, ముఖ్యంగా శ్రీవారి భక్తుల మనోభావాలను దెబ్బతీయడమే. ఇది క్షమార్హం ఎంత మాత్రం కాదు. కోట్లాది మంది మనోభావాలను దెబ్బతీసిన నేరస్థులకు తగిన శిక్ష పడాలి. ఈ దిశగా పోలీసు యంత్రాంగం, దర్యాప్తు సంస్థలు ముందుకు వెళ్తున్నాయని ఆశిస్తున్నాను.

తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా, దేశవిదేశాల నుంచి నిత్యం లక్షలాది భక్తులు తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకుంటారు. పరమ పవిత్రమైన, ఎంతో ప్రశస్తమైన లడ్డూ ప్రసాదాన్ని సేవిస్తారు. అప్పుడే తమ దైవ దర్శనం పూర్తయిందని భక్తులు భావిస్తారు. ఇంత పవిత్రంగా భావించే ఈ లడ్డూ ప్రసాదంలో జంతువుల కొవ్వులను, చేపనూనెలను వినియోగించడం క్షమించరాని నేరం. ఇలాంటి దురాగతానికి బాధ్యులైన వారందరినీ గుర్తించి, తగిన శిక్ష పడేలా చేయాలి. భవిష్యత్తులోనూ ఇలాంటి ఘటనలేవీ పునరావృతం కాకుండా కఠిన చర్యలు చేపట్టాలి. దీంతో పాటు తిరుపతిలో అన్యమత ప్రచారం, తిరుమల కొండపైకి మద్యం, మాంసాహారాన్ని తీసుకెళ్లడం, టీటీడీలో అవినీతి అక్రమాలు గత కొన్నేళ్లుగా పతాక శీర్షికలవుతున్నాయి.

సనాతన ధర్మాన్ని, హిందూ ధార్మిక విశ్వాసాలను దెబ్బతీసే కుట్ర గతంలో జరిగిన నేపథ్యంలో వీటన్నింటిపై సమగ్ర దర్యాప్తు జరిపించి, బాధ్యులను శిక్షించి, తిరుమల పవిత్రతను కాపాడే, భక్తుల మనోభావాలను పరిరక్షించే దిశగా చర్యలు తీసుకోవాలని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

కోట్లాది భక్తుల మనోభావాలతో ముడిపడిన ఈ అంశాన్ని సంచలనాత్మకంగా మార్చవద్దని రాజకీయ పార్టీలకు, ధార్మిక సంస్థలకు విజ్ఞప్తి చేస్తున్నాను. పదేపదే తిరుమల లడ్డూ ప్రసాదం అపవిత్రమైందన్న వార్తలు భక్తుల నమ్మకం, విశ్వాసం సడలే ప్రమాదం ఉంది. ఈ విషయంలో బాధ్యతతో వ్యవహరించి సంయమనం పాటించాలి. ఎన్నో కష్టనష్టాలకు ఓర్చి నిత్యం వెంకటేశ్వర స్వామిని దర్శించుకునే లక్షలాది భక్తుల విశ్వాసాన్ని నిలబెట్టేందుకు, వారి మనోభావాలను పరిరక్షించేందుకు కృషి చేయాలి.

## ముంపు నష్టం నమోదుకు మరో అవకాశం

- సచివాలయాల్లో నష్ట గణన జాబితాల ప్రదర్శన
- ఆది, సోమవారాల్లో రెండో అవకాశం
- నష్టం, కష్టం కలిగిన ఏ ఒక్కరూ మిగిలిపోకూడదని ప్రభుత్వ నిర్ణయం
- రెవెన్యూ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్.పి. సిసోడియా

విజయవాడ,మహానాడు:

179 సచివాలయాల పరిధిలోని వరద ప్రభావిత ప్రాంతాల్లో నష్ట గణన ప్రక్రియ నిర్వహించడం జరిగిందని, ఆయుతే నష్టపడిన ఏ ఒక్కరూ మిగిలిపోకూడదనే ఉద్దేశంతో వివరాల నమోదుకు రాష్ట్ర ప్రభుత్వం మరో అవకాశం కల్పించినట్లు రెవెన్యూ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్పీ సిసోడియా శనివారం తెలిపారు.



ఆదివారం ఉదయం సచివాలయాల్లో ఎన్యుమరేషన్ జాబితాలను ప్రదర్శించడం జరుగుతుందని ఇంకా ఎవరైనా మిగిలిపోతే ఆయా సచివాలయాలను, ప్రత్యేక అధికారులను సంప్రదించి ఎన్యూమరేషన్ చేయించుకోవాలని సూచించారు.

ఆది, సోమవారాల్లో సచివాలయాల పరిధిలోనే వార్డు ప్రత్యేక అధికారులు, జిల్లా అధికారులు, సచివాలయ సిబ్బంది అందుబాటులో ఉంటారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నియమించిన ప్రత్యేక ఐఏఎస్ అధికారులు కూడా తుది దశ ప్రక్రియను స్వయంగా పర్యవేక్షించనున్నట్లు తెలిపారు.

నష్టం, కష్టం కలిగిన ఏ ఒక్కరూ ఎన్యుమరేట్ కాకుండా మిగిలిపోకూడదనే ఉద్దేశంతోనే ప్రభుత్వం ఈ అవకాశం కల్పించినట్లు సిసోడియా తెలిపారు. సోమవారం సాయంత్రం నాటికి తుది జాబితాలను రూపొందించి పంపించాలని ఇప్పటికే ఆయా వార్డుల ప్రత్యేక అధికారులను ఆదేశించినట్లు వివరించారు. ఈనెల 25వ తేదీన బాధితులకు పరిహారం అందించేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

## మైనార్టీలకు ఇచ్చిన హామీలు గుర్తున్నాయా?

- ముస్లిం హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు షేక్ నాగుల్ మీరా

విజయవాడ,మహానాడు:



టీడీపీ అధికారంలోకి వచ్చిన మూడు నెలల లోపు పలమనేరు మిస్బా, నంద్యాల అబ్దుల్ సలాం కుటుంబ ఆత్మహత్యలకు కారకులైన వారిని కఠినంగా శిక్షిస్తామని ఇచ్చారని, అంతేగాకుండా టీడీపీ అధికారంలోకి వచ్చిన 24 గంటల్లో అక్బర్ భూమిలోకి వెళ్లేలా చేస్తానని యువగళం పాదయాత్రలో అన్నారని, అధికారం వచ్చి 100 రోజులు పూర్తి అయినా వారి కుటుంబాలకు లోకేష్ న్యాయం చేయలేదని ముస్లిం హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు షేక్ నాగుల్ మీరా ఆగ్రహం వ్యక్తం చేశారు.

యువగళం పాదయాత్రలో ముస్లిం మైనార్టీలకు ఇచ్చిన హామీలను గుర్తున్నాయా అని ఈ సందర్భంగా లోకేష్ ను ప్రశ్నించారు. లోకేష్ పాదయాత్రలో స్పెషల్ ఉర్దూ డీఎస్సీ, కర్నూల్ లో ఉర్దూ యూనివర్సిటీ, వక్ఫ్ బోర్డుకు జ్యుడీషియల్ అధికారాలు, ఇస్లామిక్ బ్యాంక్, మసీదుల నిర్వహణకు 5వేల రూపాయలు, MFC ద్వారా సబ్సిడీ రుణాలు ఇలా ఎన్నో హామీలు ఇచ్చారు.

అధికారంలోకి వచ్చి 100 రోజులు అయిన సందర్భంగా ఇది మంచి ప్రభుత్వం అని కార్యక్రమం చేస్తున్నారని, అయితే ఇప్పటివరకు ముస్లిం మైనార్టీలకు ఇచ్చిన ఈఅంత్యక్రియల హామీని నెరవేర్చకుండా, ముస్లిం మైనార్టీలకు ఇది మంచి ప్రభుత్వం ఎలా అవుతుందని నాగుల్ మీరా దుయ్యబట్టారు.

ముస్లిం మైనార్టీలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని లేకుంటే రాష్ట్ర వ్యాప్త ఉద్యమానికి ముస్లిం హక్కుల పరిరక్షణ సమితి శ్రీకారం చుడతామని, కేంద్ర ప్రభుత్వం వన్ నేషన్ వన్ ఎలక్షన్ తీసుకొని వస్తె 2027 మొదట్లో ఎన్నికలు వస్తాయనేది గుర్తుంచుకోవాలని లేకుంటే 2019లో లాగా ప్రతిపక్షంలో కూర్చోవలసి వస్తుందని హితవు పలికారు.



## లడ్డు పేరుతో చంద్రబాబు డైవర్షన్ పాలిటిక్స్

- మాజీ మంత్రి, జిల్లా అధ్యక్షులు ఉషాశ్రీచరణ్



పెనుకొండ,మహానాడు: తన 100 రోజుల అరాచక పాలనను కప్పిపుచ్చుకునేందుకే చంద్రబాబు నాయుడు లడ్డు పేరుతో డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారు. 100 రోజులలోనే ఇది మంచి ప్రభుత్వం కాదు ప్రజలను ముంచే ప్రభుత్వం అని ప్రజలందరికీ అర్థమయింది.

## మీరు సుద్దపూసలయితే సీబీఐ విచారణ కోరండి

- నవ్విపోదురు గాక నాకేంటి సిగ్గు అన్నట్లుంది కాంగ్రెస్ నేతల తీరు
- రాసిచ్చిన స్క్రిప్ట్ ప్రకారం ప్రెస్ మీట్ పెట్టి నన్ను విమర్శించిన కాంగ్రెస్ నేతలకు ట్రిపుల్ ఆర్ మీద కనీస అవగాహన లేదు
- ట్రిపుల్ ఆర్ ప్రతిపాదన ఎవరు చేశారు? ఎప్పుడు చేశారు? కేంద్రం ఎప్పుడు ఒప్పుకుంది? కనీస అవగాహన లేని వారి విమర్శలకు చింతిస్తున్నా
- అలైన్మెంట్ మార్పుపై నేను అడిగిన ప్రశ్నలకు సూటిగా సమాధానాలు చెప్పకుండా అజ్ఞానముతో మాటలు మాట్లాడారు
- మీరు సుద్ద పూసలే అయితే, ట్రిపుల్ ఆర్ అలైన్మెంట్ మార్పులో తప్పులు చేయకపోతే స్వచ్ఛందంగా సిబిఐ విచారణ కోరండి.
- కాంగ్రెస్ నేతలపై ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి ఫైర్

హైదరాబాద్,మహానాడు:

రీజనల్ రింగ్ రోడ్ దక్షిణ భాగం అలైన్మెంట్ మార్పు పై కాంగ్రెస్ భాగోతాన్ని బయట పెట్టగానే కాంగ్రెస్ ఆత్మ రక్షణలో పడి బిఆర్ఎస్ పై పస లేని ఆరోపణలకు దిగిందని మాజి మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ నేతలు ఎంపి మల్లు రవి,అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ చేసిన ఆరోపణలపై ఆయన ఘాటుగా స్పందించారు.

“నవ్విపోదురు గాక నాకేంటి సిగ్గు అన్నట్లుంది కాంగ్రెస్ నేతల తీరు. ట్రిపుల్ ఆర్ అలైన్మెంట్ మార్పు వెనుక అరాచకాలు బయటపెట్టగానే తేలు కుట్టిన దొంగలా అయింది కాంగ్రెస్ పరిస్థితి. రాసిచ్చిన స్క్రిప్ట్ ప్రకారం ప్రెస్ మీట్ పెట్టి నన్ను విమర్శించిన కాంగ్రెస్ నేతలకు ట్రిపుల్ ఆర్ మీద కనీస అవగాహన లేదు.

ట్రిపుల్ ఆర్ ప్రతిపాదన ఎవరు చేశారు.. ఎన్నడు చేశారు..కేంద్రం ఎప్పుడు ఒప్పుకుంది..కనీస అవగాహన లేని వారి విమర్శలకు చింతిస్తున్నాను. అలైన్మెంట్ మార్పు పై నేను అడిగిన ప్రశ్నలకు సూటిగా సమాధానం చెప్పకుండా, అజ్ఞానంతో మాటలు మాట్లాడారు. మా హయాంలో ట్రిపుల్ ఆర్‌పై పది ఏండ్లలో ఎం పని జరగలేదు అని అనడం మీ అవగాహన రహిత్యానికి నిదర్శనం.

ఉత్తర భాగం రీజనల్ రింగ్ రోడ్డు అనుమతులు 2021లో కేసిఆర్ ప్రభుత్వ హయంలోనే వచ్చాయి. కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం పంపిన ప్రతిపాదనలను భారత్ మాల ఫేజ్ 1 లో చేర్చుతూ 2021 మార్చి 5న NHAI అప్రూవల్ ఇచ్చారు. 2021 డిసెంబర్ 6న అలైన్మెంట్ అప్రూవ్ అయింది. ఎలక్షన్ కోడ్ వచ్చింది 2023 అక్టోబర్ లో..అంటే 10 ఏళ్లు కాదు..కేవలం ఒక సంవత్సరం 10నెలల్లో భూ సేకరణ స్టార్ట్ చేసి 76 శాతం 3D పూర్తి చేశాం. పేద ప్రజలకు ఎక్కడ ఎలాంటి చిన్న ఇబ్బంది లేకుండా ల్యాండ్ అక్విజేషన్ ప్రాసెస్ చేసింది గత మా ప్రభుత్వం.

మీ భూములు ఉన్న చోటికి అలైన్మెంట్ మారుస్తున్నారా లేదా ? అమాయక పేద ప్రజలను బెదిరిస్తూ కబ్జా ఒప్పంద రద్దు పత్రాలు రాసుకుంటున్నారా లేదా ? మీ జిల్లాలోని కుందారం భూములను పేద ప్రజల నుండి లాకుంటున్న భూబకాసురుల పక్షాన నిలబడి, కండ్లు ఉండి చూడలేక పేద ప్రజల కడుపు కొడుతోంది మీరు.

రీజనల్ రింగ్ రోడ్డుపై నేను లేవనెత్తిన ప్రశ్నలకు ఒక్కదానికి సమాధానం చెప్పకుండా, ఊకదంపుడు ఉపన్యాసాలు ఇస్తున్నారు. మీ ఊకదంపుడు ఉపన్యాసాలకు,బెదిరింపులకు భయపడేది లేదు. మీరు కాంగ్రెస్ ప్రభుత్వం తప్పు చేయకుంటే ట్రిపుల్ ఆర్ అలైన్మెంట్ మార్పు పై స్వచ్ఛందంగా సిబిఐ విచారణ కోరండి. మీరు సుద్ద పూసలే ఐతే సిబిఐ విచారణ కోరండి. అలైన్మెంట్ మార్పులో మీ బాగోతాలు బిఆర్ఎస్ ఎప్పటికప్పుడు బయట పెడుతూనే ఉంటది.

## టీటీడీ లడ్డూ ఆరోపణలపై బాబు వ్యాఖ్యలు దారుణం

- సీబీఐ లేదా న్యాయవిచారణ చేయాలి
- ముఖ్యమంత్రి స్థాయి వ్యక్తి అలా మాట్లాడడం తగదు
- మండలి విపక్షనేత బొత్స సత్యనారాయణ డిమాండ్

విశాఖపట్నం,మహానాడు:

ఎన్డీఏ సమావేశంలో సీఎం చంద్రబాబు, టీటీడీ లడ్డూను ప్రస్తావించడం, ఆ ప్రసాదం తయారీలో కల్తీ నెయ్యి వాడారని ఆరోపించడంపై శాసనమండలి విపక్ష నేత బొత్స సత్యనారాయణ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. సీఎం స్థాయిలో ఉన్న వ్యక్తి అలా మాట్లాడ్డం దురదృష్టకరమన్న ఆయన, సభ్య సమాజంలో ప్రజలతో ఎన్నుకోబడ్డ ప్రభుత్వాలు.. ప్రజల మనోభావాలతో రాజకీయాలు చేయడం సరి కాదని స్పష్టం చేశారు.

ప్రపంచ వ్యాప్తంగా ఆరాధ్య దైవంగా పూజలందుకుంటున్న శ్రీవారి లడ్డూ ప్రసాదంలో కల్తీ జరిగిందని, నైవేద్యంలో నాణ్యత లేని పదార్థాలు వాడారన్న సీఎం ఆరోపణలు మీడియాలోనూ, సోషల్ మీడియాలోనూ తీవ్ర దుమారాన్ని రేపాయని గుర్తు చేశారు. అధికారంలో ఉన్న వ్యక్తులు ఇలా ఆరోపణ చేసే బదులు, వాటిపై విచారణ చేసి నిజాలు నిగ్గు తేల్చి.. అప్పుడు మాట్లాడితే బాగుండేదని తేల్చి చెప్పారు. అందుకే ఆ ఆరోపణలపై సీబీఐ లేదా న్యాయ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.

చట్టాల్లో లొసుగులు ఆసరాగా చేసుకుని చట్టానికి అతీతంగా ప్రవర్తించినట్లు.. దేవుడితో అలాంటి రాజకీయాలు చేస్తే కచ్చితంగా ఫలితం అనుభవిస్తారని బొత్స హెచ్చరించారు. ఏ మతం, ఏ కులమైనా ప్రతి ఒక్కరికీ మనస్సాక్షి ఉంటుందని, తప్పు చేస్తే కచ్చితంగా శిక్ష తప్పదన్న ఆయన, ఇప్పటికైనా పత్రికలు, పార్టీలు ఈ వివాదానికి ముగింపు పలకాలని విజ్ఞప్తి చేశారు.

ప్రసాదాలకు వాడే పదార్థాల నాణ్యతను పరీక్షించిన తర్వాత, అవి ప్రమాణాలకు అనుగుణంగా ఉంటేనే అనుమతించడం లేకపోతే తిరస్కరించడం టీటీడీ ఆనవాయితీ అని మండలి విపక్షనేత గుర్తు చేశారు.

అలా వైయస్సార్సీపీ ప్రభుత్వ హయాంలో 18 ట్యాంకర్లు, అంతకు ముందు చంద్రబాబు హయంలో 14 ట్యాంకర్లను వెనక్కు పంపారని తెలిపారు. సందర్భం లేకుండా ఆ అంశాన్ని ప్రస్తావిస్తూ, ఇంత వివాదం చేస్తూ.. ప్రజల మనోభావాలను ఎందుకు గాయపరుస్తున్నారని ప్రభుత్వాన్ని నిలదీశారు.

తమ 100 రోజుల పాలనలో ఏం చేశామో చెప్పడం లేదా రాష్ట్రాభివృద్ధిపై మాట్లాడకుండా, గత తమ ప్రభుత్వంపై బురద చల్లడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. సూపర్ సిక్స్ హామీల అమలు సంగతి అటుంటి.. కనీసం గతంలో అమలైన అమ్మఒడి, రైతుభరోసా లాంటి ఆన్ గోయింగ్ స్కీమ్స్ అయినా ఇవ్వాలి కదా అని నిలదీశారు. ఎన్నికల హామీలు ఎప్పుడు అమలు చేస్తారో చెప్పాలన్న బొత్స, హామీల డైవర్షన్ కోసం ఇలాంటి నీచ రాజకీయాలు చేయడం సరి కాదన్నారు.

విజయవాడ వరదల్లో ప్రభుత్వ వైఫల్యంతో ప్రాణాలు కోల్పోయిన వారు, ఆకలితో తిండి లేక అలమటించిన వారెంత మందో లెక్కలు చెప్పాలని అడిగితే.. బోట్లతో ప్రకాశం బ్యారేజీని కూల్చే కుట్ర చేశారంటూ డైవర్షన్ పాలిటిక్స్ చేయడం శోచనీయమని మండలి విపక్షనేత అన్నారు. ఆ బోట్లు వరదలో ఎలా కొట్టుకొచ్చాయో మీ మనస్సాక్షికి తెలియదా? అని ప్రభుత్వాన్ని నిలదీసిన బొత్స.. కొండపై కొలువున్న కనకదుర్గమ్మకు అన్ని వాస్తవాలు తెలుసన్నారు.

35 ఏళ్ల రాజకీయ జీవితంలో వరదల్లో ప్రజలు చనిపోయిన సందర్భాలు చూశాను కానీ.. ఇలా ప్రభుత్వ అసమర్థత వల్ల మూడు రోజుల పాటు నీటిలో ఉండిపోయి తాగు నీళ్ళు, తిండి లేక ఇంత మంది చనిపోయిన పరిస్థితులెక్కడా చూడలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అదీ రాష్ట్రం నడిబొడ్డున జరగడం మరింత శోచనీయమని తేల్చి చెప్పారు.

టీటీడీ లడ్డూ తయారీలో కల్తీ నెయ్యికి అవకాశం లేదన్న మాజీ సీఎస్ ఐవైఆర్ కృష్ణారావు మాటలతో ఏకీభవిస్తున్నట్లు బొత్స వెల్లడించారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే తక్షణమే విచారణ చేసి నిజాలు నిగ్గు తేల్చాలని.. కల్తీ జరిగినట్లు విచారణలో తేలితే నిందితులను శిక్షించాలన్నారు. లేని పక్షంలో సీఎం చంద్రబాబు రాష్ట్ర ప్రజలకు క్షమాపణ చెప్పాలని మండలి విపక్షనేత డిమాండ్ చేశారు.

## కక్ష తీర్చుకోవడం కోసమే జగన్‌పై ఆరోపణలు

- టీటీడీ లడ్డూపై చంద్రబాబు ఆరోపణలు దుర్మార్గం
- ఎన్డీ డీబీ నివేదికపై రెండు నెలలు ఎందుకు ఆగారు?
- టీటీడీలో కాకుండా టీడీపీ ఆఫీస్‌లో ఎలా రిలీజ్ చేస్తారు?
- జగన్ ప్రశ్నలన్నింటికీ మీరు సమాధానం చెప్పాలి
- మా నాయకుడి సవాల్‌ను మీరు స్వీకరిస్తున్నారా?
- చంద్రబాబు, లోకేష్ ఫ్యామిలీ ప్రమాణానికి సిద్ధమా?
- మాజీ మంత్రి అంబటి రాంబాబు



గుంటూరు,మహానాడు:

తిరుమల శ్రీ వెంకటేశ్వరస్వామి వారి లడ్డూ ప్రసాదం తయారు చేసే నెయ్యిలో పశువుల కొవ్వు కలిపారంటూ సీఎం చంద్రబాబు చేసిన వ్యాఖ్యలు దుర్మార్గమని మాజీ మంత్రి అంబటి రాంబాబు ధ్వజమెత్తారు. జగన్‌పై కక్ష తీర్చుకోవడానికే చంద్రబాబు ఈ ఆరోపణలు చేస్తున్నారని ఆయన ఆక్షేపించారు.

నాణ్యత పరీక్ష కోసం ల్యాబ్‌కు పంపించిన నెయ్యి ట్యాంకర్లు వచ్చింది ఈ ప్రభుత్వ హయాంలోనే అని మాజీ మంత్రి గుర్తు చేశారు. తిరుమల శ్రీవారి ఆలయానికి నెయ్యితో సహా వచ్చే అన్ని ఆహార పదార్థాలను పక్కాగా నాణ్యతా పరీక్షలు చేశాకే, అనుమతిస్తారని.. లేకపోతే నెయ్యి ట్యాంకర్లను కూడా తిప్పి పంపిస్తారని తెలిపారు. అలా వెనక్కి పంపిన ట్యాంకర్ల నెయ్యిని ప్రసాదం తయారీలో వినియోగించారని ఎలా ఆరోపిస్తున్నారని ప్రశ్నించారు. నెయ్యిలో కల్తీకి తావు లేకపోయినా, అదేపనిగా తమను నిందిస్తున్నారని అన్నారు.

శ్రీవారి ప్రసాదమైన లడ్డూ తయారీ కోసం సరఫరా చేసిన నెయ్యిలో పశువుల కొవ్వు, చేప నూనె వంటివి కలిపి ఉండొచ్చని గుజరాత్‌కు చెందిన ఎన్డీడీబీ (నేషనల్ డెయిరీ డెవలప్‌మెంట్ బోర్డ్) రెండు నెలల క్రితం రిపోర్ట్ ఇస్తే, ఇప్పుడు దాన్ని బయటపెట్టి రాద్ధాంతం చేస్తున్నారని ఆక్షేపించారు. సమగ్ర విచారణ జరిపించి, నిజాలు నిగ్గు తేల్చాక మాట్లాడాల్సిన సీఎం స్థాయి వ్యక్తి, దురుద్దేశంతో పచ్చి అబద్ధాలు చెబుతూ, ఆరోపణలు చేస్తున్నారని తెలిపారు.

లడ్డూ తయారీలో నిజంగా కల్తీ నెయ్యి వాడారని సమగ్ర విచారణ తర్వాత తేలితే, బాధ్యులపై చర్య తీసుకోవచ్చన్న అంబటి, ఆ పని చేయకుండా అదేపనిగా గత తమ ప్రభుత్వాన్ని నిందించడం ఎంత వరకు సబబని నిలదీశారు. నిజానికి తమ నివేదికలో కచ్చితత్వం లోపించే అవకాశం ఉందని ఎన్డీడీబీ స్పష్టంగా పేర్కొన్న విషయాన్ని ఆయన ప్రస్తావించారు. ఏదేమైనా టీటీడీ లడ్డూపై చంద్రబాబు ఆరోపణలు దుర్మార్గమన్న అంబటి రాంబాబు, కోట్లాది భక్తుల మనోభావాలు ఆయన దెబ్బ తీశా రని, అందుకు ఆయన ప్రతిఫలం అనుభవించక తప్పదని హెచ్చరించారు.

అయినా ఎన్డీడీబీ నివేదికను టీడీపీ ఆఫీస్‌లో ఎలా రిలీజ్ చేస్తారని నిలదీశారు. వాటన్నింటిపై జగన్ ప్రశ్నలకు టీడీపీ పెద్దలు సమాధానం చెప్పాలన్న ఆయన.. వైయస్సార్‌సీపీ నేత సవాల్‌ను.. చంద్రబాబు, లోకేష్ స్వీకరిస్తారా? కుటుంబంతో సహా ప్రమాణం చేస్తారా? అని సూటిగా ప్రశ్నించారు.

## జనసేనలోకి వైసీపీ మాజీ మంత్రి, మాజీ ఎమ్మెల్యేలు, నాయకులు

- 26న ముహూర్తం

ప్రకాశం, మహానాడు:

జనసేన పార్టీలో చేరేందుకు వైసీపీ మాజీ మంత్రి, మాజీ ఎమ్మెల్యేలు, కార్పొరేటర్లు సన్నద్ధమయ్యారు. ప్రకాశం జిల్లాకు చెందిన సీనియర్ వైసీపీ నేత, మాజీ మంత్రి బాలినేని శ్రీనివాస రెడ్డి, పొన్నూరు మాజీ ఎమ్మెల్యే కిలారి రోశయ్య, జగ్గయ్యపేట మాజీ ఎమ్మెల్యే సామినేని ఉదయభాను జనసేనలో చేరనున్నారు. ఈ నెల 26వ తేదీన మంగళగిరిలో నిర్వహించే కార్యక్రమంలో వీరు జనసేనలో చేరుతారు. ఇప్పటికే వీరు ముగ్గురూ వేర్వేరుగా పవన్ కల్యాణ్ తో సమావేశ మయ్యారు. పార్టీలో చేరికపై చర్చించారు.

అదే రోజు విజయనగరం జిల్లాకు చెందిన వైసీపీ నేతలు అవనపు విక్రమ్, డా.అవనపు భావన జనసేనలో చేరతారు. వైసీపీ యూత్ జోనల్ ఇంఛార్జ్‌గా అవనపు విక్రమ్ ఉన్నారు. డాక్టర్ భావన విజయనగరం, పార్వతీపురం జిల్లాల డి.సి.ఎం.ఎస్. చైర్ పర్సన్ గా ఉన్నారు. వైసీపీ రాష్ట్ర కార్యదర్శి, ప్రకాశం జిల్లాకు చెందిన డాక్టర్ యాదాల అశోక్ బాబు, నాగులుప్పలపాడు జడ్.పి.టి.సి. డాక్టర్ యాదాల రత్నభారతి పార్టీలో చేరనున్నారు. విజయవాడ, గుంటూరు, తిరుపతి నగర పాలక సంస్థల నుంచి పలువురు కార్పొరేటర్లు జనసేన కండువా వేసుకొంటారు. శనివారం మధ్యాహ్నం మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో పవన్ కల్యాణ్ తో కిలారి రోశయ్య, కంది రవిశంకర్ సమావేశమయ్యారు. ఆనంతరం సామినేని ఉదయభాను భేటీ అయ్యారు.




## వరద బాధితులకు అందించిన సహాయం అపూర్వం

- ఉపాధ్యాయ ఎమ్మెల్సీ టీ.కల్పలతా రెడ్డి

కే.కొత్తపాలెం, మహానాడు:

నియోజకవర్గ విద్యా కుటుంబం వరద బాధితులకు అందించిన సహాయం అపూర్వమని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ టీ.కల్పలతారెడ్డి అన్నారు. ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ పిలుపు మేరకు నియోజకవర్గ విద్యా కుటుంబం సమీకరించిన రూ. 29,78,185లతో 2,600 వరద బాధిత కుటుంబాలకు వంటపాత్రలు, కుక్కర్ల పంపిణీ కార్యక్రమం పురస్కరించుకొని శనివారం రాత్రి మోపిదేవి మండలం కే.కొత్తపాలెంలో 360 వరద బాధిత కుటుంబాలకు వంట పాత్రలు, కుక్కర్లను ఎమ్మెల్సీ కల్పలతారెడ్డి, ఎమ్మెల్యే బుద్ధ ప్రసాద్ అతిధులుగా విచ్చేసి అందచేశారు. ఈ సందర్భంగా వరద బాధితుల కోసం రూ.మూడు లక్షలు సేకరించి ఇచ్చిన ఎస్.వీ.ఎల్ క్రాంతి విద్యాసంస్థల చైర్మన్ దుట్టా ఉమామహేశ్వరరావును సత్కరించారు.

జనం గుండె చప్పుడు
# మహానాడు
6
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || ఆదివారం 22, సెప్టెంబర్ 2024 ||

## ప్రైవేటు, కార్పొరేట్ హాస్పిటల్స్‌లో నిత్యం తనిఖీలు

- ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజ నర్సింహా

హైదరాబాద్,మహానాడు: ప్రభుత్వం నియమించిన టాస్క్‌ఫోర్స్ కమిటీలు నిరంతరం అప్రమత్తంగా ఉంటూ ప్రైవేటు, కార్పొరేట్ హాస్పిటల్స్‌లో నిత్యం తనిఖీలు జరపాలని ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజ నర్సింహా సంబంధిత అధికారులను ఆదేశించారు. తనిఖీల వివరాలను ప్రతి నెలా తనకు నివేదిక రూపంలో అందించాలని సూచించారు. ఫుడ్ సెక్యూరిటీ అధికారులు ప్రభుత్వ, ప్రైవేటు హాస్పిటళ్లలోని డైట్ క్యాంటీన్లను తనిఖీ చేయాలని మంత్రి ఆదేశించారు. ఆరోగ్యశాఖలోని అన్ని విభాగాల హెచ్‌వోడీలు నెలకు కనీసం రెండుసార్లు జిల్లాల్లోని హాస్పిటల్స్‌ను విజిట్ చేయాలని మంత్రి సూచించారు. హాస్పిటల్ హెచ్‌ఆర్, అటెండెన్స్, ఎక్విప్‌మెంట్, మెడిసిన్, సానిటేషన్, డైట్ ఇతర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. ఈ మేరకు మంత్రి శనివారం సెక్రటేరియట్‌లోని తన చాంబర్‌లో



అధికారులతో సమావేశం నిర్వహించారు. హెల్త్ సెక్రటరీ క్రిస్టినా జడ్ చొంగ్తూ, మెడికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ వాణి, తెలంగాణ వైద్య విధాన పరిషత్ కమిషనర్ అజయ్‌కుమార్, పబ్లిక్ హెల్త్ డైరెక్టర్ రవిందర్ నాయక్, ఇతర ఉన్నతాధికారులు ఈ సమా వేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ప్రభుత్వ దవాఖాన్లకు వచ్చే పేషెంట్లకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. అన్ని హాస్పిటళ్లలోఓఅవసరమైన మెడిసిన్ అందుబాటులో ఉంచుకోవాలన్నారు.



## సామాన్య ప్రజలు సంతోషపడేలా పని చేయాలి

- రెవెన్యూ వ్యవస్థలో మార్పు రావాలి
- ప్రభుత్వ భూములను పరిరక్షించాలి
- ప్రతి గ్రామానికి రెవెన్యూ అధికారి
- రెవెన్యూ సంఘాల సమావేశంలో రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖమంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

హైదరాబాద్,మహానాడు: ప్రజాపాలనలో ప్రజలు కేంద్ర బిందువుగా తమ ప్రభుత్వ నిర్ణయాలు, ఆలోచనలు ఉంటాయని వాటిని దృష్టిలో పెట్టుకుని సామాన్య ప్రజలు సంతోషపడేలా రెవెన్యూ శాఖలోని అధికారులు, సిబ్బంది సమిష్టిగా చిత్తశుద్ధితో పని చేయాలని రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. రెవెన్యూ శాఖలోని ఐదు సంఘాలతో శనివారం నాడు సచివాలయంలో మంత్రి సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ "మీ పని తీరు మరింత మెరుగు పడాలి. గతంలో పని చేసిన విధానం వేరు, ఇప్పుడు వేరు. ఏమైనా ఉంటే పాత వాసనలు పక్కకు పెట్టండి. నిజాయితీ, నిబద్ధతతో పారదర్శకంగా పనిచేయండి.

రెవెన్యూ యంత్రాంగం పాజిటివ్ దృక్పథంతో పని చేస్తూ ప్రజల్లో ఒక నమ్మకాన్ని కల్పించాలి, ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలి. మాది ఎంప్లాయిస్ ఫ్రెండ్లీ ప్రభుత్వం. ఎవరిమీద వ్యక్తిగత కోపాలు లేవు. మా తపన అంతా ఈ పేద ప్రజానీకానికి మేలు చేయాలన్నదే. రాబోయే రోజుల్లో రెవెన్యూ వ్యవస్థలో స్పష్టమైన మార్పు కనిపించాలి.

ప్రభుత్వానికి రావలసిన ప్రతి రూపాయి రావాల్సిందే, ప్రతి అంగుళం రావాల్సిందే, గజం భూమి కూడా కబ్జాకు గురి కావొద్దు. ప్రభుత్వ భూములను కాపాడే విషయంలో ఏ మాత్రం రాజీ పడకుండా న్యాయపరంగా గట్టిగా వ్యవహరించాలి. ఈ విషయంలో సరైన సూచనలు, సలహాలు ఇవ్వడానికి వీలుగా సచివాలయంలోని రెవెన్యూ ముఖ్య కార్యదర్శి కార్యాలయంలో ప్రత్యేకంగా లీగల్ సెల్ ను ఏర్పాటు చేస్తాం.

గత ప్రభుత్వం తగిన ప్రత్యామ్నాయాలు సూచించకుండా వీఆర్ఓ, వీఏఓ వ్యవస్థను రద్దు చేయడం వల్ల, గ్రామీణ ప్రాంతాలలో రెవెన్యూ వ్యవస్థ లేకుండా పోయిందని, ప్రతి గ్రామానికి ఒక రెవెన్యూ అధికారి ఉండేలా రెవెన్యూ వ్యవస్థను పునరుద్ధరిస్తాం.

## ఆదర్శవంతమైన నియోజకవర్గంగా నూజివీడు

- సమాచార శాఖా మంత్రి కొలుసు పార్థసారథి
- నూజివీడులో 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి పార్థసారథి

నూజివీడు,మహానాడు: నూజివీడు నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖా మంత్రి కొలుసు పార్థసారథి చెప్పారు. నూజివీడులోని ఎం.ఆర్. అప్పారావు కాలనీలో త్రాగునీటి పైపులైన్ల నిర్మాణానికి శనివారం మంత్రి పార్థసారథి శంఖుస్థాపన చేశారు.

ఎన్.డి.ఏ. కూటమి వంద రోజుల పండుగ కార్యక్రమంలో భాగంగా 'ఇది మంచి ప్రభుత్వం' కార్య క్రమంపై ముద్రించిన స్టిక్కర్ ను ప్రజల ఇళ్లకు వెళ్లి అంటించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం గత 100 రోజులల్లో చేపట్టిన అభివృద్ధి పనులను తెలియజేసి, వారి సమస్యలను మంత్రి అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మంత్రి పార్థసారథి మాట్లాడుతూ నూజివీడు నియోజకవర్గ అభివృద్ధికి పెద్దపాలేరును అవుతానని ఎన్నికలకు ముందు మీకు ఇచ్చిన మాటకు ఇప్పటికీ కట్టుబడి ఉన్నానని, నూజివీడు నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి,



రాష్ట్రానికే మోడల్ నియోజకవర్గంగా నిలబెడతాన న్నారు. నూజివీడు పట్టణం అంతా ఒకేవిధమైన డ్రైనేజ్ వ్యవస్థ ఏర్పాటుచేస్తామన్నారు.

ఈ మేరకు టెండర్లు పిలిచామని, నెలరోజుల్లోగా పనులు ప్రారంభిస్తామన్నారు. నూజివీడులో ఎం.ఆర్. అప్పారావు కాలనీ అతిపెద్ద కాలనీ అని, కాలనీ అభివృద్ధికి అవసరమైన త్రాగునీరు, విద్యుత్, డ్రైనేజ్, వీధి దీపాలు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామన్నారు. కాలనీలో త్రాగునీటి సమస్యకు త్వరలోనే శాశ్వత పరిష్కార చర్యలు తీసుకుంటామన్నారు. ఎం.ఆర్. అప్పారావు కాలనీలోని 24 రోడ్లలో 10 రోడ్లలో పైపులైన్ల ఏర్పాటుకు మంజూరు చేయడం జరిగిందని, మిగిలిన రోడ్లలో కూడా పైపులైన్లు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని మంత్రి చెప్పారు.

కాలనీ ప్రజలకు రవాణా సౌకర్యం కల్పిస్తామని, ఆర్.టి.సి. బస్ సర్వీస్ ఏర్పాటుచేస్తామని, ప్రజలు వినియోగించుకోవా లన్నారు. కాలనీలో ఆసుపత్రి నిర్మాణ పనులు నెలలోగా పూర్తి చేసి వినియోగంలోనికి తీసుకురావాలని అధికారు లను మంత్రి ఆదేశించారు.

కార్యక్రమంలో మునిసిపల్ కమీషనర్ రామిశెట్టి త్రివేణి దుర్గ, మునిసిపల్ కమీషనర్ ఆర్. వెంకట్రామిరెడ్డి, డీఈ లక్ష్మీనారాయణ, ప్రముఖులు బర్మా ఫణిబాబు, కాపా శ్రీనివాసరావు, తలపంటి రాజశేఖర్, చెరుకూరి దుర్గా ప్రసాద్, మున్సిపల్ అధికారులు, పలువురు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూజివీడు పట్టణంలోని స్వయం సహాయక సంఘాల మహిళలకు వరద బాధితుల సహా యార్థం ముఖ్యమంత్రి సహాయ నిధికి 25 వేల రూపాయల చెక్కును మంత్రి పార్థసారధికి అందించారు. ఈ సందర్భంగా విపత్తు సమయంలో మానవత్వంతో స్పందించి విరాళం అందజేసిన మహిళలను మంత్రి అభి నందించారు.

## ప్రజలు మెచ్చిన కూటమి ప్రభుత్వం

- వంద రోజుల్లో అభివృద్ధి పథంలో నడిపిన ఘనత కూటమిదే
- కమీషన్ల కోసమే వైసీపీ నేతలు టీటీడీ లడ్డూ నాణ్యతలో రాజీపడ్డారు
- రూ 1 కోటి 72 లక్షలతో అభివృద్ధి పనులకు భూమి పూజచేసినమంత్రి సవిత

పెనుకొండ,మహానాడు: వంద రోజుల కూటమి ప్రభుత్వం ఇటు రాష్ట్రాన్ని, పెనుకొండ నియోజకవర్గ అభివృద్ధి పథంలో నడిపించిన ఘనత కూటమి ప్రభుత్వంకే దక్కుతుందని, మంత్రి సవిత అన్నారు శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం సోమందేపల్లి మండలంలో ఇది మంచి ప్రభుత్వం అనే కార్యక్రమంలో భాగంగా గుడిపల్లి గ్రామంలో 20 లక్షల రూపాయల నిధులతో సి సి రోడ్డు నిర్మాణంకు భూమి పూజ చేశారు.

అనంతరం సోమందేపల్లి మండలంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణంకు 32లక్షల నిధులతో భూమి పూజ చేసిన మంత్రి సవిత .అనంతరం గుడ్డం నాగేపల్లి నుండి సబ్ స్టేషన్ వరకు బీటీ రోడ్డు నిర్మాణంకై 1 కోటి 20 లక్షల రూపాయలతో భూమి పూజ చేసిన మంత్రి సవితమ్మ గారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ 100 రోజుల్లో పెనుకొండ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడుపుతున్నామని ఎన్నికల్లో ఇచ్చిన హామీల భాగంగా అభివృద్ధి పనులకు భూమి పూజ చేయడం జరిగిందన్నారు.

ఆర్థికంగా ఎన్నో సవాళ్లు, ఇబ్బందులు ఎదుర్కొంటూ




ప్రజలందరికీ ప్రభుత్వ పథకాల లబ్దిని వేకూర్చడమే ప్రధాన లక్ష్యంగా పనిచేస్తుందన్నారు. ఇది ప్రజల ప్రభుత్వమని ప్రజలందరికీ న్యాయం చేస్తూ ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేసుకునేందుకు వందరోజుల పండుగను ప్రజల మధ్య జరుపుకుంటున్నామన్నారు.

ఇందులో భాగంగానే మే నెలలో పెంచిన పెన్షన్ మొత్తాన్ని బకాయిలతో కలిపి మొదటి నెల ప్రతి ఇంటికి వెళ్లి 7వేల రూపాయల పెన్షన్ ను అందజేశామన్నారు. ఇది మాటల ప్రభుత్వం కాదని చేతల ప్రభుత్వమని పేద ప్రజల అభ్యున్నతి కోసం అహర్నిశలు కృషి చేస్తోందన్నారు. నిరుద్యోగ యువత భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని మెగా డీఎస్సీ ద్వారా 16,437 మందికి పోస్టుల భర్తీకి ప్రణాళిక సిద్ధం చేస్తున్నామన్నారు.

పేదప్రజల కడుపు నింపడానికి అన్న క్యాటీన్లను పునరుద్ధరించామన్నారు పట్టాదారు పాసుపుస్తకాలు, సర్వే రాళ్లపై గత ప్రభుత్వ నాయకుల ఫోటోలను తొలగించి ప్రజల ఆస్తుల భద్రతకు భరోసా కల్పిస్తూ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేశామని మంత్రి సవిత వివరించారు.

### కమీషన్ల కోసమే వైసీపీ నేతలు లడ్డూ నాణ్యతలో రాజీపడ్డారు

టీటీడీ లడ్డులో జంతువుల కొవ్వు ఉపయోగించి, భక్తుల మనోభావాలు దెబ్బతీశారు పరమ పవిత్రమైన తిరుమలలో ఇంతటి ఘోర అపచారానికి పాల్పడిన నీచులపై కఠిన చర్యలు తీసుకుంటామని,ప్రజల మనోభావాలతో ఎవరూ చెలగాటం ఆడవద్దు. కూటమి ప్రభుత్వం వచ్చాక టీటీడీ లో ప్రక్షాళన చేస్తున్నామని,. ప్రజల మనోభావాలు గౌరవించకుండా ఆలయ పవిత్రత దెబ్బతీశారని మంత్రి సవిత తెలియ చేశారు. ఈ కార్యక్రమం తెలుగుదేశం, జనసేన, బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు అధికారులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బందరు భవిష్యత్తుకు నాదీ భరోసా

- గత పాలకులు నిధులివ్వకుండా అభివృద్ధిని దెబ్బతీశారు
- సమస్యల్లేని నియోజకవర్గంగా మచిలీపట్నాన్ని నిలుపుతా
- గ్రామ గ్రామానా అభివృద్ధి.. గడపగడపనా సంక్షేమం అందిస్తాం
- ఏడాదిలో బందరు పోర్టును పూర్తి చేసి చూపిస్తాం
- భారత్ పెట్రోలియం రిఫైనరీతో బందరు చరిత్రను తిరగరాస్తా
- ప్రతి ఇంట్లోనూ ఒక వ్యాపార వేత్త ఉండేలా అభివృద్ధి
- ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో మంత్రి కొల్లు రవీంద్ర

మచిలీపట్నం,మహానాడు: గ్రామగ్రామానాస్పష్టమైన అభివృద్ధి కార్యక్రమాలు, గడపగడపనా మెరుగైన సంక్షేమ పథకాలు అందించి నియోజకవర్గాన్ని అభివృద్ధికి రోల్ మోడల్‌గా తీర్చిదిద్దుతానని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. మచిలీపట్నం పరిధిలోని 50వ డివిజన్, 24వ డివిజన్ల పరిధిలో నిర్వహించిన 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమంలో పాల్గొన్నారు. మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ.. గత ప్రభుత్వ హయాంలో ఇళ్ల నిర్మాణాల పేరుతో పేదల్ని దోచుకున్నారు. తాగునీరు, విద్యుత్ కనెక్షన్, మరుగు కాల్వలు కూడా లేకుండా పేదల్ని దగా చేశారు. మరో వైపు ఇల్లు మంజూరు చేయాలంటే



లంచాలు డిమాండ్ చేసి పేదల్ని రోడ్డున పడేశారు. ఐదేళ్ల పాలనలో ప్రజలు రోడ్డెక్కాలన్నా భయమే, ప్రశ్నించా లన్నా భయమే అన్నట్లు సాగింది.

వారి భయాలను, సమస్యల్ని నివృత్తి చేస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమానికి శ్రీకారం చుట్టాం. ఐదేళ్లుగా రాష్ట్రానికి ఆదాయం లేదు. పెట్టుబడులు లేవు. ఉన్న పరిశ్రమల్ని తరిమేసి పైశాచిక ఆనందం పొందారు. అలాంటి సమస్యల నుండి రాష్ట్రాన్ని బయటకు తీసుకొచ్చి అభివృద్ధి పథంలో నడిపించడమే లక్ష్యంగా అడుగులు వేస్తున్నాం.

మంచి ప్రభుత్వం రావాలని ప్రజలంతా కోరుకున్నారు. 94 శాతం సీట్లతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకున్నారు. వంద రోజుల్లో చేసిన మంచిని ప్రజలకు తెలియజేయడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం చేపట్టాం. త్వరలోనే దీపం పథకం ద్వారా ఉచిత గ్యాస్ సిలిండర్లను అందిస్తాం.

గతంలో దీపం పథకంకింద గ్యాస్ కనెక్షన్లు అందించిన ఘనత చంద్రబాబుదే. ఇప్పుడు మళ్లీ దీపం పథకం కింద దీపావళి నుండి ప్రతి ఇంటికీ ఉచితంగా మూడుగ్యాస్ సిలిండర్లు అందించబోతున్నాం.



## బీఆర్ఎస్ బీసీ ప్రముఖులతో ఎంపీ వద్దిరాజు భేటీ

హైదరాబాద్,మహానాడు: తెలంగాణ భవన్‌లో శనివారం భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్)కి చెందిన బీసీ ప్రముఖుల సమావేశం జరిగింది. బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర బీసీ ప్రముఖులతో సమావేశమయ్యారు. ఈ సమావేశానికి రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, శాసనమండలి డిప్యూటీ ఛైర్మన్ డాక్టర్ బండా ప్రకాష్ ముదిరాజ్,ప్రతిపక్ష నాయకుడు సిరికొండ మధుసూదనాచారి,మాజీ మంత్రి వీ.శ్రీనివాస్ గౌడ్,మాజీ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్, ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్,మాజీ ఎమ్మెల్యేలు జాజాల సురేందర్, నోముల భగత్,బొల్లం మల్లయ్య యాదవ్,బీఆర్ఎస్ నాయకులు డాక్టర్ దాసోజు శ్రావణ్ కుమార్, జూలూరు గౌరీశంకర్, డాక్టర్ చిరుమళ్ల రాకేష్, ఆంజనేయులు గౌడ్,గెల్లు శ్రీనివాస్ యాదవ్,ఉపేంద్రాచారి, దూదిమెట్ల బాలరాజ్ యాదవ్, ఆలకుంట హరి, గోసుల శ్రీనివాస్ యాదవ్ తదితరులు హాజరయ్యారు. అంతకుముందు ఎంపీ వద్దిరాజు శాసనమండలిలో ప్రతిపక్ష నాయకుడు సిరికొండ,మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, ఎమ్మెల్సీ డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డిలతో కలిసి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ.రామారావుతో సమావేశమై సమకాలీన రాజకీయాలపై చర్చించారు.

## గుంటూరు వైసీపీలో ముసలం!

- భారీగా కార్పొరేటర్ల రాజీనామాలు

గుంటూరు, మహానాడు: నగరంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో ముసలం మొదలైంది. ఆ పార్టీకి చెందిన కార్పొరేటర్లు ఒకరితర్వాత ఒకరు ఆ పార్టీకి రాజీనామాలు సమర్పిస్తున్నారు. దీంతో అక్కడి నాయకులు దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు. ఒక్కసారిగా ఈ రాజీనామాలతో నగరంలో రాజకీయ ఉత్కంఠ ఏర్పడింది. నేడు ఆదివారం ఉదయం ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కల్యాణ్ సమక్షంలో కార్పొరేటర్లు జనసేన పార్టీ లో చేరనున్నారు.

రాజీనామాలు చేసిన వారిలో నిమ్మల వెంకట రమణ, సంకూరి శ్రీనివాసరావు, యిర్రి ధనలక్ష్మి, అయిశెట్టి కనకదుర్గ, కో-ఆప్షన్ సభ్యరాలు మహమ్మద్ సాజిద భాను తదితరులు ఉన్నారు. మరికొందరు ఇదే బాటలో జనసేన తీర్థం పుచ్చుకోనున్నారని సమాచారం.

## ప్రజల మనోభావాలను దెబ్బతీసిన వైసీపీ

- డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి ఆవేదన

దర్శి, మహానాడు: ప్రజల మనోభావాలతో వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి ఆటలాడారని దర్శి నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి మండిపడ్డారు. తిరుమల లడ్డును అప్పటి వైసీపీ ప్రభుత్వం కల్తీ చేయడంపై లక్ష్మి ఆగ్రహం వ్యక్తం చేస్తూ శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఏ ప్రభుత్వాలు అధికారంలో ఉన్న కూడా ప్రజల మనోభావాలను కాపాడి వారి సంప్రదాయాలను గౌరవించాలని వీటికి భిన్నంగా ఎవరైనా ప్రవర్తిస్తే భగవంతుని ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. కలియుగ ప్రత్యక్ష దైవమైన శ్రీ వెంకటేశ్వర స్వామి పవిత్రతను దెబ్బతీసే విధంగా అధికారంలో ఉన్నప్పుడు జగన్ రెడ్డి ప్రయత్నిస్తూనే ఉన్నారని ఆరోపించారు.

ముఖ్యమంత్రి హోదాలో తిరుమలకి వెళ్ళినప్పుడు జగన్ రెడ్డి టీటీడీ డిక్లరేషన్ అడిగితే ఇవ్వకుండా హిందూ మనోభావాలను దెబ్బతీశారని, అన్యమతస్థులుగా ఉన్న వై.వి సుబ్బారెడ్డి, భూమాన కరుణాకర్ రెడ్డిని టిటిడి చైర్మన్ లుగా నియమించారని, అప్పటి చైర్మన్‌గా ఉన్న వై.వి సుబ్బారెడ్డి భార్య జగన్ రెడ్డి రక్షక గోవిందా



అంటూ, వెంకటేశ్వర స్వామిని కించపరిచే విధంగా నినాదాలు చేసిన విషయం ప్రజల ఎవరు మర్చిపోలేదని ఈ సందర్భంగా గుర్తు చేశారు. తిరుమలకు ముఖ్యమంత్రి హోదాలో సతిసమేతంగా వెళ్లారని, కానీ జగన్ రెడ్డి ఎప్పుడైనా భార్య భారతి రెడ్డితో కలిసి శ్రీవారిని దర్శించుకున్నారా? పట్టు వస్త్రాలైన దంపతులుగా సమర్పించారా? అని గొట్టిపాటి లక్ష్మి ప్రశ్నించారు.

## కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీని బర్తరఫ్ చేయాలి

### రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (అంబేద్కర్) రాష్ట్ర అధ్యక్షులు పిట్టా వరప్రసాద్ డిమాండ్

కాకినాడ 21 సెప్టెంబర్,మహానాడు: కాకినాడ రంగరాయ వైద్య కళాశాల హెచ్ ఓ డి మరియు వైస్ ప్రిన్సిపల్ ఉమామహేశ్వరరావు పై పంతం నానాజీ, ఒరేయ్ లంజా కొడకా, నిన్ను చంపేస్తాను రా అని తిట్టి కొట్టి మాస్క్ లాగివేసి, అతని అనుచరులు దౌర్జన్యం చేసి కొడుతుంటే చోద్యం చూసిన కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు మరియు అటెంప్ట్ టూ మర్డర్ కేసు నమోదు చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం అతని ని ఎమ్మెల్యే పదవి నుంచి భర్తరఫ్ చేయాలని




ఆ విధంగా చేయకపోతే రాష్ట్రవ్యాప్త ఉద్యమానికి శ్రీకారం చుడతామని పిట్టా వరప్రసాద్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## ఇది మంచి ప్రభుత్వం

- ప్రజాపాలనకు 'వంద 'నాలు
- ఇక సుపరిపాలనే.. కూటమి పాలనపై సర్వత్రా హర్షాతిరేకాలు
- ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

వీరులపాడు,మహానాడు: వీరులపాడు మండలం (చెన్నారావుపాలెం) ఐదేళ్ల పాటు అరాచక పాలన చూసి విసుగు చెందాం, రానున్న ఐదేళ్లు సుపరిపాలన చూస్తారని ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య తెలిపారు. 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమంలో భాగంగా శనివారం ఎన్టీఆర్ జిల్లా వీరులపాడు మండలం చెన్నారావుపాలెం గ్రామంలో ఎమ్మెల్యే పర్యటించారు.



వంద రోజుల కూటమి పాలనలో చేకూరిన లబ్ధిపై నేరుగా లబ్ధిదారులతో మాట్లాడేందుకుగాను సీఎం చంద్రబాబు 'ఇది మంచి ప్రభుత్వం' పేరిట కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. గ్రామ స్వచ్ఛతాహి సేవ కార్యక్రమాల్లో పాల్గొనడంతో పాటు 'ఇది మంచి ప్రభుత్వం' స్టిక్కర్లను ఇంటింటికీ వెళ్లి అతికించారు.

### అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా

## చంద్రబాబు పాలన

- ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి

కావలి,మహానాడు: అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాలన సాగిస్తున్నారని కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి అన్నారు. కావలి నియోజకవర్గంలోని దగదర్తి మండలం చెన్నూరు మేజర్ పంచాయతీలో శనివారం రెండవ రోజు "ఇది మంచి ప్రభుత్వం" కార్యక్రమం నిర్వహించారు.

కూటమి ప్రభుత్వంలో జరిగిన 100 రోజుల పాలన వివరిస్తూ ఎమ్మెల్యే కరపత్రాలు పంపిణీ చేశారు. గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే కు స్థానిక నాయకులు ఘన స్వాగతం పలికారు.

అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ఎన్డీఏ కూటమి



ప్రభుత్వం మంచి పాలన అందిస్తుందన్నారు. 100 రోజులు ఎన్డీఏ పాలనలో సీఎం చంద్రబాబు నాయుడు అనేక సంక్షేమ పథకాలు అందజేసి ప్రజల చేత "ఇది మంచి ప్రభుత్వం" అని అనిపించుకుంటుందన్నారు.

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || ఆదివారం 22, సెప్టెంబర్ 2024 ||



# సమస్యల పరిష్కారానికి ముఖ్యమంత్రి హామీ

## - పార్టీ సెంట్రల్ ఆఫీసులో వినతులు స్వీకరించిన చంద్రబాబు నాయుడు

**అమరావతి, మహానాడు:** మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ(టీడీపీ) కేంద్ర కార్యాలయంలో సీఎం చంద్రబాబు నాయుడు శనివారం వినతులు స్వీకరించారు. దివ్యాంగులు, వృద్ధులు, వివిధ సమస్యలతో వచ్చిన బాధితుల నుండి అర్జీలు తీసుకుని పరిష్కారానికి హామీ ఇచ్చారు. తీవ్ర ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతన్న వారికి సాయం అందించారు. భూముల రీ సర్వేలో భూమి కోల్పోయిన వారు, ఆన్ లైన్ సమస్యతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారు సీఎంకు ఫిర్యాదు చేశారు. అన్నక్యాంటీన్, వరద బాధితులకు ముఖ్యమంత్రి సహాయ నిధికి కొంతమంది దాతలు విరాళాలు అందించారు.

కాకాని మండలం, తక్కెళ్లపాడుకు చెందిన ఇరుకులపాటి అరుణ తన తల్లిదండ్రుల నుండి సంక్రమించిన భూమిని తనకు ఆన్ లైన్ చేయకుండా అధికారులు ఇబ్బందులకు గురిచేస్తున్నారని, తన సమస్యను పరిష్కరించాలని కోరారు. మైలవరం మండలం, గణపవరం గ్రామానికి చెందిన ఎం.శ్రీధర్ తన సమస్యను వివరిస్తూ....తన భార్యపై 3 ఎకరాల 69 సెంట్ల భూమి ఉందని, గత ప్రభుత్వంలో చేపట్టిన రీ సర్వేలో 60 సెంట్లు తగ్గించి 3 ఎకరాల 9 సెంట్లకు మాత్రమే పట్టాదారు పుస్తకం ఇచ్చి సరిహద్దు రాళ్ళు పాతారని ఫిర్యాదు చేశారు. రీ సర్వేలో కోల్పోయిన 60 సెంట్ల భూమి తిరిగి తనకు దక్కేలా చేయాలని విన్నవించారు.

రేపల్లె నియోజకవర్గం, కావూరుకు చెందిన ఆవుల విజయమ్మ అనే వృద్ధురాలు వరద బాధితులకు రూ. 1 లక్ష, అన్నక్యాంటీన్ కు రూ.10 వేలు, నరసన్నపేటకు చెందిన ముంతా రామకృష్ణ రూ. 25 వేలు, నరసింహరాజు రూ. 50 వేలు విరాళం అందించారు. వీరికి సీఎం చంద్రబాబు నాయుడు అభినందనలు తెలిపారు.



































జనం గుండె చప్పుడు

# మహానాడు

8

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ ‖ ఆదివారం 22, సెప్టెంబర్ 2024 ‖






ముఖ్యమంత్రి సహాయనిధికి భారత్ బయోటెక్ ఎండీ ఎల్లా సుచిత్ర, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సాయి ప్రసాద్ రూ.1 కోటి, నందమూరి మోహన్ కృష్ణ, ఆయన కుమార్తె మోహన రూప రూ.25 లక్షల విరాళం ఇచ్చారు. ఉండవల్లి నివాసంలో సీఎం చంద్రబాబు నాయుడుని శనివారం కలిసి చెక్కులు అందజేశారు.

## గవర్నర్ దృష్టికి
# లడ్డు కల్తీ సంగతి

- స్వామి వారు అత్యంత సంపన్నుడు
- ఆయన ప్రసాదం కల్తీ కావడమేంటి?
- సీబీఐతో దర్యాప్తు చేపట్టాలి
- అందుకే గవర్నర్‌కు కలిశాం..
- దర్యాప్తు చేయాలని అడిగే హక్కు వైసీపీకి లేదు
- ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి విమర్శ

**విజయవాడ, మహానాడు:** తిరుమలలోని శ్రీవారి మహా ప్రసాదం లడ్డూ ప్రసాదంలో జరిగిన కల్తీ అంశంమీద గవర్నర్‌ను కలిశామని, కోట్లాది మంది భక్తుల మనోభావాలను సంబంధించిన విషయం ఇదని ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి అన్నారు. ఈ మేరకు ఆమె మీడియాతో ఏమన్నారంటే... ఇది చాలా సెంటిమెంట్ అంశం. ఏ మతమైనా గొప్పది, ఏ ధర్మం అయినా గొప్పది. అన్ని మతాలను గౌరవించాలి. కోట్ల మంది ప్రజలు ఇప్పుడు బాధలో ఉన్నారు. రెండు అంశాలు చాలా స్పష్టంగా ఉన్నాయి. ఎన్‌డీడీబీ రిపోర్ట్ ప్రకారం లడ్డూ లో వాడే నెయ్యి కల్తీ జరిగింది. ఫిష్, బీఫ్, పిగ్ కొవ్వుల నూనె ఉందని తేలింది. భక్తులకు పంపిణీ చేసే నెయ్యి 320 కే కొనడం ఏంటి? స్వామి ప్రసాదానికి



వాడే నెయ్యి 16 వందలకు కొంటున్నారు. స్వామి ప్రసాదాన్ని అంత రేటుకి కొని భక్తులకు ఇచ్చే లడ్డుల్లో తక్కువ రేటు నెయ్యి వాడుతారా? 320 కి కొనేది నెయ్యినా? లేక నూనేనా? ఇంకా ఏమైనా ఉందా? ఇక్కడే అసలు విషయం తెలుస్తుంది.

లడ్డూ వాడకంలో ఉపయోగించే నెయ్యి కల్తీ జరిగింది. ఇది భక్తులకు సంబంధించిన అంశం. జులై 23న రిపోర్ట్ వస్తే బాబు ఇంతకాలం ఎందుకు దాచారు? లడ్డూ కల్తీపై సమగ్ర దర్యాప్తు జరగాలి. రాష్ట్ర ప్రభుత్వం దర్యాప్తు చేసినా...కేంద్ర సంస్థలతో కూడా దర్యాప్తు చేపించాలని, అందుకే గవర్నర్ ను కలిశాం. సీబీఐతో విచారణ చేయించాలని కోరాం. లడ్డూ కల్తీపై బాధ్యులు ఎవరో తేల్చాలి. స్వామి వారి ఆదాయం దాదాపు ఏడాదికి 3 వేల కోట్లకు పైగానే.. ఆయన సంస్థల విలువ 3 లక్షల కోట్లకు పైగానే.. ప్రపంచలోనే వేంకటేశుడు అత్యధిక ధనవంతుడు. ఆయన లడ్డూను కల్తీ చేయాల్సిన పరిస్థితి ఎందుకు వచ్చింది ?

వైసీపీకి దర్యాప్తు చేయాలని అడిగే హక్కు లేదు. కల్తీ జరిగింది మీ పాలనలోనే.. మీరే తక్కువ కోడ్ చేసిన కంపెనీకి ఎందుకు కాంట్రాక్టు ఇచ్చారు? రూ. 320 కి నెయ్యి వస్తదో, నూనె వస్తదో తెలియదా? విచారణ పూర్తిస్థాయిలో జరగాలి. కల్తీకి ఎవరు పాల్పడ్డారు అనేది తేల్చాలి. కఠినంగా శిక్షించాలి.

## సంక్షోభం నుండి...
# అభివృద్ధి వైపు ఆంధ్రా..

- డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి

**దర్శి, మహానాడు:** దొనకొండ మండలం, మంగినపూడి గ్రామంలో శనివారం సాయంత్రం 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమం జరిగింది. ముఖ్యఅతిథిగా తెలుగుదేశం పార్టీ(టీడీపీ) దర్శి ఇన్‌చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి పాల్గొన్నారు. గ్రామంలో ఇంటింటికి వెళ్ళి వందరోజుల కూటమి పాలనలో జరిగిన మేలు గురించి ప్రజలను




అడిగి తెలుసుకున్నారు. ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధి ప్రదాత, భవిష్యత్తును తీర్చిదిద్దగలిగిన అనుభవజ్ఞుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్య మంత్రి పవన్ కల్యాణ్, యువ నేత విద్యాశాఖ మంత్రి, యువతకు స్ఫూర్తి ప్రదాత నారా లోకేష్ వంద రోజుల్లో పాలనలో 100 అద్భుతాలు చేశారని డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్ళుగా ప్రజా పాలన సాగుతోందన్నారు.

గత ఐదేళ్లలో వైసీపీ రాష్ట్రాన్ని విధ్వంసం చేసి అప్పుల్లో నెట్టి వేసిన పరిస్థితుల్లో సంక్షోభాన్ని అధిగమిస్తూ ఇచ్చిన వాగ్దానాలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అమలు చేశారన్నారు. మరోవైపు ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్.. పంచాయితీ వ్యవస్థకు జీవం పోసి, గ్రామ సభలు నిర్వహించి వన మహోత్సవాన్ని చేపట్టి అందరి



నోటా శభాష్ అనిపించుకున్నారని తెలిపారు. చెత్త పన్నులు తొలగిస్తూ ప్రభుత్వం ఇప్పటికే ఆదేశాలు జారీ చేసిందని, ఇలా... అనేక చెత్త జీవోలను రద్దు చేసిన ప్రభుత్వం.. 'మన మంచి ప్రభుత్వం' అని పేర్కొన్నారు. పవిత్ర వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని కూడా అపవిత్రం చేసిన పాపాత్ములు వైసీపీ పాలకులని శాపనార్థాలు పెట్టారు. స్థానిక వైసీపీ నాయకులు కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని, సంక్షేమాన్ని చూసి తట్టుకోలేక కులాలు, మతాలు వర్గాల పేరుతో ఘర్షణలు సృష్టిస్తూ అభివృద్ధిని అడ్డుకుంటున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, మహిళలు, అభిమానులు పాల్గొన్నారు.

# శంకుస్థాపన శిలాఫలకం ధ్వంసం!

- చంద్రబాబు పేరుపై శాడిజం
- తమది సైకో పార్టీ అని నిరూపించిన నేతలు
- 5 స్టార్ హెూటల్ కేంద్రంగా వైసీపీ అరాచకం
- మాజీ మంత్రి, ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు చొరవ
- 2022 ఘటనకు ఎన్డీయే సర్కారు హయాంలో విముక్తి
- శభాష్ అంటున్న స్థానికులు, నేతలు

(వాసిరెడ్డి రవిచంద్ర)

**గుంటూరు, మహానాడు:** జగన్ రెడ్డితో పాటు వైసీపీ నేతలను విధ్వంసకర సైకో పార్టీ అని పదే పదే ప్రత్యర్థి పార్టీలు విమర్శలు చేస్తుంటాయి. ఆ విమర్శలకు బలం చేకూర్చే సంఘటన గుంటూరులో వెలుగు చూసింది. గత వైసీపీ ప్రభుత్వంలో జరిగిన ఈ అరాచకం తాజాగా వెలుగులోకి వచ్చింది. మాజీ మంత్రి నక్కా ఆనంద బాబు జోక్యంతో జరిగిన తప్పును ఆ కార్పొరేట్ సంస్థ సరిదిద్దుకుంది.

### ఓ 5 స్టార్ హెూటల్ కేంద్రంగా వెలుగు చూసిన వైసీపీ అరాచకంపై ప్రత్యేక కథనం...

2014లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే రాజధాని అమరావతి అభివృద్ధితో భాగంగా, పర్యాటక రంగాన్ని చంద్రబాబు ఎంతో ప్రోత్సహించారు. అందులో భాగంగానే ఐటీసీ అధికారులతో మాట్లాడి గుంటూరులో 5 స్టార్ హెూటల్ నిర్మాణం చేసేలా ఒప్పించారు. దీంతో నగరంలోని నవభారత్ నగర్ లో వెల్ కం హెూటల్ పేరుతో 14 అంతస్తుల్లో 5 స్టార్ హెూటల్ నిర్మించారు. ఈ వెల్ కం హెూటల్ కు 2016 ఏప్రిల్ 29న శంకుస్థాపన జరిగింది.


ఈ కార్యక్రమంలో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు, అసెంబ్లీ స్పీకర్ కోడెల శివ ప్రసాదరావులతోపాటు పలువురు మంత్రులు హాజరయ్యారు. శంకుస్థాపన సందర్భంలో చంద్ర బాబు పేరుతో ఓ శిలా ఫలకం కూడా వేశారు. హెూటల్ నిర్మాణ పూర్తి సమయానికి చంద్రబాబు అధికారం కోల్పోవడం.. జగన్ రెడ్డి అధికారంలోకి రావడం... జరిగిపోయింది. హెూటల్ నిర్మాణ పూర్తి అయ్యాక జనవరి 12, 2022న అప్పటి



ముఖ్యమంత్రి జగన్ రెడ్డి చేతుల మీదుగా వెల్ కం హెూటల్ ను ఐటీసీ అధికారులు ఘనంగా పారంభింపచేశారు. అయితే, చంద్రబాబు శంకుస్థాపన చేసిన సందర్భంగా వేసిన శిలా ఫలకాన్ని హెూటల్ ప్రారంభోత్సవం రోజున వైసీపీకి చెందిన మంత్రులు, ఎమ్మెల్యేలు పట్టుబట్టి అక్కడి నుండి తొలగించిచారు.

ఐటీసీ అధికారులు వారిస్తున్నా వినకుంటే "మా జగనన్నకు ఆ శిలాఫలకం చూస్తే కోపం వస్తుంది" తీసివేయండి అని ఆఘమేఘాలమీద చంద్రబాబు పేరుతో ఉన్న ఆ శిలాఫలకాన్ని పగలగొట్టి తీసిపారేశారు. ఈ చర్య అప్పటి వైసీపీ ప్రభుత్వ సైకోయిజానికి నిదర్శనంగా మారింది.

ఇది ఇలా ఉంటే, ఇటీవలే ఓ కార్యక్రమంలో పాల్గొనేందుకు ఐటీసీ వెల్ కం హెూటల్ వెళ్ళిన మాజీ మంత్రి, టీడీపీ ప్రస్తుత ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు, పార్టీ నేతలు కనపర్తి శ్రీనివాస రావు, బుచ్చి రాంప్రసాద్ లు చంద్రబాబు శంకుస్థాపన చేసిన శిలాఫలకం అక్కడ లేకపోవడాన్ని గమనించారు. కేవలం జగన్ ప్రారంభోత్సవం చేసిన శిలాఫలకం మాత్రమే ఉండటంతో మాజీ మంత్రి ఆనందబాబు వెంటనే అక్కడే ఉన్నహెూటల్ జనరల్ మేనేజర్ దృష్టికి తీసుకువెళ్ళారు. అయితే, తనకు ఆ విషయ తెలియదని ఎందుకు తొలగించారో పై అధికారులతో మాట్లాడ తానని సమాధానం ఇచ్చారు. ఆ సమాధానంతో సంతృప్తి




చెందని నక్కా ఆనందబాబు అక్కడి నుండే ఐటీసీ అధికారులతో మాట్లాడగా ప్రారంభోత్సవం రోజు వైసీపీ నేతలు శాడిజంతో శిలాఫలకం ధ్వంసం చేసిన విషయాన్ని చెప్పారు. తక్షణమే అదే స్థానంలో శిలాఫలకం ఏర్పాటు చేయమని కోరారు.

హెూటల్ యాజమాన్యం అంగీకరించి, రెండు రోజుల్లోనే చంద్రబాబు పేరుతో ఉన్న శిలాఫలకాన్ని కొత్తగా తయారు చేయించి యథాస్థానంలో పెట్టారు. మరల వెల్ కం హెూటల్ కు వెళ్ళిన నక్కా ఆనంద బాబు, పార్టీ నేతలు కనపర్తి, బుచ్చి రాంప్రసాద్‌లకు చంద్రబాబు శిలాఫలకం కనపడటంతో ఆనందం వ్యక్తం చేస్తూ హెూటల్ యాజమాన్యాన్ని అభినందించారు. ఇలాంటి శాడిస్టు చర్యలతోనే జగన్ రెడ్డికు ప్రతిపక్ష హెూదా కూడా దక్కలేదని నక్కా ఆనందబాబు మండిపడ్డారు. ఇప్పటికైనా వైసీపీ నాయకులు హుందాగా ప్రవర్తిస్తే వచ్చే ఎన్నికల నాటికి అయినా ప్రతిపక్ష హెూదా దక్కుతుందని హితవు పలికారు. నక్కా ఆనంద బాబు, పార్టీ నేతలు చేసిన పనికి పలువురు అభినందించారు.

# త్వరలో కన్సల్టేటివ్ ఫోరం!

- పెట్టుబడిదారులు నేరుగా సర్కారుతో మాట్లాడవచ్చు
- 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యం
- ఏపీలో అడుగుపెట్టేందుకు పారిశ్రామికవేత్తల రడీ
- సీఐఐ సమావేశంలో మంత్రి నారా లోకేష్ వెల్లడి

**విజయవాడ, మహానాడు:**

పెట్టుబడుదారులు తాము ఎదుర్కొంటున్న సమస్యలపై నేరుగా ప్రభుత్వంతో చర్చించేందుకు కన్సల్టేటివ్ ఫోరం ఏర్పాటుచేయనున్నట్లు విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. విజయవాడలోని తాజ్ వివాంత హెూటల్ లో భారత పరిశ్రమల సమాఖ్య (సీఐఐ) ఆధ్వర్యంలో నిర్వహించిన సదరన్ రీజనల్ కౌన్సిల్ సమావేశంలో మంత్రి పాల్గొన్నారు. అనంతరం మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో 20 లక్షల ఉద్యో గాల కల్పనే తమ లక్ష్యమని పునరు ద్ఘాటిం చారు. గత ఐదేళ్ళలో పారిశ్రామికవేత్తలు ఎదుర్కొన్న ఇబ్బందులు, రాబోయే ఐదేళ్లలో ప్రభుత్వం నుంచి వారు ఏం ఆశిస్తున్నారో ఈ సదస్సులో చర్చించినట్టు తెలిపారు. ఇందు కోసం కన్సల్టేటివ్ ఫోరం ఏర్పాటుచేయాలని నిర్ణయం తీసుకు న్నామని వెల్లడించారు. పెట్టుబడుదారులకు ఏమైనా ఇబ్బందులు ఉంటే నేరుగా ప్రభుత్వంతోనే చర్చించవచ్చు. కన్సల్టేటివ్ ఫోరం ఏర్పాటుపై వారం రోజుల్లో జీవో ఇస్తాం... ప్రభుత్వాలు మారవచ్చుకానీ గవర్నెన్స్ అనేది శాశ్వతంగా ఉండాలి. ఒక ప్రభుత్వం తీసుకున్న పాలసీ నిర్ణయాలు, ఒప్పందాలను వేరే ప్రభుత్వం మార్చడం వల్ల ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోంది.

### వైసీపీ నిర్ణయాల వల్ల దేశానికే చెడ్డపేరు

గత ప్రభుత్వంలో తీసుకున్న పీపీఏల రద్దు నిర్ణయం వల్ల కేవలం రాష్ట్రమే కాకుండా దేశం కూడా నష్టపోయింది. రాబోయే రోజుల్లో అది జరగకూడదు. రెన్యువబుల్ ఎనర్జీలో గతంలో ఇతర దేశాల నుంచి పెట్టుబడులు పెట్టారు. వైసీపీ ప్రభుత్వం ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వల్ల దేశానికే చెడ్డపేరు వచ్చింది. అది జరగకూడదని కన్సల్టేటివ్ ఫోరమ్ ఏర్పాటుచేస్తాం. మేం లీడ్ చేసేందుకు సిద్ధంగా ఉన్నాం. కేంద్ర ప్రభుత్వంతో కూడా




కలిసికట్టుగా చర్చించి అవసరమైతే చట్టం తీసుకురావాల్సిన అవసరం ఉంది.

### 20 లక్షల ఉద్యోగాల కల్పనే మా లక్ష్యం

రాష్ట్రంలో పెద్దఎత్తున పెట్టుబడులను ఆహ్వానిస్తున్నాం. 20 లక్షల ఉద్యోగాల కల్పనే మా లక్ష్యం. దానికి కావాల్సిన రాయితీలు ఇవ్వడంతో పాటు, మౌలిక సౌకర్యాలు, ఎకో సిస్టమ్ ఏర్పాటుచేస్తాం. సదస్సులో పాల్గొన్న పారిశ్రామికవేత్తలు కూడా సానుకూలంగా స్పందించారు. ఏపీలో పెద్దఎత్తున పెట్టుబడులు పెట్టేందుకు సంసిద్ధత వ్యక్తం చేశారు. గతంలో ఏపీలో పెట్టుబడులు పెట్టిన వారికి రావాల్సిన రాయితీలు, వారితో పెట్టుబడులు పెట్టించేందుకు ఎకనామిక్ డెవలప్ మెంట్ బోర్డులో ప్రత్యేక విభాగం ఏర్పాటుచేస్తామని వారికి హామీ ఇచ్చాం. గతంలో టీడీపీ హయాంలో ఎకనామిక్ డెవలప్ మెంట్ బోర్డు ఉండేది. సింగిల్ పాయింట్ ఆఫ్ కాంటాక్ట్ ఉండేది. గత ప్రభుత్వం ఈడీబీని మూసేసింది. మూసేసిన ఈడీబీని పునరుద్ధరించాం. ఈడీబీలో పనిచేసినవారందరూ పక్క రాష్ట్రాలకు వెళ్ళిపోయారు. వారందరూ ఈడీబీలో పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నారు. ఒక యంగ్ ఐఏఎస్ ఆఫీసర్ ను కూడా ఈడీబీ సీఈవోగా నియమించాం.

### నూతన ఆలోచనలతో ముందుకు వెళ్తున్నాం

రాష్ట్రాభివృద్ధిలో సీఐఐ కీలకపాత్ర పోషించాలని సమావేశంలో మంత్రి నారా లోకేష్ కోరారు. విశాఖను ఐటీ హబ్ గా రూపొందించడంతో పాటు డేటా సెంటర్, ఏఐ యూనివర్సిటీని నెలకొల్పుతామన్నారు. ఆయా జిల్లాల్లో ఉన్న వనరుల ఆధారంగా పరిశ్రమలను ఏర్పాటుచేస్తామన్నారు. నూతన ఆలోచనలతో ముందుకు వెళ్తున్నామని, ఉద్యోగాల కల్పనే ఏకైక అజెండా అని పేర్కొన్నారు. ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు గల విస్తృత అవకాశాలను భారత పరిశ్రమల సమాఖ్య ప్రతినిధులకు వివరించారు. ఎంఎస్ఎంఈల అభివృద్ధికి అన్ని విధాల సహకరిస్తామన్నారు.

# 'లడ్డులో గొడ్డు'పై ఆధ్యాత్మిక నిరసన!

- కల్తీ నెయ్యిపై కేసు నమోదుకు డిమాండ్
- విచారణ సీబీఐకు అప్పగించాలి
- తిరుమలలో అన్యమత ఉద్యోగులను తొలగించాలి
- ఆలయాల్లో ప్రభుత్వ జోక్యం లేకుండా పార్లమెంట్‌లో బిల్లు తేవాలి
- హిందూ ధార్మిక సంఘాల డిమాండ్

**అమరావతి/గుంటూరు, మహానాడు:**

దేవుడి 'లడ్డులో గొడ్డు' తో కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి భక్తుల మనోభావాలు దెబ్బతినడంతో గుంటూరు నగరంలోని ప్రకాశం చౌక్ సెంటర్ (శంకర్ విలాస్ సెంటర్) వద్ద హిందూ ధర్మిక సంఘాలు, ప్రజా సంఘాలు, వెంకటేశ్వర స్వామి భక్త బృందం ఆధ్వర్యంలో శాంతియుత నిరసన భారీ జన సందోహంతో నడుమ శనివారం జరిగింది. నాలుగు అడుగుల వెంకటేశ్వర స్వామి ఉత్సవ విగ్రహాన్ని ప్రకాశం చౌక్ సెంటర్లో ఏర్పాటు చేసి శాస్త్రోక్తంగా వేద పండితులతో వెంకటేశ్వర స్వామి వారికి అష్టోత్తర శతనామావళి పూజాదికాలు, హారతి నైవేద్య, కైకర్యాలు నిర్వహించారు.

తిరుమల పవిత్రతను మంటగలుపుతున్న రాజకీయ నాయకులకు తగు రీతిలో శిక్ష విధించాలని, దేవుడు సొమ్మును అప్పనంగా దోచుకున్న టీటీడీ బోర్డు సభ్యులు, ప్రభుత్వాధినేతలను కఠినంగా శిక్షించి, రాజకీయ నాయకులకు ప్రభుత్వాలకు కనువిప్పు కలగాలనే సంకల్పంతో ఈ పూజాదికాలు నిర్వహించినట్టు సంఘాలు తెలిపాయి. ఈ సందర్భంగా నిర్వాహకులైన సిరిపురపు శ్రీధర్ శర్మ, వనమా నరేంద్ర, జంధ్యాల రామలింగేశ్వర శాస్త్రి, దాసరి రాము, వావిలాల కుమార్ తదితరులు ప్రసంగిస్తూ ప్రపంచంలోనే అత్యధిక భక్తులు కలిగిన కలియుగ దేవుడు ప్రత్యక్ష దైవం తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారని అటు వంటి ప్రత్యక్ష దైవం పట్ల ఎన్నో పాప కార్యక్రమాలు ప్రభుత్వాల నేతృత్వంలో గతం నుండి నేటి వరకు నిర్వహిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.

స్వామివారి పట్ల చేస్తున్న తప్పులకు వారి కుటుంబ సభ్యులు




కూడా శిక్ష అనుభవించక తప్పదని శ్రీధర్ శాపనార్థాలు పెట్టారు. దోషుల అరికట్టి అడ్డుకట్ట వేయకపోతే హిందూ ఆధ్యాత్మిక భక్త బృందం ఆగ్రహం ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు చవిచూడాల్సి వస్తుందని ఈ సందర్భంగా హెచ్చరించారు. దేశంలో ఉన్న దేవాలయాలపై రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా ప్రతినిధులు, రాజకీయ నాయకుల జోక్యం లేకుండా, వారి కబంధహస్తాల్లో నుంచి దేవాలయాలను బయటకు తెచ్చే విధంగా కేంద్రంలో ఉన్న ఎన్డీఏ ప్రభుత్వం పార్లమెంట్‌లో బిల్లు ప్రవేశపెట్టి చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఈ చట్టాన్ని దేశంలో ఉన్న హిందూ ప్రజలు కోరుకుంటున్నారని, వారి మనోభావాలు కాపాడే విధంగా కేంద్ర ప్రభుత్వం కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. గతంలో ఏపీ ముఖ్య కార్యదర్శిగా పని చేసిన ఎల్వీ సుబ్రహ్మణ్యం ఇచ్చిన జీవో ఆధారంగా దేవాలయాల్లో అన్యమత ఉద్యోగస్తుల్ని తొలగించి వేరే ప్రభుత్వ సంస్థల్లోకి తరలించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

దేవుళ్ళనే మోసం చేసే స్థితికి ప్రభుత్వ అధినేతలు, రాజకీయ పార్టీలు దిగజారారంటే ఇంతకన్నా సిగ్గుమాలిన పని ఈ దేశంలో ఏదీ లేదని, ఒకపక్క ప్రజలను మోసం చేస్తూ ఉంటే మొన్నటి ఎన్నికల్లో ప్రజలు జగన్‌కు కఠిన శిక్ష విధించారని శ్రీధర్ గుర్తు చేశారు. దేవుళ్ళను కూడా మోసం చేసి దోచుకుంటే దేవుడు ఎటువంటి శిక్ష విధిస్తాడో కాలం నిర్ణయిస్తుందని, మాజీ ముఖ్యమంత్రి జగన్ తో సహా వైసీపీ ప్రజాప్రతినిధులు హిందూ దేవీదేవతల పట్ల ఎన్నో అపచారాలు చేశారని ఆందోళన వ్యక్తం చేశారు. తిరుమలలో స్వామివారి లడ్డు ప్రసాదం, అన్న ప్రసాదంలో నకిలీ బియ్యం, నకిలీ నూనెలు, నకిలీ పప్పులు వాడారని, స్వామివారికి నిత్యం సమర్పించే నైవేద్యాల్లో కూడా నకిలీ నెయ్యిని గత ఐదేళ్లపాటు వాడారని ఆవేదన వ్యక్తం చేశారు. లాబ్‌ల రిపోర్టల ఆధారంగా గతంలో పనిచేసిన చైర్మన్లు కరుణాకర్ రెడ్డి, సుబ్బారెడ్డి, ఈవో ధర్మారెడ్డి లతోపాటు టీటీడీ ప్రధాన అధికారులపై చట్ట ప్రకారం క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో ఎండపల్లి శబరి, పెద్దింటి చైతన్య కృష్ణ, చిలుమూరు ఫని, షేక్ బాజీ, వడ్డమాను ప్రసాద్, కూరపాటి కిషోర్, ఐలూరి శ్రీనివాసు, వేదాంతం హరినాథ్, సంజీవ్, వడ్లమూడి రాజా, కొప్పర్తి సీతారమేష్, ఫమ్మిడిగంటం రమణయ్య, వెలగలేటి గంగాధర్, బొడ్డుపల్లి శ్రీనివాస్, నారాయణరెడ్డి, ఎన్జీవో అసోసియేషన్ మూర్తి, గుండు జ్ఞానేశ్వర్, పట్టాభిరాముడు, రాజ్ కుమార్, ఆంజనేయులు, అన్నా లక్ష్మి, లీల, చెరక కుమార్ గౌడ్, తుమ్మెద కొమ్మిన నరేష్, రాజేష్, మునిపల్లె మునిపల్లి తేజ, బాలు, వంశీ, గుత్తికొండ శ్రీనివాస్, యశ్వంత్ తదితరులతో పాటు రాజకీయ పార్టీలకు, కుల సంఘాలకు మతాలకు అతీతంగా వందలాదిగా హిందూ ధార్మిక సభ్యులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు. తొలుత స్వామివారి విగ్రహానికి పూజాదికాలు నిర్వహించి, భక్తులకు, ప్రజలకు ప్రసాద వితరణ గావించారు. అరండల్ పేట సీఐ కొంక శ్రీనివాస్ ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా పర్యవేక్షించారు.

జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ ‖ ఆదివారం 22, సెప్టెంబర్ 2024 ‖



# రేవంద్రపాడు వంతెనను పునర్నిర్మించాలి

- ఇసుక లారీ యజమానుల సమస్యలు పరిష్కరించండి
- 34వ రోజు మంత్రి 'ప్రజాదర్బార్'కు విన్నపాలు
- సమస్యల పరిష్కారానికి కృషిచేస్తామని మంత్రి లోకేష్ హామీ

**ఉండవల్లి, మహానాడు:** సమస్యల పరిష్కార వేదిక విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి నారా లోకేష్ 34వ రోజు 'ప్రజాదర్బార్' కు ప్రజల నుంచి పలు విజ్ఞప్తులు వచ్చాయి. ఉండవల్లి నివాసంలో జరిగిన ఈ కార్యక్రమానికి మంగళగిరి నియోజకవర్గంతో పాటు రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు తరలివచ్చారు. తాము ఎదుర్కొంటున్న సమస్యలపై మంత్రిను కలిసి విన్నవించారు. ప్రతి ఒక్కరి విజ్ఞప్తిని పరిశీలించిన మంత్రి.. పరిష్కారానికి కృషిచేస్తామని హామీ ఇచ్చారు. ఆయా సమస్యలపై అప్పటికప్పుడే సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. దీంతో బాధితులు హర్షం వ్యక్తం చేశారు.

## 'మంగళగిరి' నుంచి వచ్చిన విజ్ఞప్తులు

మంగళగిరి మండలం, నూతక్కికి చెందిన విజ్ఞాన విహార పాఠశాల ప్రతినిధులు మంత్రి నారా లోకేష్ ను కలిశారు. రేవంద్రపాడు వద్ద బకింగ్ హామ్ కెనాల్ పై శిథిలావస్థలో ఉన్న పురాతన వంతెనను పునర్నిర్మించాలని విజ్ఞప్తి చేశారు. రేవంద్రపాడు వంతెనపై నిత్యం వేలాది మంది ప్రజలు, రైతులు, పాఠశాల, కళాశాలల విద్యార్థులు రాకపోకలు సాగిస్తుంటారని, శిథిలావస్థలో ఉన్న వంతెనపై ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ఇరుకుగా ఉండటంతో పాటు, తరచు వాహనాలు నిలిచిపోవడం, వంతెన ఇరువైపులా ఆక్రమణల వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. గత ప్రభుత్వానికి ఎన్నిసార్లు విన్నవించినా ఫలితం లేదన్నారు.

నూతన వంతెన నిర్మించి ప్రజలు, విద్యార్థుల ఇక్కట్లు తొలగించాలని కోరారు. మంత్రి స్పందిస్తూ.. వంతెన పునర్నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని, అదేవిధంగా నియోజకవర్గ వ్యాప్తంగా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను త్వరలోనే మొదలుపెడతామని హామీ ఇచ్చారు.

- ఆత్మకూరు గ్రామంలో శ్రీ తాతా సాంబశివరావు ఇంటివద్ద నుంచి ఆర్.సి.ఎం చర్చి వరకు ఉన్న మట్టిరోడ్డును ప్రజల సౌకర్యం కోసం బీటీ రోడ్డుగా నిర్మించాలని ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం గుంటూరు జిల్లా సమితి, గ్రామస్థులు మంత్రి నారా లోకేష్‌ను కలిసి విజ్ఞప్తి చేశారు. వర్షాల సమయంలో మట్టిరోడ్డుపై బురద చేరి వృద్ధులు, పిల్లలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు.
- ఇంజనీరింగ్ చదివిన తమకు ఉద్యోగ అవకాశం కల్పించాలని చినకాకానికి చెందిన వి.కౌశిక్, వి.కోమలి మంత్రి నారా లోకేష్ ను కలిసి విజ్ఞప్తి చేశారు.
- గత ప్రభుత్వంలో ఎన్నిమార్లు దరఖాస్తు చేసినా వితంతు పెన్షన్ మంజూరు చేయలేదని, ప్రజాప్రభుత్వంలో తనకు వితంతు పెన్షన్ మంజూరు చేసి ఆదుకోవాలని మంగళగిరికి చెందిన ఎం.శివనాగమణి విజ్ఞప్తి చేశారు.
- పరిటాలలోని ఎంవీఆర్ ఇంజనీరింగ్ కాలేజీలో ఎంబీయే చదివిన తనకు గత ప్రభుత్వం ఫీజు రీయింబర్స్ మెంట్ చెల్లించని కారణంగా సర్టిఫికెట్లు కాలేజీలో నిలిచిపోయాయని, తన సర్టిఫికెట్లు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని తాడేపల్లికి చెందిన జి.ప్రసాద్ విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి భరోసా ఇచ్చారు.

## రాష్ట్రవ్యాప్తంగా వచ్చిన విజ్ఞప్తులు


విజయవాడ విద్యాధరపురంలో నివాసం ఉండే తాము ఇటీవల సంభవించిన వరదలకు ఇంట్లోకి నీరు చేరడంతో బంధువుల ఇంట్లో తలదాచుకున్నామని, నష్టపరిహారం అంచనా కోసం అధికారులు వచ్చి సమయంలో ఇంట్లో లేమని, తమ కుటుంబానికి కూడా నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని షేక్ మలికాబేగం విజ్ఞప్తి చేశారు. పరిశీలించి నష్టపరిహారం అందేలా చూస్తామని మంత్రి హామీ ఇచ్చారు.

- ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో క్యాజువల్ లేబర్లుగా ఎనిమిది నెలల నుంచి పనిచేస్తున్న తమను అర్థంతరంగా విధులు నుంచి తప్పించారని కార్మికులు మంత్రి నారా లోకేష్ ను కలిసి ఫిర్యాదు చేశారు. తిరిగి విధుల్లోకి తీసుకునేలా ఆదేశాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.
- ఇసుక సరఫరాలో లారీ యజమానులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కాకినాడకు చెందిన శ్రీలక్ష్మి శ్రీనివాస క్యారీ లారీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు మంత్రి నారా లోకేష్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. లారీ కిరాయిపై జీఎస్టీ రద్దుతో పాటు సెక్యూరిటీ డిపాజిట్టును రద్దు చేయాలని కోరారు. ఇసుక సరఫరా ఆన్ లైన్, ఆఫ్ లైన్ ద్వారా చేసేందుకు అనుమతి ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.
- గుంటూరు జిల్లా డీఎమ్ హెచ్ వో పరిధిలో వివిధ అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్లలో పనిచేస్తున్న డీఈవోలు, ఎల్జీఎస్ లకు 2023 నవంబర్ నుంచి నిలిచిపోయిన జీతం బకాయిల విడుదలకు చర్యలు తీసుకోవాలని సిబ్బంది విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి భరోసా ఇచ్చారు.
- అనారోగ్యంతో బాధపడుతున్న తన భార్యకు సీఎంఆర్ఎఫ్ ద్వారా వైద్యసాయం అందించి ఆదుకోవాలని విశాఖ జిల్లా యలమంచిలి నియోజకవర్గం అప్పారాముడుపాలెంకు చెందిన కణితి మురళీకృష్ణ విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.
- వైసీపీకి చెందిన కొంతమంది గుర్తుతెలియని వ్యక్తులు తన మల్బరీ షెడ్ ను తగులబెట్టడంతో భారీగా నష్టపోయాయని, విచారించి తగిన న్యాయం చేయాలని కర్నూలు జిల్లా కొత్తపల్లికి చెందిన వల్లిగి సుధాకర్ విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.












Published by **Bodepudi Venkata Subbarao Managing Director** on behalf of Mahanadu Media pvt ltd. **Editor: Marthi Subrahmanyam** Phone: 9705311144